RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,270 | పేజీలు -12 | శనివారం - 01 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

### అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక

- పోలీసులు హద్దులు దాటితే ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్
- ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డిపై విచారణ



2లో

# మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు

## పనితీరు కనబరిచినందుకు రాజీనామా చేయాలా?

- ★విద్యాశాఖ మంత్రిగా రేవంత్ వైదొలగాలని కొందరు అంటున్నారు
- ★నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నందుకా?
- ★టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా?
- ★ఫిన్‌లాండ్, జర్మనీలో పర్యటించిన టీచర్లతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి
- ★2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని వెల్లడి




హైదరాబాద్: స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి 2014 వరకు ప్రధానులుగా ఉన్నవాళ్లు చేసిన మొత్తం అప్పు రూ.50 లక్షల కోట్లు అని సీఎం రేవంత్ అన్నారు. 2014 నుంచి 2026 వరకు ప్రధాని మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు అని చెప్పారు. ఇప్పటి వరకు దేశంపై ఉన్న మిగతా 2 లో



2లో

### పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు

### నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

- ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి కోర్టు విచారణకు హాజరైన కేటీఆర్
- తదుపరి విచారణకు ఆగస్టు 25కి వాయిదా వేసిన కోర్టు



### రేషన్ కార్డుదారులకు ఊరట..

## ఈ-కేవైసీ గడువు పెంపు

- రేషన్ ఈ-కేవైసీ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్త గడువు అమలు
- భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం
- ఈ-కేవైసీ లేకున్నా మూడు నెలల రేషన్ పంపిణీ
- శనివారం నుంచి ఒకేసారి సరుకుల పంపిణీ

### రాహుల్ గాంధీ అందుకే ప్రజలతో కనెక్ట్ కాలేకపోతున్నారు: విజయసాయిరెడ్డి



2లో

- రాహుల్ గాంధీపై విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- రాహుల్ హిందీ.. ఇంగ్లీష్ నుంచి అనువదించినట్లు ఉంటుందని విమర్శ

### కర్ణాటకకు రావొద్దు.. తమిళనాడు సీఎం విజయ్‌కు డీకే శివకుమార్ సూచన



2లో

- కావేరి ఉద్రిక్తతల పర్యటన సరికాదని సూచన
- అఖిలపక్ష సమావేశం తర్వాత కొత్త తేదీ
- వర్షాలతో పరిస్థితులు మెరుగుపడతాయని డీకేఎస్ ఆశాభావం
- మేకెదాటు ప్రాజెక్టు తమిళనాడుకూ ఉపయోగకరమన్న శివకుమార్

### సూపర్ ఎల్ నినో సమయంలో

# ప్రతి నీటి బొట్టు విలువైనదే....

### పవన్ తో సమావేశమైన నిమ్మల రామానాయుడు

- రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై చర్చించిన నేతలు
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్న పవన్
- నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలి



అమరావతి: రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న సాగునీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్యమైనదని, కాలువల్లో పూడిక తీత, గట్ల లీకేజీల నివారణ వంటి తక్షణ చర్యల ద్వారా మిగతా 2 లో

# టేకాఫ్‌కు ఉత్తరాంధ్ర సిద్ధం..

## మోదీజీ మీ రాకకోసం ఎదురుచూస్తున్నాం: చంద్రబాబు




- ★"నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం
- ★ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి"
- ★ ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు
- ★"ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ.. మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం"

అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మిగతా 2 లో



2లో

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..

### రాజ్యసభలోనూ ఆమోదం పొందిన బిల్లు

- రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే అమల్లోకి చట్టం
- గరిష్ఠంగా రూ.10 కోట్ల జరిమానా
- జైలు శిక్ష, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ
- ఎన్‌టీఏపై ప్రతిపక్షం విమర్శలు
- సమగ్ర సంస్కరణలపై కొనసాగుతున్న డిమాండ్

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, పేపర్ లీక్‌లను అరికట్టడం లక్ష్యంగా తీసుకొచ్చిన మిగతా 2 లో



2లో

### ఉగ్రరూపం దాల్చిన గోదావరి.. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ!

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉగ్రరూపం
- భద్రాచలం వద్ద 44 అడుగులకు చేరుకున్న నీటిమట్టం



2లో

### ఏపీలో 'సర్' ముసాయిదా ఓటరు జాబితా విడుదల.. నియోజకవర్గాల వారీగా వివరాలివీ..

- 3.71 కోట్ల మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారు
- మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో 89.22 శాతం మంది ఫారాలు ఇచ్చారు
- 15.22 లక్షల మందిని మృతులుగా గుర్తించారు
- 22.30 లక్షల మంది శాశ్వతంగా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు నిర్ధరించారు




### భోగాపురం నుంచి రూ.17,900 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్న ప్రధాని
- నేడు మోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం... పీఎంఓ అధికారిక ప్రకటన విడుదల

అమరావతి/హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు (ఆగస్టు 1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఏపీలో సుమారు రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు మిగతా 2 లో

## కర్ణాటకకు రావొద్దు..
## తమిళనాడు సీఎం విజయ్‌కు డీకే శివకుమార్ సూచన

తమిళనాడు: కావేరి వివాదం నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బెంగళూరు పర్యటనను వాయిదా వేసుకోవాలని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ సూచించారు. ఆగస్టు 3న మంత్రులతో కలిసి బెంగళూరుకు వస్తానని విజయ్ తెలిపారని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యటన సరైనది కాదని తాను వివరించినట్లు చెప్పారు. విధానసౌధలో ఉప ముఖ్యమంత్రి జి.పరమేశ్వర, జలవనరుల శాఖ మంత్రి రామలింగారెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడిన శివకుమార్.. అతిథులు వచ్చినప్పుడు ఆహ్వానించడం తమ బాధ్యతని అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరైనా నిరసనలు చేపట్టినా, నినాదాలు చేసినా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. అందుకే కొంతకాలం ఓపిక పట్టాలని విజయ్‌ను కోరినట్లు వెల్లడించారు. ఆదివారం జరగనున్న అఖిలపక్ష సమావేశం తర్వాత తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని శివకుమార్ తెలిపారు. ప్రస్తుతం కర్ణాటకలో వర్షాలు కురుస్తుండటంతో జలాశయాల్లోకి నీటి ప్రవాహం పెరుగుతోందని, దీంతో చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కొత్త తేదీ ఖరారు చేస్తామని చెప్పారు. మేకెదాటు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టు కర్ణాటకతో పాటు తమిళనాడుకూ ప్రయోజనం చేకూరుస్తుందని శివకుమార్ అన్నారు. ఈ ప్రాజెక్టు తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసమేనని, సాగునీటి అవసరాలకు కాదని స్పష్టం చేశారు. కావేరి జలాల పంపిణీపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తామని, అయితే వర్షాభావం, నీటి లభ్యత వంటి ప్రస్తుత పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ అందుకే ప్రజలతో కనెక్ట్ కాలేకపోతున్నారు

అమరావతి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత రాజకీయాల్లో రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కాలేకపోవడానికి గల కారణాన్ని విశ్లేషిస్తూ ఆయన భాషా నైపుణ్యాలపై విమర్శలు గుప్పించారు. విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ, "రాహుల్ గాంధీ సహజంగా ఇంగ్లీష్ లో బాగా మాట్లాడతారు. కానీ, భారతదేశంలో రాజకీయాల్లో గెలవాలంటే ప్రజలు రోజూ మాట్లాడే భాషలో ప్రావీణ్యం ఉండాలి. రాహుల్ హిందీ వింటుంటే, ఎవరో అనువదించి చెబుతున్నట్లు ఉంటుంది" అని వివరించారు. ఆయన హిందీలో ఇంగ్లీష్ పదాలు, యాస స్పష్టంగా కనిపిస్తాయని, స్థానిక నుడికారాలు, జాతీయాలు అసలు ఉండవని పేర్కొన్నారు. "రాహుల్ గాంధీ ఇంగ్లీష్‌లో ఆలోచించి హిందీలో మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. ఈ కారణంగానే ఆయన సామాన్య ప్రజలతో సరిగ్గా కనెక్ట్ కాలేకపోతున్నారు" అని విజయసాయిరెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రజల భాషలో మాట్లాడటమే రాజకీయ విజయానికి పునాది అని, ఆ విషయంలో రాహుల్ వెనుకబడ్డారని ఆయన పరోక్షంగా వ్యాఖ్యానించారు.

## అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్: పోలీస్ శాఖ అంతర్గత క్రమశిక్షణ, పోలీస్ ప్రతిష్ఠ విషయంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీలోని సింహవాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల చోటుచేసుకున్న వరుస వివాదాలపై స్పందిస్తూ, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగత ప్రవర్తనలో గానీ హద్దులు దాటే అధికారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణల కేసు విచారణ పూర్తిగా నిష్పాక్షికంగా కొనసాగుతుందని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని సజ్జనార్ తెలిపారు. ఏ స్థాయి అధికారి అయినా అక్రమ సంబంధాలు, వేధింపులకు పాల్పడినట్లు తేలితే డిపార్ట్‌మెంట్ తరఫున కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ ఠాణాల పరిధిలోని ఘటనలు, ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సస్పెండ్ చేశామని గుర్తుచేశారు. ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) ద్వారా నిఘా ఉంచి, వివాదాస్పద పోలీసుల వివరాలు సేకరిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. పోలీస్ శ్రేణులు తమ ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని, యూనిఫాం చాటున అనాలోచిత చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. బాధితులకు న్యాయం అందించడమే పోలీస్ వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యమని, కొందరు వ్యక్తుల వల్ల మొత్తం శాఖకు మచ్చ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఉగ్రరూపం దాల్చిన గోదావరి..
## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ!

గోదావరి: ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. భారీగా వచ్చి చేరుతున్న వరద నీటితో ఈ ఉదయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 44 అడుగులకు చేరింది. ప్రస్తుతం 9,74,666 క్యూసెక్కుల మేర ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. వరద ఉధృతికి కల్యాణకట్ట, స్నాన ఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. సాయంత్రానికి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను జిల్లా యంత్రాంగం అప్రమత్తం చేసింది. అవసరమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రజలెవరూ గోదావరి వైపు వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. మరోవైపు తెలంగాణవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు శ్రీరాంసాగర్, మిడ్‌మానేరు, సింగూరు, ఎల్లంపల్లి, జూరాల వంటి ప్రధాన ప్రాజెక్టులన్నీ నిండుకుండలా మారాయి. కాళేశ్వరం వద్ద కూడా గోదావరి నీటిమట్టం 11.29 మీటర్లకు చేరి ప్రమాద స్థాయికి దగ్గరగా ప్రవహిస్తోంది. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## మోదీకి ఇస్లామాబాద్ నుంచి ఆహ్వానం? పాకిస్తాన్ సంకేతాలు..!

ఢిల్లీ: 2027లో ఇస్లామాబాద్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సుకు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని పాకిస్తాన్ సంకేతాలు ఇచ్చింది. ఎస్‌సీఓ నిబంధనల ప్రకారం సభ్య దేశాల అధినేతలందరికీ ఆహ్వానాలు పంపడం ఆతిథ్య దేశం బాధ్యత అని పాకిస్తాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి తెలిపారు. ఆ ప్రక్రియలో భాగంగానే భారత్‌కూ ఆహ్వానం అందుతుందని స్పష్టం చేశారు. ఇస్లామాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎస్‌సీఓలో సభ్యమైన భారత్‌కు కూడా మిగతా దేశాల మాదిరిగానే అధికారిక ఆహ్వానం పంపుతామని చెప్పారు. ఇది ఎలాంటి ప్రత్యేక నిర్ణయం కాదని, సంస్థ అమలు చేస్తున్న విధానంలో భాగమేనని వివరించారు. మరోవైపు ఫిలిప్పీన్స్‌లో జరుగుతున్న ఆసియాన్ సమావేశాల సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ భేటీ జరగనున్నట్లు వస్తున్న వార్తలపై కూడా స్పందించారు. అలాంటి సమావేశం కోసం భారత్ నుంచి ఎలాంటి అభ్యర్థన తమకు అందలేదని పాకిస్తాన్ తెలిపింది. ఎస్‌సీఓలో అధ్యక్ష బాధ్యతల మార్పిడి విధానంలో భాగంగా 2027 సదస్సుకు పాకిస్తాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. చైనా, రష్యా, భారత్, పాకిస్తాన్‌తో పాటు మొత్తం 10 దేశాలు ఈ సంస్థలో సభ్యులుగా ఉన్నాయి. యురేషియా ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక సహకారాన్ని పెంపొందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.

## భారత్‌పై ట్రంప్ ప్రభుత్వ ప్రత్యేక దృష్టి..
## కొత్త దౌత్య వ్యూహం సిద్ధం

ఢిల్లీ: ట్రంప్ ప్రభుత్వ కొత్త ప్రజా దౌత్య వ్యూహంలో భారత్‌కు కీలక స్థానం దక్కింది. ఆసియాపై మరింత దృష్టి సారిస్తూ విదేశాల్లో సమాచార వ్యాప్తి విధానాన్ని మార్చేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో భారత్, జపాన్ వంటి దేశాలకు ప్రాధాన్యం పెంచనున్నట్లు అమెరికా గ్లోబల్ మీడియా ఏజెన్సీ (యూఎస్ఏజీఎం) డైరెక్టర్ పదవికి నామినేట్ అయిన సారా రోజర్స్ వెల్లడించారు. అమెరికా సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీ ముందు మాట్లాడిన రోజర్స్.. ఆసియా తమ ప్రాధాన్య ప్రాంతాల్లో ఒకటిగా ఉంటుందని చెప్పారు. చైనా, ఇతర నిరంకుశ దేశాల దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహం అవసరమని అభిప్రాయపడ్డారు. వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, రేడియో ఫ్రీ యూరోప్ వంటి అంతర్జాతీయ ప్రసార సంస్థలను యూఎస్ఏజీఎం నిర్వహిస్తోంది. భారత్, జపాన్‌లో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఆ దేశాలపై తాను ఎక్కువగా దృష్టి పెట్టినట్లు రోజర్స్ తెలిపారు. ఈ దేశాలకు సంబంధించిన పోస్టులను సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేసినట్లు చెప్పారు. సంప్రదాయ రేడియో, టెలివిజన్‌కే పరిమితం కాకుండా ప్రజలు ఎక్కువగా ఉపయోగించే డిజిటల్ వేదికలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో షార్ట్ వీడియోలు, పాడ్‌కాస్ట్‌లు, ప్రవాస భారతీయుల గ్రూప్ చాట్‌లు కూడా సమాచార వ్యాప్తిలో కీలక పాత్ర పోషిస్తాయని రోజర్స్ పేర్కొన్నారు. స్వతంత్ర సమాచారం అందుబాటులో లేని దేశాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని చెప్పారు. చైనాతో వాణిజ్యం, సాంకేతిక రంగం, రక్షణ వంటి అంశాల్లో పోటీ పెరుగుతున్న వేళ ఈ మార్పులు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇరాన్ ఎయిర్‌లైన్స్‌కు మద్దతిస్తున్న
## భారత కంపెనీపై అమెరికా ఆంక్షలు

ఢిల్లీ: ఇరాన్‌కు చెందిన మహాన్ ఎయిర్ విమానయాన సంస్థకు సహకారం అందిస్తున్నాయన్న ఆరోపణలపై అమెరికా కఠిన చర్యలు చేపట్టింది. భారత్‌కు చెందిన ఒక సంస్థతో పాటు మొత్తం ఆరు సంస్థలు, వ్యక్తులపై గురువారం ఆంక్షలు విధించింది. ఈ సంస్థలన్నీ ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)కు పరోక్షంగా మద్దతిస్తున్నాయని అమెరికా ట్రెజరీ విభాగం ఆరోపించింది. ఆంక్షలకు గురైన సంస్థలు మహాన్ ఎయిర్‌కు జనరల్ సేల్స్ ఏజెంట్లుగా (జీఎస్ఏ) పనిచేస్తున్నాయని అమెరికా తెలిపింది. మహాన్ ఎయిర్ చాలాకాలంగా ఐఆర్‌జీసీకి సిబ్బంది, ఆయుధాలు, డ్రోన్ వ్యవస్థలను రవాణా చేస్తూ సాయపడుతోందని వాషింగ్టన్ పేర్కొంది. "ఐఆర్‌జీసీ లేదా మహాన్ ఎయిర్‌కు ఆర్థిక, లాజిస్టిక్స్, వాణిజ్య మద్దతు ఇచ్చేవారు ఒక ఉగ్రవాద సంస్థ మనుగడకు సాయపడుతున్నట్లే" అని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాంటి వారిని గుర్తించి, వారిని అమెరికా ఆర్థిక వ్యవస్థ నుంచి వేరుచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆంక్షల జాబితాలో భారత్‌కు చెందిన స్కైట్ ట్రావెల్స్ అండ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉంది. ఈ సంస్థ 2020 నుంచి మహాన్ ఎయిర్‌కు ఏజెంట్‌గా పనిచేస్తోందని, దీనికి ఢిల్లీ, శ్రీనగర్‌లలో కార్యాలయాలు ఉన్నాయని ట్రెజరీ విభాగం వివరించింది. మిగిలిన సంస్థల్లో చైనాకు చెందిన షాంఘై వింగ్స్ ఇంటర్నేషనల్ లాజిస్టిక్స్, రష్యాకు చెందిన ఎయిర్ కార్గో ప్రో లిమిటెడ్, మలేషియాకు చెందిన షాపై ఇంటర్నేషనల్ ట్రావెల్, షాంఘై వింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ టాంగ్ జిన్ ఉన్నారు. మరోవైపు, ఐఆర్‌జీసీకి అనుబంధంగా పనిచేస్తున్న [illegible] స్టూడియో అనే సంస్థపైనా ఆంక్షలు విధించింది. పశ్చిమాసియాలో అమెరికా, ఇజ్రాయెల్ సైనిక పరికరాల లొకేషన్ల సమాచారాన్ని సేకరించి, ఇరాన్ సైనిక దాడులకు ఈ సంస్థ సహకరిస్తోందని అమెరికా ఆరోపించింది.

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు
## నాంపల్లి కోర్టుకు హాజరైన కేటీఆర్

హైదరాబాద్: "ప్రజల తరఫున మేం చేసే పోరాటాలను ఇటువంటి తప్పుడు కేసులు ఎంతమాత్రం ఆపలేవు.. అంతిమంగా సత్యమే గెలుస్తుంది" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఉదయం కోకాపేటలోని తన నివాసం నుంచి నేరుగా నాంపల్లి కోర్టుకు కేటీఆర్ చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించిందని ఆయన మండిపడ్డారు. మరోవైపు, తదుపరి విచారణకు కోర్టు ఆగస్టు 25కి వాయిదా వేసింది. కోర్టు ప్రక్రియ ముగిసిన అనంతరం, అకాల మరణం చెందిన పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆయన నర్సంపేటకు బయలుదేరారు.

కేసు నేపథ్యం:

యూకేకు చెందిన 'ఫార్ములా-ఈ ఆర్గనైజేషన్'కు నిబంధనలకు విరుద్ధంగా రూ. 55 కోట్లు మళ్లించారనే అభియోగంపై ఏసీబీ ఈ కేసు నమోదు చేసింది. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో, నిందితులుగా ఉన్న కేటీఆర్‌తో పాటు మాజీ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ అధికారి బీఎల్ఎన్ రెడ్డి తదితరులు న్యాయస్థానానికి హాజరయ్యారు.

## పేపర్ లీక్‌లపై కేంద్రం ఉక్కుపాదం..
## రాజ్యసభలోనూ ఆమోదం పొందిన బిల్లు

ఢిల్లీ: దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం, పేపర్ లీక్‌లను అరికట్టడం లక్ష్యంగా తీసుకొచ్చిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026కు పార్లమెంట్ ఆమోదం లభించింది. ఇప్పటికే లోక్‌సభలో ఆమోదం పొందిన ఈ బిల్లుకు గురువారం రాజ్యసభలోనూ ఆమోదం లభించింది. దీంతో రాష్ట్రపతి అంగీకారం లభించగానే ఇది చట్టంగా అమల్లోకి రానుంది. కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. చర్చ సందర్భంగా ప్రభుత్వం, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాడివేడీ వాదనలు జరిగాయి. పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడానికే ఈ సవరణలు తీసుకొచ్చామని ప్రభుత్వం స్పష్టం చేసింది. భారీ జరిమానాలు, ప్రత్యేక కోర్టులు, వేగవంతమైన విచారణలతో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపింది. ఈ సవరణల ప్రకారం పేపర్ లీక్‌లకు పాల్పడిన వారిపై గరిష్ఠంగా రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. జైలు శిక్షతో పాటు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో విచారణ పూర్తి చేసే నిబంధనలను కూడా చేర్చారు. పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడే ముఠాలపై మరింత కఠినంగా వ్యవహరించేందుకు ఈ మార్పులు ఉపయోగపడతాయని ప్రభుత్వం పేర్కొంది. 2024లో తీసుకొచ్చిన చట్టం అమలులో వచ్చిన అనుభవాల ఆధారంగానే ఈ సవరణలు రూపొందించినట్లు జితేంద్ర సింగ్ తెలిపారు. ఆ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత 52 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పారు. పేపర్ లీక్‌ల కారణంగా ఆత్మహత్యల సంఖ్య కూడా తగ్గిందని సభకు వివరించారు. అయితే ప్రతిపక్షం మాత్రం బిల్లుపై విమర్శలు గుప్పించింది. కేవలం శిక్షలు పెంచడం సరిపోదని, పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు అవసరమని డిమాండ్ చేసింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపైనా ప్రశ్నలు లేవనెత్తింది. మరోవైపు విద్యార్థుల ప్రయోజనాల కోసం కేంద్రం వేగంగా చర్యలు తీసుకుందని అధికార పక్షం పేర్కొంది. మాజీ విద్యాశాఖ మంత్రి రాజీనామా, నందన్ నీలేకని నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించడం వంటి చర్యలను ప్రస్తావించింది.

## సూపర్ ఎల్ నినో సమయంలో ప్రతి నీటి బొట్టు విలువైనదే....

నీటి వృథాను అరికట్టాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి పరిస్థితులపై ఇరువురూ విస్తృతంగా చర్చించారు. నీటి ఎద్దడిపై రైతుల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రత్యామ్నాయ సాగు మార్గాలపై దృష్టి సారించాలని పవన్ సూచించారు. రైతుల ఆందోళనను తగ్గించేందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల రైతు ప్రయోజనాల కోసం ఏలేరు ప్రాజెక్టు నుంచి వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేసినందుకు మంత్రి నిమ్మల రామానాయుడికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించేందుకు తానే స్వయంగా ఏలేరు ఆయకట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్నట్లు మంత్రి వివరించారు. కాగా, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి నిమ్మల అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరితగతిన పూర్తి కోలుకుని, మళ్లీ ప్రజాసేవలో మునుపటి కంటే మరింత చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## ఏపీలో 'సర్' ముసాయిదా ఓటరు జాబితా విడుదల..
## నియోజకవర్గాల వారీగా వివరాలివీ..



అమరావతి: ఏపీలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ముసాయిదా ఓటరు జాబితా విడుదల అయింది. 3.71 కోట్ల మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారని సీఈవో వివేక్ యాదవ్ తెలిపారు. ఎన్నికల సంఘం తెలిపిన వివరాల ప్రకారం.. మొత్తం 4.16 కోట్ల ఓటర్లలో 89.22 శాతం మంది ఫారాలు ఇచ్చారు. 15.22 లక్షల మందిని మృతులుగా గుర్తించారు. 22.30 లక్షల మంది శాశ్వతంగా మారినట్లు లేదా గైర్హాజరైనట్లు నిర్ధరించారు. 7.37 లక్షల మంది పేర్లు రెండు, మూడు చోట్ల నమోదైనట్లు తేల్చారు. ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటు ఉన్నవారి పేరు ఒకే చోట కొనసాగించారు. నిజమైన ఓటర్లు ఫారం-6తో మళ్లీ నమోదు చేసుకునే అవకాశముంది. జులై 31 నుంచి ఆగస్ట్ 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి.. అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. నోటీసు, విచారణ లేకుండా ఏ ఓటరు పేరునూ తొలగించబోమని అధికారులు తెలిపారు. అర్హులైన ఎవరూ ఓటు హక్కుకు దూరం కాకూడదనే నిర్ణయానికి ఈసీ కట్టుబడి ఉందని సీఈవో తెలిపారు. అనర్హులు చేరకుండా పారదర్శక ప్రక్రియకు కట్టుబడి ఉన్నామన్నారు.

## టేకాఫ్‌కు ఉత్తరాంధ్ర సిద్ధం..
## మోదీజీ మీ రాకకోసం ఎదురుచూస్తున్నాం





అమరావతి: భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. దీన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "నేడు భోగాపురంలో అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నాం. ఇది దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి" అని తెలిపారు. ప్రధాని పోస్ట్‌ను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. "ఉత్తరాంధ్ర టేకాఫ్‌కు సిద్ధంగా ఉంది. మోదీజీ.. మీ రాక కోసం ఎదురు చూస్తున్నాం" అని సీఎం పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త ఊపిరి లభిస్తుందని.. పెట్టుబడులు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

## రేషన్ కార్డుదారులకు ఊరట..
## ఈ-కేవైసీ గడువు పెంపు

హైదరాబాద్: రేషన్ కార్డుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఇచ్చిన గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వివిధ కారణాలతో ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయలేకపోయిన వారికి ఇది పెద్ద ఊరటగా మారింది. మొదట ఈ వెసులుబాటును జీహెచ్ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఇతర జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న 'స్మార్ట్' ప్రక్రియ, పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రేషన్ కార్డుదారులకు మరో శుభవార్త కూడా ఉంది. ఈ-కేవైసీ పూర్తయిందా లేదా అన్న దానితో సంబంధం లేకుండా శనివారం నుంచి మూడు నెలల బియ్యం, ఇతర రేషన్ సరకులను ఒకేసారి పంపిణీ చేయనున్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని వారు ఆగస్టు 31లోపు సమీప రేషన్ దుకాణంలో ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

# భోగాపురం నుంచి రూ.17,900 కోట్లప్రాజెక్టులకు శ్రీకారం

విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. విజయనగరం జిల్లా భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభోత్సవం ప్రధాని షెడ్యూల్ లో కీలకంగా నిలవనుంది. మోదీ పర్యటనకు సంబంధించిన అధికారిక ప్రకటనను ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) విడుదల చేసింది. ఈ పర్యటన ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థిక ప్రగతికి గణనీయమైన ఊపునిస్తుందని భావిస్తున్నారు. అధికారిక షెడ్యూల్ ప్రకారం, ఆగస్టు 1న ఉదయం 10:45 గంటలకు ప్రధాని మోదీ ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేరుగా భోగాపురం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ ఆయనకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతం పలుకుతారు. ఉదయం 10:58 గంటలకు ప్రధాని టెర్మినల్ భవనాన్ని ప్రారంభించి, అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులతో కలిసి విమానాశ్రయంలోని సౌకర్యాలను పరిశీలిస్తారు. ఆ తర్వాత, ప్రధాని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓపెన్-టాప్ వాహనంలో బహిరంగ సభా ప్రాంగణానికి బయలుదేరుతారు. మార్గమధ్యలో 13,500 మందికి పైగా గిరిజన మహిళలు, విద్యార్థులు సంప్రదాయ 'ధింసా' నృత్యంతో ఆయనకు ఘన స్వాగతం పలకనున్నారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:55 గంటల వరకు ప్రధాని బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:10 గంటలకు కర్ణాటక పర్యటనకు పయనమవుతారు.

రికార్డు సమయంలో నిర్మాణం.. అంతర్జాతీయ ప్రమాణాలు

ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం పద్ధతిలో జీఎంఆర్ విశాఖపట్నం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. దేశంలోనే అత్యంత వేగంగా పూర్తయిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల్లో ఒకటిగా ఇది నిలిచింది. నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే నిర్మాణం పూర్తి కావడం విశేషం. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఏరోడ్రోమ్ లైసెన్స్‌తో పాటు భద్రత, అగ్నిమాపక, పర్యావరణ అనుమతులు లభించాయి. మొదటి దశలో ఏటా 60 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యంతో టెర్మినల్‌ను నిర్మించారు. భవిష్యత్తులో ఈ సామర్థ్యాన్ని 4 కోట్ల మందికి పెంచేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. మొత్తం 2,703 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టులో 2,203 ఎకరాల్లో విమానాశ్రయం, మిగిలిన ప్రాంతంలో ఏవియేషన్ హబ్, ఏవియేషన్ యూనివర్సిటీ, ఎడ్యుసిటీ, వాణిజ్య, నివాస సముదాయాలు ఏర్పాటు చేయనున్నారు.

విమానాశ్రయం ప్రత్యేకతలు

ఈ విమానాశ్రయంలో 3,800 మీటర్ల పొడవైన 'కోడ్-జు' రన్‌వేను నిర్మించారు. దీనివల్ల బోయింగ్ 777, 787 డ్రీమ్‌లైనర్, ఎయిర్‌బస్ ఀ330, ఀ340 వంటి భారీ విమానాలు కూడా సులభంగా రాకపోకలు సాగించవచ్చు. అత్యాధునిక ఎయిర్‌ఫీల్డ్ లైటింగ్, నావిగేషన్ వ్యవస్థలు, స్వీయ-బ్యాగేజ్ డ్రాప్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక టెక్నాలజీతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. ఉత్తరాంధ్ర ఎగుమతుల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఏటా 25,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కార్గో టెర్మినల్‌ను నిర్మించారు. ఫార్మా, సముద్ర ఉత్పత్తుల వంటి వాటి రవాణా కోసం ప్రత్యేక కోల్డ్-చైన్ సౌకర్యాలు కూడా ఉన్నాయి. విశాఖపట్నం పోర్టు, పారిశ్రామిక కారిడార్లతో అనుసంధానం కావడం ద్వారా భోగాపురం తూర్పు తీరంలో కీలకమైన ఎయిర్ కార్గో, లాజిస్టిక్స్ హబ్‌గా మారనుంది. పర్యావరణ హితంగా ఉండేలా 'లీడ్ ప్లాటినం' ప్రమాణాలతో, 30 శాతం నీటి అవసరాలను రీసైకిల్ చేసిన నీటితో తీర్చేలా దీన్ని తీర్చిదిద్దారు. సముద్ర జీవి 'ఎగిరే చేప' ఆకారంలో టెర్మినల్ భవనాన్ని, పైకప్పులో 'రంగవల్లి' డిజైన్లను పొందుపరిచి స్థానిక సంస్కృతికి పెద్దపీట వేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూసేకరణ, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతుల కోసం రూ.1,583 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. ఈ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంతో పాటు పొరుగు రాష్ట్రాలకు కూడా కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుంది. పర్యాటకం, లాజిస్టిక్స్, ఐటీ, ఏరోస్పేస్, రక్షణ, తయారీ రంగాల్లో కొత్త అవకాశాలకు ఇది ఊతమిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

సెమీకండక్టర్, విద్యుత్ ప్రాజెక్టులు

రాష్ట్ర పారిశ్రామిక రంగంలో మరో కీలక ముందడుగుగా, విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్‌లోని తొలి సెమీకండక్టర్ తయారీ యూనిట్‌కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. రూ.460 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్లాంట్ ద్వారా ఏటా 96 మిలియన్ల చిప్‌లను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటితో పాటు, విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన పలు ప్రాజెక్టులకు కూడా మోదీ శ్రీకారం చుట్టనున్నారు. రూ.5,550 కోట్లతో కర్నూలు-×ఎ పునరుత్పాదక ఇంధన జోన్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌కు శంకుస్థాపన చేస్తారు. అలాగే, కర్నూలు, అనంతపురం సోలార్-విండ్ ఎనర్జీ జోన్‌లకు సంబంధించిన రూ.3,550 కోట్లు, రూ.820 కోట్ల విలువైన విద్యుత్ ప్రసార ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.

జాతీయ రహదారులకు శంకుస్థాపన

రాష్ట్రంలో రోడ్డు మార్గాల అనుసంధానతను మెరుగుపరిచేందుకు సుమారు రూ.1,880 కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల విజయవాడలో ట్రాఫిక్ భారం తగ్గడంతో పాటు, విశాఖపట్నం-హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం కూడా గణనీయంగా ఆదా అవుతుందని అధికారులు తెలిపారు.

### మైసూరులో వివేక స్మారక ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ పర్యటన ముగించుకుని, ప్రధాని మోదీ మధ్యాహ్నం కర్ణాటకలోని మైసూరు చేరుకుంటారు. అక్కడ శ్రీ రామకృష్ణ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన 'స్వామి వివేకానంద కల్చరల్ యూత్ సెంటర్ - వివేక స్మారక'ను ప్రారంభిస్తారు. 1892లో స్వామి వివేకానంద మైసూరును సందర్శించి, ఇక్కడి మహారాజా శ్రీ చామరాజేంద్ర వడియార్-ఀ అందించిన సహకారంతోనే చికాగో సర్వమత సమ్మేళనానికి వెళ్లారు. ఆ చారిత్రక ఘట్టానికి గుర్తుగా ఈ స్మారకాన్ని నిర్మించారు. 81,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకున్న ఈ కేంద్రంలో 4-డీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, యాంఫీ థియేటర్, గ్రంథాలయం, ధ్యాన మందిరం వంటి సదుపాయాలు ఉన్నాయి. యువతలో విలువ ఆధారిత విద్య, నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఈ కేంద్రం ముఖ్య లక్ష్యం.

# మోదీ చేసిన అప్పు రూ.151 లక్షల కోట్లు

ఇప్పటి వరకు దేశంపై ఉన్న అప్పు రూ.201 లక్షల కోట్లు అని పేర్కొన్నారు. కొందరు చిన్న చిన్న సంఘటనలు చూపి గొప్ప గొప్ప విజయాలుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు ఎన్నో యుద్ధాలను ఎదుర్కొని భారత్‌ను సార్వభౌమ దేశంగా మార్చిన వారి గురించి తక్కువ చేసి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.

పనితీరు కనబరిచినందుకు రాజీనామా చేయాలా?

'విద్యాశాఖ మంత్రిగా రేవంత్‌రెడ్డి వైదొలగాలని కొందరు మాట్లాడుతున్నారు. ఉత్తమ పనితీరు కనబరిచినందుకు విద్యాశాఖకు రాజీనామా చేయాలా? నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ ఇస్తున్నందుకా? టీచర్ల నియామకం, పదోన్నతులు సక్రమంగా నిర్వహించినందుకా? ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మార్చినందుకా? విద్యార్థులకు నైపుణ్యం అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినందుకా? ప్రపంచంలోనే సక్సెస్ అయిన కార్పొరేట్ సంస్థల యజమానులను స్కిల్స్ వర్సిటీ బోర్డు సభ్యులుగా నియమించినందుకా' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫిన్‌లాండ్, జర్మనీలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయులతో ముఖాముఖి సందర్భంగా గురువారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2034 వరకు ప్రజా ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తానే ముఖ్యమంత్రిగా ఉంటానని పునరుద్ఘాటించారు. 80 వేల పుస్తకాలు చదివి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూళేశ్వరం అయిందని ఎద్దేవా చేశారు.

మొదటి తారీఖునే జీతాలు

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తారీఖున జీతాలు అందుతున్నాయని సీఎం రేవంత్ అన్నారు. 'ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తెచ్చాం . విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందిస్తున్నాం . పిల్లలు తల్లిదండ్రులకు స్ట్రెస్ బస్టర్స్‌ం. అందుకే డే స్కాలర్ విద్యార్థులకు కూడా బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందిస్తున్నాం . సమాజంలో మానవ సంబంధాలు విచ్?ఛన్నమైతే ఏ కుటుంబం, ఏ దేశం నిలబడదు. తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల దగ్గరే పిల్లలు ఎక్కువ సమయం ఉంటారు. తల్లిదండ్రులకు ఎంత బాధ్యత ఉంటుందో ఉపాధ్యాయులకూ అంతే బాధ్యత ఉంది . విద్యార్థుల కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇక నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లతో సమానంగా ఏటా 10--15 మంది టీచర్లను విదేశాలకు పంపి చదువుకునేందుకు అవకాశం కల్పిద్దాం. ఓట్లు, రాజకీయం కోసం నేను పనులు చేయడం లేదు. నాణ్యమైన విద్యను అందించాలనే బాధ్యతతో పనిచేసుకుంటూ వెళ్తున్నా. నా సంకల్పాన్ని మీరు ముందుకు తీసుకెళ్లేందుకు ఇక్కడి నుంచే దీక్ష తీసుకుని బయలుదేరండి' అని ఉపాధ్యాయులకు చెప్పారు.

విద్యార్థుల సమస్యలపై కొట్లాడండి

'ఇంగ్లిష్ ఒక్కటే ముఖ్యమనుకుంటే చైనా ప్రపంచాన్ని ఎలా శాసిస్తోంది? 25 ఏళ్లు అమెరికా వైపు చూశాం.ం ఇప్పుడు ఫోకస్ పెట్టాల్సింది జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి దేశాలపై . ఆ దేశాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి . ప్రపంచ దేశాలు మనవైపు చూసేలా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దుదాం . ఉపాధ్యాయ సంఘాలు మీ సమస్యలపై కాదు.. విద్యార్థుల సమస్యలపై కొట్లాడాలి. ఐదేళ్లు సమాజం కోసం, తరతరాల భవిష్యత్‌ను మార్చేందుకు ప్రతిజ్ఞ పూనండి . నాణ్యమైన విద్య అందించేందుకు ఇంకా ఏం చేయాలో మీరే సూచించండి . వచ్చే విద్యా సంవత్సరానికి ఏం చేస్తే బాగుంటుందో డిసెంబరులోగా నివేదిక ఇవ్వండి . ప్రతీ మండలాన్ని ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేయండి ' అని సీఎం చెప్పారు.

ఒక్కో విద్యారథపై రూ.1.08 లక్షలు

'ప్రతీ పేదవాడికి విద్యతోపాటు వారిని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దాలి. నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందిచడమే లక్ష్యంగా పనిచేయాలి . ఏ ఆస్తులు లేకపోయినా చదువుకొని ఉద్యోగాలు సాధించిన వారు ప్రపంచంతో పోటీ పడుతున్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచడం, పేదలకు పంచడమే మా ప్రభుత్వ లక్ష్యం . ఒక్కో విద్యారి?థపై ప్రభుత్వం రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తోంది . ప్రైవేటు స్కూల్ పిల్లలకు వారి తల్లిదండ్రులు చేస్తున్న ఖర్చు దాదాపు రూ.50 వేలు. ప్రభుత్వం ఎంతో వెచ్చిస్తున్నా తల్లిదండ్రులు ప్రైవేటు బడులకు ఎందుకు ప్రాధాన్యతనిస్తున్నారో ఒకసారి ఆలోచించాలి ' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 31: ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడీ టీచర్ మరియు అంగన్వాడి ఆయా పోస్ట్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఒరిజినల్ దువపత్రాలను ఈనెల 27వ తేదీ నుంచి ఆగస్టు 5 వరకు పరిశీలించడం జరుగుతుందని సిడిపిఓ నందిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒరిజినల్ ధ్రువపత్రాలు వెరిఫికేషన్ గురువారం జరిగినప్పటికీ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు చాలామంది రానందున ఆగస్టు 5వ తేదీ వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కి రావాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని ఐసిడిఎస్ బోధన్ కార్యాలయానికి వచ్చి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని కోరారు. లేనియెడల అట్టి దరఖాస్తులను పరిగణలోకి తీసుకొనబడవు అని తెలిపినారు.

## టౌన్ హాల్ ను నెల రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి..

రాబోయే కౌన్సిల్ సమావేశానికి టౌన్ హాల్ వేదిక కావాలి .

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 31:వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో నిర్మించిన టౌన్ హాల్‌ను నెల రోజుల్లో ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ పాత మార్కెట్ యార్డులోని టౌన్ హాల్‌ను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడి మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.టౌన్ హాల్‌లో సౌండ్ ప్రూఫింగ్ పనులను వచ్చే నెలలోగా పూర్తిచేయాలని, అలాగే భవనం పరిసరాల్లో పచ్చదనం అభివృద్ధి, శుభ్రత నిర్వహణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు.ఫర్నిచర్ కు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేసి, నెల రోజుల్లో టౌన్ హాల్‌ను పూర్తిస్థాయిలో ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.రాబోయే మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి టౌన్ హాల్ వేదిక కావాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల్లో ఇప్పటికే పూర్తయిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.పాత యూకో బ్యాంకు సమీపంలో, జిల్లా గ్రంథాలయ ఆవరణ పరిసరాల్లో నిర్మించిన డ్రైనేజీ పనులు, సూర్య చంద్ర పాఠశాల రోడ్డులో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించి వాటి నాణ్యతను తనిఖీ చేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోనల్లగొండ ఆర్డిఓ కార్యాలయం ముట్టడి.బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.ఫీజు రీయింబర్స్ రియంబర్స్మెంట్ బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణలు డిమాండ్ చేశారు. శుక్రవారంబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ న్న పిలుపుమేరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నలగొండ జిల్లా కేంద్రంలో ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి నల్గొండ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు జీవో నెంబర్ 9 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పాత విధానం ప్రకారమే ఫీజులు మంజూరు చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వాగ్దానం ప్రకారం అన్ని కాలేజీ కోర్సులతో సహా అన్ని ఇంజనీరింగ్ ఫార్మసీ తదితర కోర్సులు పూర్తి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అభివృద్ధి ఆత్మ గౌరవం రాజ్యాధికారం దిశగా గత 54 సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాల కోసం ఉద్యమిస్తున్న ఏకైక నాయకుడు ఆర్ కృష్ణ న్న ఎన్నో పోరాటాలు చేసి 20 వేల పైగా సభలు, సమావేశాలు నిర్వహించారు అన్నారు. 2000 పైగా జీవోలు ప్రభుత్వాలతో కొట్లాడి, మెప్పించి, జీవోలు తీసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 2008లో ఆగస్టు 8వ తేదీన ఆమరణ నిరాహారదీక్ష దీసి, బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలకు కూడా యూనికాన్ సర్టిఫికెట్ కాస్ట్ తీసుకొని పూర్తిగా ఫీజు ప్రభుత్వమే చెల్లించే విధంగా సాధించిన ఘనుడు ఆర్ కృష్ణ న్న ,ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి 14లక్షల విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో ఉంచకుండా, అభివృద్ధి పథంలో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, దుగ్గిరాల లక్ష్మీనారాయణ, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ యాదవ్, జిల్లా కార్యదర్శి వీరమల్లు, నాగరాజు గౌడ్, అండం తిరుపతయ్య, రాపోలు సత్యనారాయణ, బొజ్జ దుర్గయ్య , పెద్ద ఎత్తున కళాశాల విద్యార్థులు విద్యార్థినిలు తదితరులుపాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు .

## పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి నీటి నిల్వలు, డ్రైనేజీలు, కాలువలు, పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలి ..

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 31:పురపాలికల్లో దోమల వ్యాప్తికి కారణమయ్యే నీటి నిల్వలను తొలగించాలని, డ్రైనేజీలు, కాలువలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ వనపర్తి పట్టణంలోని తెలుగువాడ ప్రాంతంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య శాఖ సిబ్బంది ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలో చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్ ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.దోమల వ్యాప్తికి కారణమయ్యే నీటి నిల్వలను పూర్తిగా తొలగించాలని, డ్రైనేజీలు, కాలువలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కాలనీలు, వీధుల్లో చెత్త పేరుకుపోకుండా సకాలంలో తొలగించి పారిశుద్ధ్య ప్రమాణాలను పాటించాలని అధికారులకు ఆదేశించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ మాధవి, మాజి కౌన్సిలర్లు.కృష్ణ, చుక్క రాజు మున్సిపల్ కమిషనర్. నిరంజన్,ఆరోగ్యశాఖ సిబ్బంది,, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ది ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 31 :మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం తనతో పాటు యావత్తు తెలంగాణ ప్రజలను తీవ్రంగా కలచివేసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం తన నివాసంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించిన ప్రజానాయకుడని, నిఖార్సయిన తెలంగాణ ఉద్యమకారుడని కొనియాడారు.తెలంగాణ ఉద్యమం ప్రారంభం నుంచి ఆయనతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన మరణం ఉద్యమ శ్రేణులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో సమైక్యవాద శక్తులను ధైర్యంగా ఎదుర్కొంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అండగా నిలిచిన నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డేనని పేర్కొన్నారు.రైతుల సమస్యల పరిష్కారంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని, వ్యవసాయ రంగానికి అనుకూలంగా ప్రత్యేక జీవో తీసుకొచ్చేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. నర్సంపేట ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా మిర్చి,మొక్కజొన్న పంటలు దెబ్బతిన్న సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తితో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిబంధనలు సడలించి ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం అందించిన విషయాన్ని నిరంజన్ రెడ్డి స్మరించుకున్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు, పార్టీ శ్రేణులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, రఘువర్ధన్ రెడ్డి, ధర్మా నాయక్, గులాం ఖాదర్ ఖాన్, దేవర్ల నరసింహ, మాధవ్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి, వెంకట్ సాగర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, పలుస శంకర్ గౌడ్, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, ఆరీఫ్, పాషా, లక్ష్మణ్ గౌడ్ బ్రదర్స్, గన్నోజు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన శాసన మండలి చైర్మన్ గుత్తా.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధిగా ఆయన ఎనలేని సేవ చేసారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

## పాతబస్తీ వంటి స్తంభా శివాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ పట్టణంలోని పాతబస్తీ ఒంటి స్తంభం శివాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, బీజేపీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం - ఆగస్టు 9 న ఛలో కొత్తగూడెం

కారేపల్లిలో తుడుం దెబ్బ, అనుబంధ సంఘాల సన్నాహక సమావేశం -- ఆగస్టు 9న కొత్తగూడెంలో జరిగే వేడుకలకు విజయవంతం చేయాలని తీర్మానం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 31: ఆగస్టు 9న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కారేపల్లి మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, ఆదివాసీల హక్కుల పరిరక్షణ, సమాజ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఆగస్టు 9న కొత్తగూడెంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసి దినోత్సవ మహాసభలకు కారేపల్లి మండలంలోని ఆదివాసి యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఐక్యతను చాటిచెప్పే గొప్ప సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఆదివాసి ఈ వేడుకల్లో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి కల్తీ రాంప్రసాద్, పోదాం రామ్మూర్తి, ఈశాల రాంబాబు, ఈసం భాస్కర్, ఉండం శ్రీనివాస్, ఎదలపల్లి శ్రీనివాస్, కురుసం సత్యనారాయణ, కల్తీ పాండురంగారావు, పూనం ప్రసాద్, వట్టం నాగేశ్వరరావుతో పాటు తుడుం దెబ్బ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.. గుగులోత్ రాంజీకి ఘన నివాళి

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్

సర్పంచ్ బానోత్ హీరాలాల్ సంఘీభావం.. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 31: భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ 9వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గుగులోత్ రాంజీ ఆకస్మిక మరణం పట్ల సింగరేణి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. రాంజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం గుగులోత్ హర్ష నాయక్ భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్తో కలిసి రాంజీ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ, గుగులోత్ రాంజీ గ్రామాభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన నాయకుడని, ఆయన సేవలను గ్రామ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గాంధీ, మాజీ 10వ వార్డు సభ్యుడు గుగులోత్ రవి నాయక్, గుగులోత్ హరిదాస్, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, భగవాన్ దాస్, బాబు, రాంబాబు, వీరన్న, హనుమా, కళ్యాణ్, సాయి, రాకేష్, రాందాస్ తదితరులు పాల్గొని గుగులోత్ రాంజీకి ఘనంగా నివాళులర్పించారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణ రాజకీయాలకు తీరని లోటు

వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సంతాపం



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ): లోకల్ గైడ్, జూలై 31: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మిక మరణం పట్ల వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి తెలంగాణ రాజకీయాలకు, ముఖ్యంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయ జీవితాన్ని కొనసాగించిన నాయకుడని కొనియాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని చూరగొన్న నిరాడంబర నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత, సేవా దృక్పథం, రాజకీయ విలువలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్ రెడ్డి తనకు ఎంతోకాలంగా సన్నిహిత మిత్రుడని, ఆయనతో కలిసి ప్రజా సమస్యలపై అనేక సందర్భాల్లో పనిచేసిన మధుర జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేనివని రాములు నాయక్ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మరణవార్త తనను తీవ్రంగా కలచివేసిందని, ప్రజలకు అంకితమైన ఒక గొప్ప నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు.తెలంగాణ రాజకీయాల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# పెండింగ్ లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.పెండింగులో ఉన్న పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐత గొని జనార్దన్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని నల్లగొండ జిల్లా కేంద్రంలో కళాశాలన్నీ బహిష్కరించి, ర్యాలీ నిర్వహించి రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐతగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థులకు రావాల్సినటువంటి న్యాయమైన ఫీజు రియంబర్స్మెంట్ ని స్కాలర్షిప్లని తక్షణమే విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులని తీర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ పెండింగ్లో ఉన్నటువంటి 10,000 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలని విడుదల చేయాలి అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకుల కళాశాలలకు పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలి ఫీజు రియంబర్స్మెంట్ కొనసాగించాలి రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే జీవో నెంబర్ 8 ,9 విడుదల చేసిందో దాన్ని రద్దు చేసి ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి చట్టం చేసి దాన్ని కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది అన్నారు .ఇంజనీరింగ్,ఫార్మసీ,పీజీ,డిగ్రీ తదితర కోర్సులు పూర్తయిన వారికి కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఏ కాలేజికి వెళ్ళి చూసిన విద్యార్థులు ఫీజులు కట్టలేక నరకయాతన అనుభవిస్తుంటే ప్రభుత్వం సంతోషంగా యుందా అని విమర్శించారు. తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.రోజుకు ఒక జీవో జారీ చేసి విద్యార్థులలో గందరగోళం సృష్టిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయాలని లేకపోతే ఆగస్టు లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని పిలుపునిచ్చారు.ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ విధానం పై ప్రభుత్వం తరఫున స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు గందరగోళంకు గురవుతున్నారు. అందుకే ముఖ్యమంత్రి చొరవ తీసుకొని గత 18 సంవత్సరాలుగా కొనసాగుతున్న విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఇటీవల ప్రభుత్వం తెచ్చేనా జీవో నెంబర్ 8 – 9 లతో స్పష్టత లేకపోవడం వలన తీవ్ర గందరగోళం ఏర్పడుతుంది. ఫీజులు విద్యార్థుల ఖాతాలోకి వేస్తామని పేర్కొనడంతో కాలేజీ యాజమాన్యాలు ఫీజులు కట్టమని ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. పైగా ప్రభుత్వం ఫీజులు విద్యార్థులు కట్టకపోతే రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద అరెస్టు చేస్తామని భయపెట్టడంతో విద్యార్థులలో భయందోళనలు – చదువు పట్ల అనాసక్తి ఏర్పడుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు గడుస్తుంది. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఇప్పటికే 4లక్షల కోట్లు అప్పు తెచ్చింది. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం అభివృద్ధి కోసం మరో 10 వేల కోట్లు అప్పు తెస్తే ఎవరికీ అభ్యంతరం లేదన్నారు.న్యాయమైన ఈ సమస్యపై ప్రభుత్వం తాత్సారం చేస్తే భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని హెచ్చరించారు. వారంలో ఐదు లక్షల మంది విద్యార్థులతో హైదరాబాద్ నిర్బంధం చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్ణాటక యాదగిరి,రజక అభివృద్ధి సంస్థ నల్గొండ జిల్లా అధ్యక్షుడు చిలకరాజ సతీష్ ,విద్యార్థి సంఘం నాయకుడు కొంపల్లి రామన్న గౌడ్ , బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నబోయిన రాజు యాదవ్, పొగాకు రవికుమార్ యాదవ్ ,మల్లబోయిన తరుణ్ కుమార్ యాదవ్ ,యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనంత నాగరాజు గౌడ్ , యువజన సంఘం జిల్లా కార్యదర్శి గడగోజు విజయాచారి విద్యార్థి సంఘం నాయకులు నాగేష్ ,హరిప్రసాద్ ,కృష్ణ ,మహేష్ ,శివ ,మధు ,మల్లేష్ నరేష్ పృథ్వీరాజ్ మణికంఠ తదితరులు పాల్గొన్నారు

# జూరాల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు

వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి.. ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యం

కర్ణాటక నుంచి భారీగా వస్తున్న వరద నీరు.. 24 గేట్ల ద్వారా నీటి విడుదల



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) జూలై 31జోగులాంబ గద్వాల జిల్లా: వర్షాలు, వరదల నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపడుతోందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు.శుక్రవారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్యతో కలిసి జూరాల ప్రాజెక్ట్‌ను సందర్శించారు. కృష్ణా నదికి కర్ణాటక రాష్ట్రం నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని, ప్రాజెక్ట్‌లోని నీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు ప్రస్తుత వరద ప్రవాహం, ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో, ఎత్తిన గేట్లు, భవిష్యత్‌లో ఏర్పడే పరిస్థితులపై ఎస్పీకి వివరించారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్ట్‌కు సుమారు 1,30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 1,15,515 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్‌లో 64 గేట్ల ఉండగా, ప్రస్తుతం 24 గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తునట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కృష్ణా నదికి వచ్చే వరదలు, భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్తు ఎదురైనా పోలీస్ శాఖ తక్షణమే స్పందించి ప్రజలను రక్షించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కర్ణాటక నుంచి వరద ప్రవాహం మరింత పెరిగిన పక్షంలో జిల్లాలోని ఆరు గ్రామాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున, ఆయా గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, ఏఈలు సుదర్శన్, సిద్దయ్య, కిషోర్ కుమార్, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, ధరూర్ ఎస్ఐ నందీకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డికి తెలంగాణ భవన్‌లో ఘన నివాళులు

అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



న్యూఢిల్లీ/వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, జులై 31(లోకల్ గైడ్):శుక్రవారం రోజున నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి అకాల మరణం పట్ల న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్, ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఉద్యమ స్ఫూర్తిని నింపిన నాయకుడిగా, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ప్రజానాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం తెలంగాణ సమాజానికి, బీఆర్ఎస్ పార్టీకి, ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని లోటని పేర్కొన్నారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పాల్గొని పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగ్ బొంగు అశోక్ యాదవ్ సీనియర్ నాయకులు చిన్న, దువ్వ కనకరాజ్, వేణు, పున్నం చందర్, పులి విక్రమ్, నరేష్, రాబర్ట్ ,పుల్లయ్య ,వినయ్, రాజ్, కుమార్, నయీమ్ జుబేర్, ధీరజ్, తదితరులు పాల్గొన్నారు

# పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్ విస్తరించి బలోపేతం చేయాలి.

ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్లగొండ పట్టణంలోని పానగల్లు అర్బన్ హెల్త్ సెంటర్లో ఐద్వాపట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరంల క్రితము నిర్మించిన హాస్పిటల్ భవనము పాతబడడంతో కిటికీలు తలుపులు గోడలు పెచ్చులు ఓడిపోయి సరిగా పనిచేయడం లేదు దీనితో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రికి నిత్యం 100 నుండి 150 వరకు ఓపి పేషెంట్లు వస్తుంటారు కానీ వారికి మహిళలకు పురుషులకు ఒకటే బాత్రూం ఉన్నందున టెస్టులకు షాంపూలు ఇచ్చేముందు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తున్నది. అలాగే డాక్టర్ గారు ఒక్కరే ఉన్నందున ప్రజలందరికీ కూడా చూడడానికి ఇబ్బంది పడుతున్నారు. పెరుగుతున్న రోగులకు అనుగుణంగా ఆసుపత్రి భవనం విస్తరించి బలోపేతం చేయాలి. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ప్రారంభమైనవి కాబట్టి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచి నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆస్పత్రి భవనానికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని పాడైపోయిన కిటికీ తలుపులను వెంటనే అమర్చాలని ఓపిరో గులకు అనుగుణంగా వైద్య సిబ్బంది అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు ఆకిటెలింగమ్మ సభ్యులు బుజ్జమ్మ ,యాదమ్మ ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు పెన్షన్ అమలు నిర్ణయం హర్షణీయం

ఇ.వి. శ్రీనివాస్ రావు

ఐఆర్‌సీఎస్ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై31(లోకల్ గైడ్ న్యూస్):తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సంక్షేమం కోసం 2018లో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయినప్పటికీ ఇంతకాలం అమలుకు నోచుకోని పెన్షన్‌ను, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించడం ఎంతో హర్షణీయమని ఐఆర్‌సీఎస్ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు అన్నారు. రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి , వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో, రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ బాధితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.బాధితుల సమస్యలను గుర్తించి, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ఆగస్టు 15 నుంచి పెన్షన్ అమలు చేయాలని నిర్ణయించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.నిరంతర వైద్య చికిత్సలు, రక్త మార్పిడి, మందులు, ఇతర ఆరోగ్య అవసరాల కోసం అధిక ఖర్చులు భరిస్తున్న తలసేమియా, సికిల్ సెల్ బాధితులకు, వారి కుటుంబాలకు ఈ పెన్షన్ ఎంతో ఆర్థిక భరోసా, చేయూతనిస్తుందని పేర్కొన్నారు.ఈ నిర్ణయానికి సహకరించిన రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి కి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి, అలాగే బాధితుల సంక్షేమం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని మార్గనిర్దేశం చేసిన రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బాధితుల సంక్షేమమే లక్ష్యంగా... భరోసానిచ్చే మా ప్రజా ప్రభుత్వం అన్నారు.

# నకిలీ బంగారం మోసాల గుట్టురట్టు... కారేపల్లి

ముత్తూట్ ఫైనాన్స్ నగదు దోపిడీ కేసు విచారణలో వెలుగుచూసిన కీలక అంశాలు

15 వేల నగదు, సెల్‌ఫోన్, వెర్నా కారు స్వాధీనం -- మరో నిందితుడు పరారీలో

30 మంది ఏజెంట్లతో పలు ప్రాంతాల్లో మోసాలకు పాల్పడినట్లు అనుమానం -- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక కారేపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నునవత్ సాగర్ , ఎస్సై బైరు గోపి




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి), లోకల్ గైడ్, జూలై 31: నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలను మోసం చేసిన కేసులో కారేపల్లికి చెందిన వ్యాపారి ముందాడ రామచందర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ బంగారు ఆభరణాలను అసలైనవిగా నమ్మించి రుణాలు పొందడమే కాకుండా, ముత్తూట్ ఫైనాన్స్‌కు సంబంధించిన నగదు దోపిడీ కేసులో కూడా అతని పాత్ర ఉన్నట్లు విచారణలో తేలడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా సింగరేణి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నునావత్ సాగర్ వివరాలు వెల్లడించారు. జూన్ 10న ఇల్లెందు బ్రాంచ్‌కు చెందిన ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ తరఫున గోల్డ్ విడిపించేందుకు తీసుకెళ్తున్న రూ.5.80 లక్షల నగదును గుగులోత్ సునీల్, ధరావత్ రాకేష్‌లు బస్వాపురం గ్రామ సమీపంలో దోచుకుని పరారయ్యారని తెలిపారు. సంస్థ ప్రతినిధి ఫిర్యాదు మేరకు అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.దర్యాప్తులో భాగంగా జూన్ 29న గుగులోత్ సునీల్‌ను అరెస్ట్ చేసి విచారించగా, దోచుకున్న నగదును కారేపల్లికి చెందిన వ్యాపారి ముందాడ రామచందర్‌కు ఇచ్చినట్లు వెల్లడించాడన్నారు. అనంతరం రామచందర్‌ను అరెస్ట్ చేసి విచారించగా, అతని వాంగ్మూలం ఆధారంగా కేసుకు సంబంధించిన పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు.ఈ మోసాల వెనుక మరికొందరి ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నామని, కారేపల్లి, ఇల్లెందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో సుమారు 30 మంది ఏజెంట్లతో నకిలీ బంగారం పేరుతో మోసాలకు పాల్పడినట్లు సమాచారం లభించిందన్నారు. ఈ కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని సీఐ తెలిపారు.నిందితుడు రామచందర్ వద్ద నుంచి రూ.15 వేల నగదు, ఒక సెల్‌ఫోన్, వెర్నా కారును స్వాధీనం చేసుకున్నామని, అనంతరం కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు. మరో నిందితుడు ధరావత్ రాకేష్ ప్రస్తుతం పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ప్రజలు బంగారం తాకట్టు పెట్టే ముందు ఆభరణాల నిజానిజాలు, సంబంధిత వ్యక్తుల వివరాలు తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని సీఐ నునావత్ సాగర్ సూచించారు. ఇలాంటి మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, మోసగాళ్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కేసు దర్యాప్తులో కారేపల్లి ఎస్ఐ బైరు గోపి, ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై31(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,రానున్న ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆగస్టు 15న నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఏర్పాట్లపై శాఖలవారీగా సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహణ ఏర్పాట్లపై ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.వేడుకల ప్రాంగణంలో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, విశిష్ట అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు సౌకర్యవంతంగా పాల్గొనేలా కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేదిక, జాతీయ పతాకావిష్కరణ, పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, అత్యవసర వైద్య సేవలు, అగ్నిమాపక భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఆకర్షణీయమైన ప్రదర్శన శకటాలు (టేబ్లోలు), అవగాహన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ తమ విభాగం అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల ఫలితాలు ప్రతిబింబించేలా శకటాలు, ప్రదర్శనలు రూపొందించాలని తెలిపారు.అలాగే ఉత్తమ ప్రదర్శనలు, వినూత్న శకటాలు, ఆకర్షణీయమైన స్టాల్స్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా తెలియజేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.వేడుకల నిర్వహణలో పాల్గొనే ప్రతి శాఖ అధికారి తమ బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, జిల్లా అదనపు కలెక్టర్ రవి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు తప్పనిసరి సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్

అలాగే గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు



కొత్తూర్ జులై 31 ( లోకల్ గైడ్ )ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలను తప్పనిసరిగా నిర్మించుకుని, వాన నీటిని సంరక్షించుకోవాలని సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల సిరి కార్యక్రమంలో భాగంగా కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ బాసు నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాలను సంరక్షించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు.సిద్దాపూర్ గ్రామాన్ని జల సమృద్ధిగా మార్చడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని, వాన నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపించడంతోనే జల సమృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.బోనాల పండుగ సందర్భంగా వీధిలైట్లు ఏర్పాటు కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ లో ఒకటవ వార్డు సభ్యుడు ఖయ్యూం ఖాన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా సర్పంచ్ బాసు నాయక్ తో కలిసి వీధిలైట్లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య, గుండమోని నరసింహ,కొమర బెండ మహిపాల్,సభావాత్ వెంకట్,జి శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# హలియా మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి ప్రసాద్ మాదిగ కు 5000 ఆర్థిక సాయం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి జిల్లా నాయకులు హలియా మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి ప్రసాద్ మాదిగ ఇటీవల ఎమ్మార్పీఎస్ నిర్మాణంలో భాగంగా గోటు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అనుముల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో బైక్ స్కిడ్ అయి కిందపడి కుడి భుజం ఫ్రాక్చర్ అయినది . పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ,అతన్ని పరామర్శించి, 5000, రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో బొజ్జ చిన్న మాదిగ, మల్లేపల్లి రాంబాబు మాదిగ, గడుసు సైదీష్ మాదిగ, బూడిద విజయ్ మాదిగ, పట్టణ మాజీ అధ్యక్షుడు మాసారం వెంకన్న మాదిగ, అందుగుల రాజీవ్ మాదిగ, గార్లపాటి శేఖర్. బూడిద విజయ్ మరియు తదితరులు పరామర్శించారు.

# వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత నిరసిస్తూ... నేడు అంబేద్కర్ మనవడు ఖమ్మం రాక




ఖమ్మం, జులై 31: లోకల్ గైడ్:ఖమ్మం : కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన ఆగస్టు 1న జరగబోవు నిరసన ర్యాలీ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఎస్సీ , ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు మాట్లాడుతూ వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్య దాని ఖండిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ విశారదన్ మహారాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం వారికి ఇవ్వాలని జరిగిన సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడం కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నాము అని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ , మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ , బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ మరియు ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు . కనుక ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు . బాధితురాలు సుమలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో వెలుగుమట్ల బాధితులు వట్టే ఉదయ్ , ఎండీ అమిత్ , మట్ట నవ్య , మౌనిక , పోలూరి రాము , శివరాత్రి కృష్ణ , బుజ్జి నరసింహారావు , హసీనా , డి. రాము , వేముల కోటేశ్వరరావు , ఖదీర్ పాషా తదిరులు పాల్గొన్నారు .

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయండి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, జూలై 31: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియ గడువు త్వరలో ముగియనున్న నేపథ్యంలో, కల్వకుర్తి నియోజకవర్గంలోని అర్హత కలిగిన ప్రతి ఓటరు ఎలాంటి ఆలస్యం చేయకుండా ఎస్ఐఆర్ ఫారాన్ని పూర్తి చేసి సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా ఒకసారి పరిశీలించుకోవాలని, ఏవైనా లోపాలు లేదా సవరణలు అవసరమైతే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు.గడువుకు చాలా తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉన్నందున, ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. అలాగే ఓటరు జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత, విశ్వసనీయత మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి తెలంగాణకు తీరని లోటు: గోలి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్, జూలై 31 (లోకల్ గైడ్): తెలంగాణ ఉద్యమ సహచరుడు, మాజీ ఎమ్మెల్యే, నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల గోలి శ్రీనివాస్ రెడ్డి, టీజీఎఫ్‌సీ (టీ జి ఎఫ్ సి) చైర్మన్, కల్వకుర్తి నియోజకవర్గం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల పక్షాన నిలుస్తూ, ఉద్యమ ఆశయాల సాధన కోసం జీవితాంతం అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో ఆయన కోలుకుని తిరిగి ప్రజల మధ్యకు వస్తారనే ఆశతో ఎదురు చూశామని, కానీ ఆయన మరణవార్త తీవ్ర విషాదానికి గురిచేసిందని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి భారత రాష్ట్ర సమితి పార్టీకి మాత్రమే కాకుండా తెలంగాణ సమాజానికే తీరని లోటని అభిప్రాయపడ్డారు.ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తి, నిబద్ధత, ప్రజాసేవ పట్ల అంకితభావం భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ శ్రేణులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు."జోహార్ పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నా" అంటూ ఆయన నివాళు లర్పించారు.

## గోదావరి లోయ ప్రతిఘటన పోరాట యోధుడు, అడవి తల్లి ముద్దుబిడ్డ కామ్రేడ్ పూనేం లింగన్నకు విప్లవ జోహార్లు..

కామ్రేడ్ పూనెం లింగన్న కు నివాళులర్పిస్తున్న న్యూ డెమోక్రసీ కార్యకర్తలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ప్రతిఘటనోద్యమ నేత, గుండాల దళ కమాండర్ కామ్రేడ్ లింగన్న ఏడవ వర్ధంతి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ జులై 31న కామ్రేడ్ లింగన్న దళంపై పోలీసులు తెల్లవారుజామున రోళ్లగడ్డ ను చుట్టుముట్టి కాల్పులు జరిపి పట్టుకొని, చిత్రహింసలు పెట్టి, ఎన్ కౌంటర్ పేరిట నాటి కెసిఆర్ ప్రభుత్వ పోలీసులు చంపారని అన్నారు. లింగన్న గ్రామంలో యువజన సంఘం లో గ్రామ నాయకుడిగా పార్టీలో కొనసాగే సమయంలో ప్రజా ప్రతిఘటన వైరుధ్యాల తోటి లింగన్న 1997లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళంలో చేరి దళ కమాండర్ గా తో పాటు అంచలంచలుగా ఎదిగినాడని ఆయన అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో ఆదివాసి గిరిజన, గిరిజన నేతల ప్రజలు నిత్యం లింగన్నను తలుచుకునేవారని ఆయన అన్నారు. ఈ గిరిజన ప్రాంతంలో పేద ప్రజలు పోడు భూములు కొట్టుకొని సేద్యం చేసుకుని బ్రతుకుతున్నారంటే కామ్రేడ్ లింగన్న త్యాగం ఎంతో ఉన్నదని, గుండాల మండలంలో ఓపెన్ కాస్ట్ లో తీయాలని ప్రయత్నిస్తే లింగన్న ఈ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకి గురవుతారని, భూములు కోల్పోతారని ప్రజల్ని సమీకరించి ఉద్యమం చేసి ఓపెన్ కాస్టను ఆపడం జరిగిందని, బావులు తీస్తే ప్రజలకు ఉద్యోగాలు వస్తాయని భూములు కోల్పోరని అన్నాడు. అందుకే లింగన్నను రాజ్యం హత్య చేసిందని ఆయన అన్నారు, ఎన్కౌంటర్లతో ఉద్యమాలను ఆపలేరని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డగించలేరని కామ్రేడ్ లింగన్నను ఎన్కౌంటర్ చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవని కామ్రేడ్ లింగన్న ఏ ఆశయాల సిద్ధి కోసం ఉద్యమంలో చేరి ప్రాణాలు అర్పించాడో ఆశయాలకు అనుకూలంగా మనమందరం కృషి చేయాలని అప్పుడు మాత్రమే కామ్రేడ్ లింగన్నకు నిజమైన వారసులవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ నాయకులు సత్తిరెడ్డి, కల్లూరి అయోధ్య, దాసరి నర్సింహా, రావుల వీరేష్, కత్తుల చందు, బి అశోక్, వెంకటరమణ, పవన్, చారి తదితరులు పాల్గొన్నారు

## పట్నం కుటుంబాన్ని పరామర్శించిన ఆమనగల్ ప్రజాప్రతినిధులు



లోకల్ గైడ్ ఆమనగల్లు, జూలై 31 షాబాద్ మాజీ జడ్పీటీసీ అవినాష్ రెడ్డి నానమ్మ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి తల్లి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తల్లి మృతి పట్ల ఆమనగల్లు కు చెందిన ప్రజాప్రతినిధులు చేవెళ్ల కు వెళ్లి నివాళు లర్పించారు.మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, పట్నం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ జడ్పీటీసీలు దశరథ్ నాయక్, శ్రీకాంత్, బీసీ సంఘాల రాష్ట్ర నాయకుడు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అకుతోటపల్లి లో ప్రతిపాదిత క్వారీపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

క్వారీ ఏర్పాటు వద్దంటూ విద్యార్థులు, గ్రామస్థుల వినతి



లోకల్ గైడ్ ఆమనగల్లు, జూలై 31 జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం అకుతోటపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు 302, 304లో ప్రతిపాదించిన క్వారీ, స్టోన్ క్రషర్ ఏర్పాటుకు సంబంధించి మైనింగ్, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ శాఖల అధికారులు శుక్రవారం సంయుక్తంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.ముందుగా ప్రతిపాదిత గని ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు, అనంతరం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అధికారులను కలిసి తమ పాఠశాల సమీపంలో క్వారీలు, స్టోన్ క్రషర్లు ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. క్వారీల వల్ల దుమ్ము, శబ్ద కాలుష్యం పెరిగి ఆరోగ్యం, విద్యాభ్యాసంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్థులు కూడా పాఠశాల, నివాస ప్రాంతాలకు సమీపంలో గనుల తవ్వకాలు, స్టోన్ క్రషర్లు ఏర్పాటు చేస్తే పిల్లల భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు పర్యావరణానికి హాని కలుగుతుందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ ప్రజల అభ్యంతరాలు, విద్యార్థుల అభిప్రాయాలు, స్థల పరిస్థితులను నమోదు చేసుకున్న అధికారులు సమగ్ర నివేదికను సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.ఈ పరిశీలనలో మైనింగ్ అధికారి ఇందిరా, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అలాగే గ్రామానికి చెందిన శ్రీపాతి పుల్లారెడ్డి, శ్రీపాతి శశిధర్ రెడ్డి, వీరేష్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు హాజీ పాషా, వట్టికోట కృష్ణ, వార్డు సభ్యులు సాజీద్, షఫీ, శివకుమార్ రెడ్డి, జి. భాస్కర్, కూర రాజు, బి. మహేష్, కార్తీక్ రెడ్డి, కె. రామచంద్రయ్య, కె. రాజు, వెంకటేష్, కె. రాములు, శేఖర్, సమీర్ తదితరులు పాల్గొని గ్రామ ప్రజల అభిప్రాయాలను అధికారులకు వివరించారు.గ్రామస్థుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ తగిన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

## ఆస్పత్రిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి బీజేపీ



నారాయణపేట జులై 31:ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ మక్తల్ శాఖ ఆధ్వర్యంలో మక్తల్ ఆసుపత్రి సిబందిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కొద్దిరోజులుగా ఆసుపత్రిలో తాగునీరు అందుబాటులో లేక రోగులు,వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆసుపత్రిలో ఉన్న ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని ఒకవేళ అది పనిచే యని స్థితిలో ఉంటే కొత్త వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా డెలివరీ వార్డులో ఉన్న తల్లులు, రాత్రి సమయంలో అడ్మిట్ అయ్యే రోగులు, వారితో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తాగునీరు లేకపో వడంతో ఆసుపత్రికి వచ్చిన ప్రజలు బయట హోటళ్లలో లేదా దుకాణాల్లో వాటర్ బాటిళ్లు కొనుగోలు చేయా ల్సి వస్తోందనీ. రాత్రి సమయంలో తాగునీరు అందుబాటులో లేకపోవ డంతో కొందరు తమకు తెలిసిన వారి ఇళ్ల నుంచి, బంధువుల ఇళ్ల నుంచి, స్నేహితుల ఇళ్ల నుంచి తాగునీరు తెప్పించుకుని ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వైద్యులు సూచించిన మందులు కూడా సమయానికి వేసుకో వడానికి నీరు లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు.ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా 24 గంటల పాటు రోగులు, వారి సహాయకు లకు తాగునీరు అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకోవాలని బీజేపి నాయకులు విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఆసుపత్రి సిబంది మాట్లా డుతూ, రోగులకు తాగునీ టి కొరత లేకుండా వెంటనే చర్యలు తీసుకుంటామని, వాటర్ ప్లాంట్‌ను త్వరిత గతిన మరమ్మతు చేయిం చి, అది మరమ్మతుకు అనుకూలంగా లేకపోతే కొత్త ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్య క్రమంలో బిజెపి నాయకు లు మహేష్ సాగర్, కుర్వ లింగం లింగం, శ్రీకాంత్ రాజా గౌడ్, బ్యాటరీ రాజు మంజునాథ్ నవీన్, రమేష్, ఆంజనేయులు, భీమేష్, పాపిరెడ్డి, గోవిందు, కనకరాజు, పాల్గొన్నారు.c

## బ్యాంకుల వద్ద అప్రమత్తం గా ఉండాలి: ఎస్సై నవీద్



నారాయణపేట జూలై 31: ఖాతాదారులు నగదు లావాదేవీల సమయంలో బ్యాంకుల వద్ద అప్రమత్తం గా ఉండాలని కృష్ణ ఎస్సై ఏం ఏ నవీద్ సూచించా రు.ప్రజల భద్రతే లక్ష్యంగా కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్‌బీఐ బ్యాంకును కృష్ణ ఎస్సై ఎస్.ఎం. నవీద్ శుక్రవారం పరిశీలించారు. బ్యాంకులో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సెక్యూరిటీ విధులు, నగదు లావాదేవీల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి బ్యాంకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు నగదు లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే సైబర్ మోసాలు, నగదు దొంగతనాలు, మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ అవగాహన పోస్టర్లను బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఎస్.ఎం. నవీద్ మాట్లాడుతూ బ్యాంకులకు వచ్చే ప్రజలు తమ ఖాతాలకు సంబంధించిన ఓటీపీలు, ఏటీఎం పిన్ నంబర్లు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అపరిచితుల సహాయం తీసుకుని నగదు డ్రా చేయడం, డిపాజిట్ చేయడం, ఏటీఎం వినియోగించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు.అధిక మొత్తంలో నగదు తీసుకెళ్లే సమయంలో సాధ్యమైనంత వరకు ఒంటరిగా వెళ్లకుండా కుటుంబ సభ్యులు లేదా నమ్మకమైన వ్యక్తిని వెంట తీసుకెళ్లాలని సూచించారు. బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, అనుమానాస్పద వస్తువులు కనిపించిన వెంటనే బ్యాంకు సిబ్బంది లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.బ్యాంకు అధికారులు సీసీ కెమెరాలు ఎప్పటికప్పుడు పనిచేసేలా చూడడంతో పాటు, భద్రతా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే చోరీలు, మోసాలు, సైబర్ నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్సై పేర్కొన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుడు గౌరగాళ్ల కృష్ణ కు ఘన సన్మానం



నారాయణపేట జూలై 31:నారాయణపేట జిల్లా కోస్గి మండలం బాలాభద్రాయప ల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, సామాజిక కార్యకర్త గౌర గాళ్ల కృష్ణను తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా అధ్య క్షులు గవినోళ్ల శ్రీనివాస్ శుక్ర వారం ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా గవి నోళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ, తెలంగాణ సాధన కోసం ఉద్యమంలో పాల్గొ న్న ఉద్యమకారులు సమా జానికి ఆదర్శంగా నిలుస్తా రని అన్నారు. గౌరగాళ్ల కృష్ణ గతంలో చేసిన ఉద్య మ సేవలు, ప్రస్తుతం సమా జ సేవలో చూపుతున్న నిబద్ధత అభినందనీయ మని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్ర మాలు కొనసాగించాలని గౌరగాళ్ల కృష్ణకు సూచించా రు. సమాజాభివృద్ధి, యువతలో చైతన్యం, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం ప్రతి సామాజిక కార్యకర్త కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సన్మానం సందర్భంగా గౌరగాళ్ల కృష్ణ మాట్లాడుతూ, తనపై చూపిన గౌరవానికి తెలంగా ణ రక్షణ సేన పార్టీ నాయక త్వానికి, జిల్లా అధ్యక్షులు గవి నోళ్ల శ్రీనివాస్‌కు కృత జ్ఞతలు తెలిపారు.ప్రజల కోసం మరింత అంకిత భావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో పల్లెబండ నర్సింలు, చింతనోళ్ల చిన్న లాలప్ప నర్సాపూర్, విట్లపూర్నర్సిములు.కేశవులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల జీవితాలతో ఆడుకోవద్దు టి యు టి ఐ సు జిల్లా ఉపాధ్యక్షులు కె కాశీనాథ్



నారాయణపేట జూలై 31:ఆది డ్రైవర్ల జీవితాల తో చెలగాటం ఆడొద్దని నారాయణపేట జిల్లా టి ఐ టి యు సి అధ్యక్షుడు కే.కాశినాథ్ ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ సంస్థ ద్వారా ఆటోలను నడిపిస్తా మని, బస్సు టికెట్ బుక్ చేసినప్పుడే ఆటో టికెట్ కూడా బుక్ చేసుకోవచ్చని ప్రకటించడం జరిగింద న్నారు. ఇది ఆటో కార్మికుల పొట్టకొట్టే చర్య, ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి నప్పటి నుండి మహిళా ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించడం తగ్గింద న్నారు. దీంతో తీవ్రమైన ఆర్థిక భారంతో ఆటో కార్మికులు తమ జీవితాల ను వెలదీస్తున్నారన్నారు. ఆటో కార్మికులకు 12 వేల ఆర్థిక సహాయం చేస్తామని ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన అది ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిల బెట్టుకోవాలనీ డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ సంస్థతో ఎలక్ట్రికల్ వెహికల్ సంస్థ దగ్గర తీసుకునేటటు వంటి ఒప్పందం రద్దు చేసు కోవాలనీ కోరారు. ఇప్పటికే ఆటోలునడిపిస్తున్నటువంటి ఆటోడ్రైవర్లకే ఆ అవ కాశం కల్పించాలనీ. ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కింద రాష్ట్ర ప్రభు త్వం ఉపాధి చూయించా లన్నారు. ఏ సంస్థలకు కాంట్రాక్టు అప్పగించకుండా ఆటో డ్రైవర్లని భాగస్వా ములు చేసి ఉపాధి కల్పిం చాలన్నారు. రోడ్డు మీద ఆటోలు నడుపుతున్న ప్రతి ఆటో కార్మికునికి రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ వెహి కల్ ఆటో లలను మంజూ రు చేయాలనీ, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆటో కార్మికుల్ని భాగస్వా ములు చేయాలని డిమాండ్ చేశారు.

## హమాలీకి లయన్స్ క్లబ్ అండ



నారాయణపేట జూలై 31:నారాయణపేట పట్టణానికి చెందిన హమాలీ కార్మికుడు సాయిలు గత కొన్ని రోఎజు లుగా అనారోగ్యంతో బాధ పడుతూ మార్కెట్ ప్రాంతం లో ఒంటరిగా ఉంటూ న్నాడు. శుక్రవారం అతడి పరిస్థితి విషమంగా ఉండ దంతో విషయం తెలుసు కున్న లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ వెంటనే స్పందించి,స్థానికుల సహా యంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించారు.మెరుగైన వైద్యం అవసర మని వైద్యులు సూచించ దంతో,సాయిలు కుటుంబ సభ్యుల కోరిక మేరకు లయన్స్ క్లబ్ కు చెందిన అంబులెన్స్ ద్వారా ఉచితంగాహైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ సంద ర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిల వడం నిజమైన మానవత్వ మన్నారు.లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ మానవతా దృక్పథంతో సేవా కార్యక్ర మాలు కొనసాగిస్తూ ఆపద ఉన్న వారికి మా వంతు సహాయం అందిస్తామని రవికుమార్ గౌడ్ తెలిపారు.

## తెలంగాణకు మరిన్ని గ్రామీణ రహదారులు మంజూరువచేయండి

కేంద్ర మంత్రికి ఎంపీ అరుణ వినతి



నారాయణపేట జూలై 31:తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని గ్రామీణ రహదారులు ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాలమూరు ఎంపీ డి కే అరుణ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు.తెలంగాణ బిజెపి ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గోడం నగేష్ , ఈటల రాజేందర్, రఘునందన్ రావు తో కలిసి కేంద్ర గ్రామీణాభి వృద్ధి, వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ మంత్రి ని కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించి కోరారు.ఈ సందర్భంగా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని గ్రామీణ రహదా రులను మంజూరు చేయాలని, అలాగే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేద కుటుంబాలకు అధిక సంఖ్యలో గృహాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పేదల గృహ కల సాకారం కోసం కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని కోరారు.

## జిల్లేడు చౌదరిగూడెం మండలంలో అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సమావేశం

గ్రామ ల అభివృద్ధికి అందరు సమన్వయంతో పనిచేయాలి

ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్



లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్.. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడెం రైతు వేదికలో మండల స్థాయి సర్పంచులు, అధికారుల సమన్వయ సమావేశం విజయవంతంగా జరిగింది.గ్రామాభివృద్ధి పిలుపుతో : సర్పంచులు ప్రజలతో, అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు.వ్యవసాయ, విద్యుత్ శాఖల స్పందన: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులను ఆరుతడి పంటల వైపు మళ్లించాలని, సబ్సిడీలను రైతులకు వివరించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారంలో మెరుగ్గా పనిచేస్తున్న ఏఈ నరసింహులును అభినందించారు.మిషన్ భగీరథపై ఆగ్రహం: గ్రామాల్లో తాగునీటి సరఫరా సరిగ్గా లేకపోవడం మరియు నీరు కలుషితం కావడంపై అధికారుల తీరును ఎమ్మెల్యే తీవ్రంగా తప్పుపట్టారు.మండల ప్రగతి ప్రాజెక్టులు: ఎంపీడీవో భవన నిర్మాణం జరుగుతోందని, త్వరలోనే ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని, తహసిల్దార్ కార్యాలయం మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు.మొక్కలు నాటే కార్యక్రమం: సమావేశం అనంతరం రైతు వేదిక ఆవరణలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు

## ఆర్ టి సి బస్టాండ్ లో ప్రమాదకరంగా ఏర్పడిన గుంత.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) గత 3రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ మధ్యలో లోతైన గుంత ఏర్పడిందని,అది అత్యంత ప్రమాదకరం అని టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరాం సింగ్,పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల దుర్గయ్య,ఆర్ హరిబాబు,మల్లయ్య ఎ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు పోచమల్లు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో 24డీప్ ఏరియా అండర్ గ్రౌండ్ మైన్ నడిచినప్పుడు అందులో ఉన్న బొగ్గును ది బ్లేరింగ్ చేయడం వలన ఆ ప్రాంతమంతా కృంగడం వలన జరిగిందా,లేక పందికొక్కులు తోడడం వలన జరిగిందా అనే అంశంపై ఆర్టీసీ సీఎండి సివిల్ విభాగం,స్థానిక బెల్లంపల్లి రెవెన్యూ అధికారులు,సబ్ కలెక్టర్ లు పర్యోయవేక్షించాలని కోరారు.బస్టాండ్ నుండి నిత్యం మహారాష్ట్ర,హైదరాబాద్,బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు,పాలిటెక్నిక్ కళాశాలకు ఎంతోమంది నిత్యం ప్రయాణం చేస్తు ఉంటారని అలాంటి బస్టాండ్ ప్రాంతంలో భూమి కుంగిపోయి పెద్ద గుద్ధ ఏర్పడడం వలన ప్రజలు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.బెల్లంపల్లిలో తాత్కాలికంగా బస్టాండ్ ఏర్పాటు చేయడానికి సింగరేణి ఆస్తులు భవనాలు ఎన్నో ఉన్నాయని,బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే తక్షణమే స్పాట్ కు వెళ్లి పర్యవేక్షించి తగిన నిర్ణయం తీసుకొని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## పోలీసు వాహనాల వార్షిక తనిఖీ నిర్వహణ



నారాయణపేట జూలై 31:నారాయణపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీసు వాహనాలకు శుక్రవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీని ఎం టి ఓ ఆర్ఐ విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఎ ఎం వి బి గౌతమ్ నిర్వహించారు. పోలీసు శాఖకు చెందిన వివిధ రకాల వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి సాంకేతిక స్థితి, భద్రతా ప్రమాణాలు, నిర్వహణపై సమగ్రంగా తనిఖీలు చేప ట్టారు. ఈ సందర్భంగా అధికారులుమాట్లాడుతూప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతమైన పోలీసు సేవలు అందించ డంలో పోలీసు వాహనా ల పాత్ర అత్యంత కీలకమ ని తెలిపారు. అందువల్ల ప్రతి వాహనం ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో పనిచేసే స్థితిలో ఉండేలా అధికారు లు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనిసూచించారు.వాహనాల ఇంజిన్, బ్రేక్ లు, స్టీరింగ్ వ్యవస్థ, టైర్లు, బ్యాటరీ, హెడ్‌లైట్లు, ఇండికే టర్లు, సైరన్, ఎమర్జెన్సీ లైట్లు, హారన్, ఫిట్‌నెస్, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు, బీమా, రిజిస్ట్రేషన్, ఇతర వాహన సంబంధిత పత్రాలను పరిశీలించారు. లోపాలు ఉన్న వాహనాలను వెంటనే మరమ్మతులు చేసి రోడ్డుపైకి తీసుకురావాలనిసూచించారు.అదేవిధంగా వాహనాల పరిశుభ్రత, ఇంధన వినియోగం, రెగ్యులర్ సర్వీసింగ్, నిర్వహణ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ప్రభుత్వ ఆస్తులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధన లు పాటిస్తూ సురక్షితంగా వాహనాలు నడపాలని, అత్యవసర విధుల్లోనూ అప్రమత్తంగా వ్యవహరిం చాలని సూచించారు.పోలీసు వాహనాలు సాంకేతికంగా మెరుగైన స్థితిలో ఉండడం వల్ల నేర నియంత్రణ, గస్తీ, బందో బస్తు, అత్యవసర స్పందన, ప్రజలకు సేవలందించడం లో మరింత సమర్థవంతం గా పని చేయవచ్చని అధి కారులు తెలిపారు.ఈ వార్షి క తనిఖీలో సంబంధిత పోలీసు అధికారులు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం సిబ్బంది, పోలీసు డ్రైవర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట..
## ఐక్యత ఫౌండేషన్ 'స్వచ్ఛ జలధార'కు విశేష ఆదరణ

లోకల్ గైడ్ ఆమనగల్లు, జూలై 31: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే






లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేపట్టిన "స్వచ్ఛ జలధార" కార్యక్రమం ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. తాగునీటి నిల్వ ట్యాంకులను శాస్త్రీయ పద్ధతిలో శుభ్రపరుస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు ఫౌండేషన్ విశేష కృషి చేస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాగునీటి నిల్వ ట్యాంకును జర్మన్ సాంకేతికతతో కూడిన ప్రత్యేక యంత్రాల సహాయంతో పరిశుభ్రం చేశారు. ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, ఆల్గీ, వ్యర్థాలను పూర్తిగా తొలగించి తాగునీటి నాణ్యతను మెరుగుపరిచే చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "పరిశుభ్రమైన తాగునీరు ప్రతి పౌరుడి హక్కు. గ్రామాల్లోని తాగునీటి ట్యాంకులను నిరంతరం శుభ్రపరచడం ద్వారా నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించవచ్చు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుల మల్లేష్, డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామస్థులు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలను అభినందించారు. "ప్రజా కోసం... ప్రజా ఆరోగ్యం కోసం..." అనే నినాదంతో కొనసాగుతున్న 'స్వచ్ఛ జలధార' కార్యక్రమాన్ని మరిన్ని గ్రామాలకు విస్తరించాలని వారు కోరారు.

## ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించేలా
## రాజకీయ పార్టీలు సహకరించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**గణన ఫారాలు సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం**

**బూత్ స్థాయి ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులకు సహకరించాలి**



ఖమ్మం, జూలై -31లోకల్ గైడ్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు.గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతుదారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు.శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మొత్తం 1,460 పోలింగ్ కేంద్రాల్లో 677 కేంద్రాల్లో 100 శాతం గణన ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని, మరో 544 కేంద్రాల్లో 95 శాతం, 158 కేంద్రాల్లో 90 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో కూడా 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు.బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) సహకరించి ప్రతి ఓటరు సరైన వివరాలతో గణన ఫారం సమర్పించేలా చూడాలని సూచించారు. ఆగస్టు 3 గణన ఫారాల సమర్పణకు చివరి తేదీ అని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, అక్టోబర్ 8 నాటికి వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12, 2026న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి.హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంధంపల్లి గ్రామంలో
## ఘనంగా రావూరి రామచంద్రయ్య జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ కోసం ఎల్లవేళలా కష్టపడుతూ ప్రజల సమస్యను తీర్చడమే లక్ష్యం రావూరి రామచంద్రయ్య**

**ఆపదలో ఉన్న వారికి ఆపద వచ్చింది అని అడగ్గానే తన వంతు ఎప్పటికీ ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తూన రావూరి రామచంద్రయ్య**



లోకల్ గైడ్ న్యూస్ బయ్యారం మండలం జులై 31 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు సివిల్ ప్రొడక్షన్ లీగల్ సెల్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ మహబూబాబాద్ జిల్లా ప్రెసిడెంట్ రావూరి రామచంద్రయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఆయన జన్మదిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు ఎక్కువగా కురిసి పచ్చని పంట పొలాలతో రాష్ట్ర మొత్తం కళకళగా ఉండాలని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వారు చేసే వ్యాపారాలలో ఉన్నంత శిఖరాలకు ఎదగాలని 101 దేవుళ్ళ కృప ఎల్లప్పుడూ తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కొందుర్గ్ మండలంలో
## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆర్థిక సహాయం..పంపిణీ..

**కొందుర్గ్ రైతులతో ముఖాముఖిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్**



లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్.కొందుర్గు మండల కేంద్రంలోనీ స్థానిక. రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్ నినో రైతు మరియు ప్రకృతి వైపరీత్యం అనే . వ్యవసాయ కార్యక్రమాని మండల వ్యవసాయవ అధికారులు ఏర్పాటు చేశారు ఈకార్యక్రమంలో ముందుగా మండలములోని కల్యాణలక్ష్మి మరియు. షాది ముబారక్ లబ్ది దారులకు నియోజక వర్గం ఎమ్మెల్యే శంకరన్న ఒక లక్ష్య నూట పదహారు రూపాయల.ప్రభుత్వ ఆర్థిక సాయం అంద చేశారు మరి అలాగే సమావేశానికి హాజరైనా. రైతులకు. ప్రస్తుత. వాతావరణ పరిస్థితులై. అవగాహన కల్పిస్తూ.ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, మండలంలోని పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మరియు వ్యవసాయ. పరిశోధనాధల వారు వినహించు. శిక్షణ తరగతులకు రైతులు హాజరై వ్యవసాయ లాభసాటి మెళకువలు నేర్చుకోవాలని ఆయన తెలిపారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకావాలని అని.మరి అలాగే ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజలకు ఎలాంటి లోటు లేకుండా స్థానిక నాయకులు సహాయ. సహకారాలు శ్కేత్ర స్థాయిలో అందించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లో ఇంటింట సౌజన్యం కలిగి ఉండాలని ముక్య మంత్రి ప్రజా శ్రేయస్సు స్వప్నం నిజం చేయాలని అందుకు అందరూ కలిసి పనిచేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అజం అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జితేందర్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, బ్యాటరి కృష్ణారెడ్డి, రాములు గౌడ్, కేకే కృష్ణ, సర్పంచ్‌లు విక్రమ్, అంజి, రాజ్‌కుమార్, రమేష్, ప్రభాకర్, అశోక్, యాదయ్య, మల్లయ్య, రామస్వామి, మనయ్య, నర్సింలు, గాలి శ్రీను,గోపాల్, రాజేందర్ గౌడ్, జంగయ్య, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు..

## తోగుట పోలీస్ స్టేషన్‌ను
## తనిఖీ చేసిన గజ్వేల్ ఏసీపీ కె. నర్సింలు

**దర్యాప్తు వేగవంతం చేయాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచన**



తోగుట, జూలై 31(లోకల్ గైడ్): వార్షిక తనిఖీల్లో భాగంగా గజ్వేల్ ఏసీపీ కె. నర్సింలు శుక్రవారం తోగుట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ, వివిధ విభాగాలు, రికార్డులు, కేసు ప్రాపర్టీ, కేసులకు సంబంధించిన వాహనాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో గౌరవప్రదంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. సైబర్ క్రైమ్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, సీసీటీఎన్ఎస్ విభాగాల పనితీరును సమీక్షించి, సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు




చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే ఆర్థిక నేరాలు, దొంగతనాలు తదితర కేసుల దర్యాప్తును నిష్పాక్షికంగా, వేగవంతంగా పూర్తి చేయాలని తోగుట ఎస్ఐ నవీన్‌తో పాటు సిబ్బందిని ఏసీపీ ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీలో తోగుట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లతీఫ్ పాల్గొన్నారు.

## ఆర్టిసి లో బస్టాండ్ లో ప్రమాదకరంగా ఏర్పడిన గుంత.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) గత 3రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ మధ్యలో లోతైన గుంత ఏర్పడిందని,అది అత్యంత ప్రమాదకరం అని టిడిపి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరాం సింగ్,పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల దుర్గయ్య,ఆర్ హరిబాబు,మల్లయ్య ఎ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు పోచమల్లు ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో 24డీప్ ఏరియా అండర్ గ్రౌండ్ మైన్ నడిచినప్పుడు అందులో ఉన్న బొగ్గును ది బ్లేరింగ్ చేయడం వలన ఆ ప్రాంతమంతా కృంగడం వలన జరిగిందా,లేక పందికొక్కులు తోడడం వలన జరిగిందా అనే అంశంపై ఆర్టీసీ సీఎండి సివిల్ విభాగం,స్థానిక బెల్లంపల్లి రెవెన్యూ అధికారులు,సబ్ కలెక్టర్ లు పర్యోయవేక్షించాలని కోరారు.బస్టాండ్ నుండి నిత్యం మహారాష్ట్ర,హైదరాబాద్,బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు మండలాలకు,పాలిటెక్నిక్ కళాశాలకు ఎంతోమంది నిత్యం ప్రయాణం చేస్తు ఉంటారని అలాంటి బస్టాండ్ ప్రాంతంలో భూమి కుంగిపోయి పెద్ద గుద్ధ ఏర్పడడం వలన ప్రజలు ఏం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.బెల్లంపల్లిలో తాత్కాలికంగా బస్టాండ్ ఏర్పాటు చేయడానికి సింగరేణి ఆస్తులు భవనాలు ఎన్నో ఉన్నాయని,బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే తక్షణమే స్పాట్ కు వెళ్లి పర్యవేక్షించి తగిన నిర్ణయం తీసుకొని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ధర్మ పరిరక్షనే లక్ష్యంగా
## శ్రీరామ హిందూ చైతన్య పాదయాత్ర.

**విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్**



మిడ్జిల్ /జడ్చర్ల జులై 31(లోకల్ గైడ్ ):జడ్చర్ల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆగస్టు 1 ,శనివారం ఉదయం 8:30 గంటలకు రామ హిందూ చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ పాదయాత్ర వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం నుంచి శ్రీ రామపాదుకలతో పాటు అంగరంగ వైభవంగా ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగుతూ సిగ్నల్ గడ్డ, నేతాజీ చౌరస్తా మీదుగా పాత బజార్ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతుందని దేశభక్తి హిందూ సంస్కృతి పరిరక్షణ సామాజిక చైతన్య మే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని జడ్చర్ల పట్టణం ప్రజలు, యువకులు, మహిళలు ప్రతి ఒక్క హిందువు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ సమర శంఖం

**ఆగస్టు 2న తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**సామాన్య వర్కింగ్ జర్నలిస్టుల గౌరవం రక్షణే ధ్యేయంగా నూతన అడుగులు**




లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటఅశ్వారావుపేట మండలంలో వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన గౌరవాన్ని నిలబెట్టేందుకు ప్రత్యామ్నాయ వేదికగా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ( టిజేఎంయు) సిద్ధమైంది. దశాబ్దాలుగా జర్నలిజంలో పనిచేస్తున్నప్పటికీ కనీస గుర్తింపు, గౌరవం దక్కని స్థితిలో సామాన్య జర్నలిస్టులకు అండగా నిలిచేందుకు ఈ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టినట్లు స్థానిక జర్నలిస్ట్ నాయకులు వెల్లడించారు.స్వార్థ ప్రయోజనాలకే పెద్ద సంఘాలు పరిమితంగత కొంతకాలంగా జర్నలిస్టు సంఘాలు సామాన్య వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించాయని, సంఘాల పేర్లను వాడుకుంటూ కొందరు తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక, రాజకీయ లబ్ధి కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. కింద స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సామాన్య జర్నలిజం మూలాలను మరిచి నిర్బంధాలకు గురిచేస్తున్న తీరుపై మండిపడ్డారు.టీజేఎంయూ బాటలో ముందుకుఈ రకమైన దోపిడీ సంస్కృతికి, నిర్బంధాలకు స్వస్తి పలికేందుకు ఖమ్మం వేదికగా పనిచేస్తున్న టీజేఎంయు వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఇనుపనూరి ప్రభాకర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు అశ్వారావుపేట మండలంలోనూ యూనియన్‌ను బలోపేతం చేయాలని నిర్ణయించారు.ఆగస్టు 2న భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమంఈ క్రమంలోనే ఆగస్టు 2వ తేదీ (ఆదివారం) అశ్వారావుపేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట రింగ్ రోడ్డులోని పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద జిల్లా ప్రతినిధుల సమక్షంలో సభ్యత్వ నమోదు ప్రారంభం కానుంది. ?మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరూ టీజేఎంయూలో సభ్యత్వం పొందాలని, క్షేత్రస్థాయిలో వచ్చే ఎలాంటి సమస్యలనైనా ఎదుర్కొనేందుకు, వార్తల రాకపై వచ్చే నిర్బంధాలను తిప్పికొట్టేందుకు ఈ సంఘం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.త్వరలోనే నియోజకవర్గ స్థాయి మహాసభలు?సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తయిన వెంటనే అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి మహాసభను ఘనంగా నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. మండలంలోని జర్నలిస్టు సోదరులందరూ సీరియస్‌గా ఆలోచించి, తమ గౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ ప్రత్యామ్నాయ పోరాటంలో భాగస్వాములు కావాలని, ఆదివారం నాటి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

## మందమర్రి పోలీస్ స్టేషన్ తనిఖీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వార్షిక తనిఖీలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్‌లోని మందమర్రి పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి,స్టేషన్‌లోని వివిధ రకాల కీలక రికార్డులు,శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఫిర్యాదులు,కేసులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని,సీసీటీఎన్ఎస్‌లో నమోదులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు.కోర్టులతో సమన్వయంతో పనిచేసి ఎక్కువ కేసుల్లో శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా సిబ్బందితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బాధితులకు రక్షణ,భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి,బాధ్యత అని పేర్కొన్నారు.సిబ్బంది విధులను నిరంతరం పర్యవేక్షిస్తు వారు సమర్థవంతంగా పనిచేసేలా వారి నైపుణ్యాలను పెంపొందించాలని సూచించారు.క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తు ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలని అన్నారు.ఈ తనిఖీలలో మందమర్రి సిఐ పి రమేష్,ఎస్ఐ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీడీపీ పటిష్ట ప్రణాళికలను రూపొందించాలి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై31(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,2026--27 ఆర్థిక సంవత్సరానికి గ్రామ, మండల, జిల్లా పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు సమగ్రంగా పటిష్ట ప్రణాళికలను రూపొందించి నిర్ణీత గడువులోగా సమర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ ప్రణాళికల రూపకల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సర్వ శిక్షా అభియాన్, వ్యవసాయ, సంక్షేమ, వైద్యారోగ్య, విద్యుత్, గ్రామీణాభివృద్ధి (డీఆర్డీఓ), మత్స్య, అటవీ, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, విద్య, రెవెన్యూ తదితర శాఖలు తమ 2026--27 కార్యాచరణ ప్రణాళికలు, అమలులో ఉన్న పథకాలు, ప్రతిపాదిత పనులు, అందుబాటులో ఉన్న వనరులు, లబ్ధిదారుల వివరాలు, నిధుల వినియోగం తదితర సమాచారాన్ని సమగ్రంగా సిద్ధం చేసి జీపీడీపీ ప్రణాళికల్లో పొందుపరచాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు గ్రామసభలు, మండల స్థాయి సమావేశాల్లో తప్పనిసరిగా పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని, శాఖల మధ్య సమన్వయంతో గ్రామాభివృద్ధికి ఉపయోగపడే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ శేషాద్రి, డీఆర్వో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం దేవాపూర్ ఎస్ఐ గంగారాం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకంగా ఉపయోగపడతాయని దేవాపూర్ ఎస్ఐ గంగారం అన్నారు.శుక్రవారం కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో స్థానిక సర్పంచ్,వ్యాపారులు సంయుక్తంగా 4పాత సీసీ కెమెరాలను మరమ్మత్తు చేయించడంతో పాటు మరో 3నూతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నివారణ,నేరస్తుల గుర్తింపు,ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.గ్రామాలు,వ్యాపార సముదాయాలు,ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందన్నారు.ప్రజల భద్రత కోసం ముందుకొచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన స్థానిక సర్పంచ్,వ్యాపారులను ఎస్ఐ ప్రత్యేకంగా అభినందించారు.ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామం,ప్రతి వ్యాపార సంస్థ తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.పోలీసు శాఖకు ప్రజల సహకారం ఉంటే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్ఐ పేర్కొన్నారు.

# ఆల్ఫోర్స్ స్కూల్ లో ఘనంగా గోరింటాకు సంబరాలు గోరింటాకు చల్లదనంతో పాటు వేడిని తగ్గిస్తుంది ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 31 (లోకల్ గైడ్ తెలంగాణ) గోరింటాకు శరీరానికి చల్లదనంతో పాటు వేడిని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థినీలచే ప్రత్యేకంగా గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాఢ మాసంలో మహిళలంతా సామూహికంగా ప్రత్యేకంగా జరుపుకునే పండుగ అని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచే అంశమైన వేడుకని అన్నారు. డిజిటల్ యుగంలో మన పండుగలకు ప్రాధాన్యత తగ్గుతున్నప్పటికీ ఆల్ఫోర్స్ లో విద్యార్థులకు ప్రతి అంశంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీంతో విద్యార్థుల్లో అవగాహన పెరగడంతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందుతుందన్నారు. వివాహాలు, శ్రావణమాసం, బతుకమ్మ, వరలక్ష్మి వ్రతం వంటి వేడుకలతో పాటు ప్రతి శుభకార్యాలలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. మహిళల చేతులకు మన కుటుంబ బంధాలను మరింత దృఢ పరుస్తాయని, గోరింటాకు వేడుకలను ప్రతి ఏటా నిర్వహించి మన వారసత్వ భావితరాలకు అందించే గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీలతో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ -- సంకల్ప్ అభియాన్.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): దేశవ్యాప్తంగా ఆగస్టు రెండవ తేదీన నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని 10,000కు పైగా కేంద్రాల్లో యువతతో ప్రధానమంత్రి వర్చువల్ సంభాషణ చేయనున్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు ఉ క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ తెలంగాణ, 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారతదేశం లక్ష్యంగా 2026 ఆగస్టు 2న రాష్ట్రవ్యాప్తంగా "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ -- సంకల్ప్ అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, రంగారెడ్డి జిల్లాలోని సివిఆర్ టెక్నికల్ క్యాంపస్, సిద్దిపేటలోని తెలంగాణ విశ్వవిద్యాలయం, వరంగల్‌లోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రధాన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అదనంగా మరో ఐదు జిల్లాల్లో జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించి యువత విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సంస్థలు కలిసి "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయనున్నారు. ఈ కార్యక్రమం కేంద్ర యువజన వ్యవహారాలు ఉ క్రీడల మంత్రిత్వ శాఖ చేపట్టిన దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా యువతతో వర్చువల్‌గా సంభాషించి, 10,000కు పైగా కేంద్రాల్లో ఒక కోటి మందికి పైగా యువతతో "నషా ముక్త యువ ప్రతిజ్ఞ" చేయించనున్నారు.తెలంగాణలో నిర్వహించే కార్యక్రమాల్లో సామూహిక ప్రతిజ్ఞ, అవగాహన ర్యాలీలు, యువజన సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతలో అవగాహన కల్పించడంతో పాటు, వారిని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన, విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు, ఎన్ ఎస్ ఎస్ , ఎన్ సి సి, యువజన సంఘాలు, ప్రభుత్వ శాఖలు, ఆధ్యాత్మిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో తెలంగాణ వ్యాప్తంగా విస్తృత స్థాయిలో సమన్వయం చేయనున్నారు. ఈ సందర్భంగా మై భారత్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ శ్రీ చి. "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కేవలం ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి యువతను భాగస్వామ్యం చేసే జాతీయ ఉద్యమం అని వెల్లడించారు. ఆగస్టు 2న నిర్వహించే ఈ కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతి యువకుడు, విద్యాసంస్థ, ప్రభుత్వ శాఖ, సామాజిక సంస్థ చురుకుగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరారు. సమిష్టి కృషి, యువశక్తి భాగస్వామ్యంతో వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనకు మనమందరం కలిసి ముందుకు సాగుదామని పేర్కొన్నారు.

# సీపీఎస్ రద్దు చేయాలి... ఓపీ ఎస్ అమలు చేయాలి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి

నారాయణపేట జూలై 31: ప్రభుత్వం వెంటనే సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం నర్వ మండల పాఠ శాలల్లో ముమ్మరంగా సాగిన ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు నిర్వహించారు.ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 31 లోపు సమస్యలు పరి ష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.నారాయణపేటజిల్లా లో పి.ఆర్.టి. యు.టి.ఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్ర మం ముమ్మరంగా సాగు తోందన్నారు.రాష్ట్ర ఉపా ధ్యాయుల అతి ప్రధాన సమస్య అయిన కాంట్రి బ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల సామాజిక భద్రతతో ముడిపడి ఉన్న ఈ అంశం పై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకో వాలన్నారు. దీనితో పాటు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 6 డియర్నెస్ అలవె న్స్ లను వెంటనే విడుదల చేయాలని, కొత్త పీఆర్సీ ని కాలయాపన చేయకుండా అమలు చేయాలని కోరా రు. రాబోయే ఆగస్టు 31 లోపు ఈ ప్రధాన డిమాండ్ల ను పరిష్కరించని పక్షంలో, జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యా యులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచర ణను ప్రకటిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి,నర్వ మండల అధ్యక్షుడు సూరం వెంకటే ష్, ప్రధాన కార్యదర్శి జి. హరీష్, గౌరవ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు మల్లేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి,సద న్ రావ్, వెంకటేశ్వర్లు, నర్వ మండల ఎంఈఓ జి.రామ్ రెడ్డి గారు,పెద్ద కడుమూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు భాగ్యలక్ష్మి, నర్వ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యురాలు సుచిత, పాతర్చేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య , కేజీబీవీ ఎస్.ఓ శిరీష, జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఉస్మాన్ గారు, మధుసూదన్, నరేష్,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: పోలీసు, రెవిన్యూ అధికారులు



నారాయణపేట జూలై 31:ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం సంద ర్భంగా నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాల ను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినో త్సవం నిర్వహించి చట్టాల పై అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయా లని అన్నారు. కుల నిర్మూ లనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుట కు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వ యంతో పౌరహక్కుల రక్ష ణ దినోత్సవం నిర్వహించ డం జరుగుతుంది అని అన్నారు. అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగా హన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భావివారాల మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుంది న్నారు.కులం పేరుతో ఎవరి నైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరా నితనం నేరమన్నారు. కుల మతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజల మొదలగు వారు పాల్గొన్నారు.

# పదవీ విరమణ ముగింపు కాదు... కొత్త ప్రారంభం జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట జూలై 31:అంకితభావంతో విధులు నిర్వర్తించడం గొప్ప విషయ మని, అదే ఒక నిజమైన ప్రభుత్వ ఉద్యోగి లక్షణమ ని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.శుక్రవారం నారా యణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కోస్గి తహసీల్దార్ బక్క శ్రీనివాస్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎ. తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన తహసీల్దార్ శ్రీనివాస్ దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ శాఖలో దాదాపు 39 సంవత్సరాలపాటు నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న శ్రీనివాస్‌ను సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.తాను జిల్లాకు వచ్చి మూడు నెలలు మాత్రమే అయినప్పటికీ, ఈ మూడు నెలల్లో జరిగిన ప్రతి సమీక్ష సమావేశానికి శ్రీనివాస్ తప్పకుండా హాజరుకా వాలని సూచించానని, ఏ విషయాన్ని అయినా పూర్తిగా అర్థం చేసుకుని, ఎంతో స్పష్టంగా వివరించే వారని, ఆయన వివరించిన తర్వాత ఆతర తహసీల్దార్లకు కూడా పని పూర్తి గతి, చేయాల్సిన పనులు, రిపోర్టింగ్ అంశాలు సులభంగా అర్థమయ్యేవని పేర్కొన్నారు. అదే శ్రీనివాస్ ప్రత్యేకత అని ఆమె కొని యాడారు.పదవీ విరమణ కార్యక్రమం జరుగుతున్న సమయంలో కూడా తన పక్కన కూర్చొని భూసేక రణ పనుల పురోగతిపై వివరాలు అందించారని కలెక్టర్ తెలిపారు. "నిన్న ఇంత పూర్తయింది, ఈ రోజు ఇంత పూర్తయింది, ఈ తేదీకి పూర్తి అవుతుంది" అంటూ ఎంతో బాధ్యతతో వివరించారని, పదవీ విరమణ పొందుతున్న రోజున కూడా తన బాధ్యతను మరవకుండా చివరి క్షణం వరకు పనిపట్ల అదే శ్రద్ధ, అంకితభావం ప్రదర్శించడం నిజంగా అభినందనీయమని అన్నారు.కోస్గి వంటి కీలక మండలంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియో జకవర్గ పరిధిలో, మున్సిపాలిటీతో అనుసంధానమైన ప్రాంతంలో వరుసగా మూడు సంవత్సరాల పాటు ఎలాంటి ప్రతికూల వ్యాఖ్య లు లేకుండా, అందరి ప్రశంసలు అందుకుంటూ సేవలందించడం చిన్న విషయం కాదన్నారు. ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సహోద్యోగు లు, స్నేహితులు, కుటుంబ సభ్యులు ఇంత పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై శ్రీనివాస్‌ను అభినం దించడం ఆయన వ్యక్తి త్వానికి, సేవలకు నిదర్శ నమని పేర్కొన్నారు.పదవీ విరమణ అనేది జీవితంలో ఒక ముగింపు కాదని, అది ఒక కొత్త ప్రారంభమని కలెక్టర్ అన్నారు. ఇకపై కుటుంబ సభ్యులు, పిల్లలు, మనవ లు, మనవరాళ్లతో కలిసి ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా జీవితాన్ని గడపాలని ఆమె ఆకాం క్షించారు.అలాగే శ్రీనివాస్ అనుభవం జిల్లాకు ఇంకా ఎంతో అవసరమని, ముఖ్యంగా యువ అధికా రులకు, తహసీల్దార్లకు ఆయన మార్గదర్శకత్వం భవిష్యత్తులో కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పదవీ విరమణ తో ఆయన సేవలు ముగిశా యని తాను భావించడం లేదని, అవసరమైనప్పుడు ఆయన అనుభవం, సల హాలు జిల్లా యంత్రాంగానికి ఎప్పటికీ దిక్సూచిగా ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు హృదయపూర్వక అభినం దనలు తెలియజేస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యం తో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నారాయ ణపేట, వికారాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు శ్రీను, వెంకటేశ్వర్లు, డీఆర్ఓ రాజేశ్వరి, ఎస్టీసీ రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, డిప్యూటీ కలెక్టర్ ఫణికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో శ్రీధర్, జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు, కోస్గి తహసీల్దార్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావుపై చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారు .....బీఆర్ఎస్ నాయకుడు నారం రాజశేఖర్




లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట పినపాక మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావుపై జరుగుతున్న వ్యక్తిగత ఆరోపణలు, రాజకీయ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు నారం రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు. జిల్లాలో రేగా కాంతారావు గారికి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే అధికార పార్టీ నాయకులు ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆయన మండిపడ్డారు. ?శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు. ఒక గిరిజన బిడ్డగా, ఉపాధ్యాయుడి స్థాయి నుంచి ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎదిగిన రేగా కాంతారావు రాజకీయ ప్రస్థానాన్ని చూసి జీర్ణించుకోలేక కొందరు అధికార పార్టీ నాయకులు వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని విమర్శించారు. కేవలం ఒక ఫిర్యాదు నమోదైనంత మాత్రాన ఎవరూ దోషులు కాదని, చట్టం మరియు న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. ఈ అసత్య ఆరోపణలను, తప్పుడు ప్రచారాలను చట్టపరంగానే తిప్పికొడతామని ధీమా వ్యక్తం చేశారు.ప్రజల మధ్యే రేగా అగ్నిగత ఎన్నికల్లో ఓడిపోయినా కుంగిపోకుండా, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ గిరిజనులు, రైతులు, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ పోరాడుతున్న ఏకైక నాయకుడు రేగా అని కొనియాడారు. రేగా కాంతారావు ప్రతి ఆడబిడ్డను తన సొంత సోదరిగా భావిస్తారని, మహిళల గౌరవాన్ని కాపాడటం ఆయన నైజమని పేర్కొన్నారు. విచారణ పూర్తి కాకముందే మహిళ పేరును అడ్డం పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు సమ్మరని హెచ్చ రికలు. రేగా కాంతారావును ఎంత అణగదొక్కాలని చూస్తే, ప్రజల ఆశీర్వాదంతో అంతకంటే బలంగా ముందుకు వస్తారన్నారు. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడిని తప్పుడు ప్రచారాలతో దెబ్బతీయడం ఎవరి వల్ల కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ప్రజా కోర్టులోనే నిజాలు గెలుస్తాయని, నారం రాజశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ? ఈ అసత్య ప్రచారాల వెనుక ఉన్న కుట్రదారులు ఎవరైనా త్వరలోనే ప్రజల ముందుకు వస్తుందని, ప్రజలే అంతిమ న్యాయనిర్ణేతలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# న్యాయ మౌలిక వసతులపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై31(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లాలో న్యాయ మౌలిక వసతుల అభివృద్ధి, ఈ-కోర్టుల విస్తరణ, కోర్టు భవనాల నిర్మాణం, డిజిటల్ న్యాయ సేవల పురోగతిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. జిల్లాకు కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం, పూర్తయిన ప్రాజెక్టులు, అమలులో ఉన్న పనులు, ఈ-కోర్టుల అభివృద్ధి చర్యలపై స్పష్టమైన వివరాలను కోరారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జిల్లా, సబ్‌ఆర్డినేట్ కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి పై రాష్ట్రాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కేంద్రం 1993-94 నుంచి ప్రత్యేక కేంద్ర ప్రాయోజిత పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణకు గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో రూ.11.16 కోట్ల నిధులు విడుదల చేసి వినియోగించినట్లు కేంద్రం వెల్లడించింది. 2024-25లో రూ.1.96 కోట్లు, 2025-26లో రూ.9.20 కోట్లు విడుదల కాగా, 2026-27 సంవత్సరానికి రూ.15.79 కోట్ల మదర్ శాంక్షన్ మంజూరు చేసినట్లు తెలిపింది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయ సేవలు అందుబాటులోకి రావాలంటే ఆధునిక సాంకేతికత తో పాటు మెరుగైన మౌలిక వసతులు అవసరమని అన్నారు.ఈ-కోర్టుల ఫేజ్-3 కింద జిల్లాకు నిధులు మంజూరు చేసి డిజిటల్ సేవలను విస్తరించడం, ఈ-సేవా కేంద్రాల ఏర్పాటు, వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయాలు కల్పించడం వల్ల న్యాయ సేవలు మరింత ప్రజలకు చేరువవుతాయని చెప్పారు. జిల్లాలో కోర్టుల ఆధునీకరణ, సాంకేతిక సదుపాయాల విస్తరణతో పాటు భవిష్యత్తులో అవసరమైన చోట కొత్త న్యాయ మౌలిక వసతుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం ప్రమాదాలను నివారణే లక్ష్యమని ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు స్పష్టం

**సిద్దిపేట డ్రంక్ అండ్ డ్రైవ్ లో 66 కేసులు.. రూ.4.99 లక్షల జరిమానా.. ఒకరికి 9 రోజుల జైలు**




సిద్దిపేట, జూలై 31(లోకల్ గైడ్): సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 35 మంది, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 31 మందిపై కేసులు నమోదు చేశారు. మొత్తం 66 కేసుల్లో రూ.4,99,500 జరిమానా విధించగా, ఒకరికి 9 రోజుల జైలు శిక్ష పడింది.సిద్దిపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చెట్టుకింది ముత్యం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 35 మందిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపర్చగా, 34 మందికి కలిపి రూ.3,55,000 జరిమానా విధించారు. ఘనపూర్ గ్రామానికి చెందిన గంగాని రాజు అలియాస్ రాజిరెడ్డికి 9 రోజుల జైలు శిక్ష విధించారు.అదేవిధంగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 31 మందికి కలిపి రూ.1,44,500 జరిమానా విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ చెట్టుకింది ముత్యం రాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కోర్టు ద్వారా భారీ జరిమానాలు, అవసరమైతే జైలు శిక్షలు కూడా విధించబడతాయని పేర్కొన్నారు.అలాగే, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ఒక్కొక్కరికి రూ.5,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు.

# పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో మండల తహసీల్దార్ దిలీప్ కుమార్,మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ లతో కలిసి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ప్రతిరోజు చెత్త సేకరణ,అంతర్గత రహదారులు,మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు.గ్రామీణ సర్వరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలోని పాత కొమ్ముగూడెం గ్రామంలోని చెరువును మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ తో కలిసి పరిశీలించారు.చెరువు పరిస్థితి,నీటి నిల్వలు తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,సిబ్బంది హాజరు,పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.లబ్ధిదారులు తమ ఇండ్లను నిర్ణీత వ్యవధిలో త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని,నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.మండల కేంద్రంలోని 30పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు,సిబ్బంది హాజరు,పారిశుద్ధ్య నిర్వహణ,ఓపీ,ల్యాబ్,మందుల నిల్వలు,పరికరాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు.

# సుడా ఇంచార్జీ వైస్ చైర్మన్‌గా టీ. మల్లికార్జున్ బాధ్యతల స్వీకరణ

**మున్సిపల్ కమిషనర్‌గా కొనసాగుతూ అదనపు బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున్**



సిద్దిపేట, జూలై 31(లోకల్ గైడ్): సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) ఇంచార్జీ వైస్ చైర్మన్‌గా టీ. మల్లికార్జున్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తుండగా, అదనంగా సుడా ఇంచార్జీ వైస్ చైర్మన్ బాధ్యతలను కూడా చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అంజనేయులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) ప్రేరణ పాండా, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రవీణ్‌తో పాటు సుడా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.నూతన బాధ్యతలు స్వీకరించిన టీ. మల్లికార్జున్‌కు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేస్తూ, సిద్దిపేట నగర అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## ఇరిగేషన్ శాఖలో రిజర్వేషన్లు, ప్రమోషన్లు నిబంధనల ప్రకారమే అమలు చేయాలి: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

బ్యాక్‌లాగ్ ఖాళీలపై 10 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఈఎన్‌సీ అధికారులకు ఆదేశం



హైదరాబాద్, జూలై 31(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ కార్యాలయంలో బ్యాక్‌లాగ్ ఖాళీలు, రోస్టర్ (రోల్ ఆఫ్ రిజర్వేషన్) అమలుపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, రిజర్వేషన్లు, ప్రమోషన్ల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన జరిగినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమ్యూనిటీల వారీగా ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లు, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీని రోస్టర్ విధానం ప్రకారం పారదర్శకంగా అమలు చేయాలని ఈఎన్‌సీ అధికారులను ఆదేశించారు.ఇరిగేషన్ శాఖలో ఇప్పటికే జరిగిన అన్యాయాలపై 10 రోజుల్లో పరిష్కారం చూపించి, పూర్తి నివేదికను ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు సమర్పించాలని సూచించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి లైజన్ అధికారిని వెంటనే నియమించాలని ఆదేశించారు. సీనియారిటీ, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించాలని, నిధుల వినియోగంలో అక్రమాలు జరిగినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలపై నేరుగా ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సంప్రదించాలని, వారికి న్యాయం జరిగేలా కమిషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.సమావేశం అనంతరం ఈఎన్‌సీ అడ్మిన్ టి. శ్రీనివాస్‌తో పాటు అధికారులు బక్కి వెంకటయ్యను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఈఎన్‌సీ అడ్మిన్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ రమేష్ బాబు, డిప్యూటీ ఈఎన్‌సీ చంద్రరావు, కమిషన్ డిప్యూటీ డైరెక్టర్, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సదాశివాపేట్ లో దుర్గా మాతకు బోనాల సంబరాలు ఊరేగింపు ఉత్సవాలు

మున్నూరు కాపు సంఘం బోనాల మహోత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు



( సదాశివపేట టౌన్ రిపోర్టర్ లోకల్ గైడ్ తెలంగాణ సదాశివపేట పట్టణంలోని శుక్రవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించిన బోనాల మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పోతురాజుల ఆట పాటలు, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతి ఇంటినుండి రెండు బోనాల చొప్పున 80 కుటుంబాలు అమ్మవారికి దాదాపుగా 100 కు పైచిలుకు బోనాలకు దుర్గమాతాకు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరై ప్రత్యేక బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు పులిమామిడి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ ఐకమత్యంతో తొలిసారిగా బోనాల మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సిద్దాపురం సత్యనారాయణ, గంట శివన్న, ప్రధాన కార్యదర్శి వెంకట్, కాసాల రాము, చీలం సురేష్, సుభాష్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, వేణు, నాగరాజు, చెప్యాలా అనిల్, అలుగోల సతీష్, గోపాల్, గంట శ్రీనివాస్, శేఖర్, వెంకట్ తో పాటు సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది: హరీశ్ రావు

సిద్దిపేటలో సీపీఎస్ ఉద్యోగుల జనచైతన్య యాత్రకు సంఘీభావం -- సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి విమర్శలు



సిద్దిపేట, జూలై 31( లోకల్ గైడ్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో సీపీఎస్ ఉద్యోగులు నిర్వహించిన 'జనచైతన్య యాత్ర' నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు హాజరై సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఓపీఎస్, పీఆర్సీ, పెండింగ్ డీఏలు, ఈహెచ్‌ఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 32 నెలలు గడిచినా వాటిలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. సీపీఎస్ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అవసరమైతే అసెంబ్లీని స్తంభింపజేసైనా ఉద్యోగుల హక్కుల కోసం పోరాడతామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం ప్రశ్నించే వారిపై ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్ విచారణల పేరుతో ఒత్తిడి తీసుకువస్తోందని ఆరోపించిన ఆయన, ఉద్యోగులు భయపడాల్సిన అవసరం లేదని, బీఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఆ వ్యాఖ్యలు విద్యార్థులను, ఉపాధ్యాయులను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. ఆ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యాశాఖలో స్కూల్ గ్రాంట్లు, చాక్‌పీసులు, యూనిఫాంలు, స్కావెంజర్ల వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, డీఎస్సీ నియామకాలు తదితర అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు, పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఈహెచ్‌ఎస్ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పూర్తి మద్దతు కొనసాగుతుందని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు..! నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

రక్త దానం చేసిన ప్రముఖ జర్నలిస్ట్ అవుట మధు



నేలకొండపల్లి, (జూలై 28): లోకల్ గైడ్:రక్తదానం.. ప్రాణరక్షణకు మహాదానం అనే సందేశాన్ని చాటుతూ నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం సేవాభావానికి ప్రతీకగా నిలిచింది.ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మంగళ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఖమ్మం జిల్లా డీసీహెచ్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తమే ప్రాణాధారమని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు.శిబిరంలో చెన్నారం గ్రామానికి చెందిన విద్యావంతుడు జర్నలిస్ట్ అవుట మధు రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మన రక్తం మరొకరి గుండెల్లో ఆశను నింపుతుంది. మన చిన్న సేవ ఒక కుటుంబంలో పెద్ద సంతోషాన్ని తీసుకొస్తుంది. రక్తదానం చేసిన ప్రతిఒక్కరు ఒక ప్రాణాన్ని కాపాడిన ప్రాణదాతే. యువత ముందుకొచ్చి నిరంతరం రక్తదానం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, డాక్టర్ రాజేష్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాదాసు ఆదాం, సీవీఆర్ పాలేరు రిపోర్టర్ దుడ్డెల సంజయ్ తదితరులు పాల్గొని రక్తదాతలను అభినందించారు.రక్తం ఇస్తే తగ్గేది కాదు పెరిగేది మానవత్వం. రక్తదానం చేస్తే నిలిచేది పేరు కాదు నిలిచేది ఒక ప్రాణం అంటూ వైద్యులు, నిర్వాహకులు ప్రజలకు అవగాహన కల్పించారు.

## పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులను ఘనంగా సత్కరించిన సీపీ




హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూలై31(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సుధీర్ఘ కాలం విధులు నిర్వహించి పదవి విరమణ చేస్తున్న పోలీసు అధికారులు ఎస్. ఐలు అలీం హుస్సేన్, సీతారాములు, ఏఆర్ ఏ ఎస్. ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్ నర్సింగం లను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపిఎస్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులు వారి కుటుంబ సభ్యులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ పోలీస్ అధికారులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం నిలిచే పోలీస్ అధికారుల తమ వంతు పూర్తి సహకారాన్ని అందించిన కుటుంబ సభ్యులకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రస్తుత రోజుల్లో పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడంతో నేడు ప్రశాంతమైన వాతావరణంలో విధులు నిర్వహించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని. పదవి విరమణ చేసిన అధికారులు తప్పనిసరిగా ఏదో ఒక వ్యాపాకాన్ని ఎంచుకోవాలని, ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని వెచ్చిస్తూ, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆరోగ్యంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఆర్ఐ సతీష్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు."

## ర్యాగింగ్, మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి: న్యాయసేవాధికార సంస్థ

సిద్దిపేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం




సిద్దిపేట, జూలై 31(లోకల్ గైడ్): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీ జి. సుదర్శన్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో "ర్యాగింగ్ నివారణ (ాతీవజవత్అశీఅ శీట =ుస్ర్రఅస్త్ర వీవఖుఎవ)" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం. రవికుమార్ పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ర్యాగింగ్ అనేది చట్టరీత్యా నేరమని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ ర్యాగింగ్‌కు పాల్పడకూడదని సూచించారు. అలాగే మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఆడపిల్లలు సమాజంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రేమ పేరుతో ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యం లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి హిమబిందుతో పాటు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతికి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రగాఢ సంతాపం



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూలై31(లోకల్ గైడ్ న్యూస్):నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు పెద్ది సుదర్శన్ రెడ్డి మరణవార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని పరకాల మాజీ ఎమ్మెల్యే



చల్లా ధర్మారెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొని, తెలంగాణ ఆకాంక్షల సాధన కోసం ఉద్యమకారుడిగా, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన ప్రజానాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిరస్మరణీయులని అన్నారు.ఆయన మరణం తెలంగాణ సమాజానికి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

......కాంగ్రెస్ పార్టీ అశ్వారావుపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు నండ్రు రమేష్ బాబు పిలుపు




లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఓటర్ల సవరణ, పరిశీలన ఎస్ఐఆర్ ప్రక్రియను పట్టణ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అశ్వారావుపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నండ్రు రమేష్ బాబు పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు. ?అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఈ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు నమోదై ఉందో లేదో సరిచూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ?పేర్ల నమోదు సరిచూసుకోవడం, 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లు తమ పేరును నమోదు చేసుకోవడానికి, పాత ఓటర్లు తమ సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించుకోవడానికి ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ?బీఎల్వో అధికారులు ఇంటింటికీ వచ్చే సమయంలో ఓటర్లు తమ వివరాలు సక్రమంగా అందించి, అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. చిరునామా మార్పులు, పేర్ల తప్పులు, ఫోటో మార్పులు లేదా బదిలీలు ఉన్నవారు సరైన ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి, తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని, ఓటు మన హక్కు మన భవిష్యత్తును నిర్ణయించే సాధనమని, అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటరు జాబితా నుంచి విస్మరణకు గురికాకూడదని, అశ్వారావుపేట పట్టణ పౌరులందరూ బాధ్యతగా ఈ ప్రక్రియను ఉపయోగించుకొని, తమ ఓటును పదిలపరుచుకోవాలని నండ్రు రమేష్ బాబు, మున్సిపాలిటీ ప్రజలకు సూచించారు. ?మరిన్ని వివరాలకు సమీపంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లను గానీ, లేదా స్థానిక మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాలను గానీ సంప్రదించి సమగ్ర ఓటర్ జాబితాలో పేర్లను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆగస్టు 1,2 తేదీలలో బి ఎల్ఓ స్థాయిలో నిర్వహించే సమావేశానికి బిఎల్ఎలు తప్పనిసరిగా హాజరయ్యారా చూడాలి

జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి ,చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ రోడ్ . ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా, ఓటరు జాబితాలో చనిపోయిన, శాశ్వతంగా చిరునామా మారిన , అబ్సెంటు ఓటర్ల విషయంలో ఆగస్టు 1,



2 తేదీలలో బిఎల్ ఓ స్థాయిలో నిర్వహించే సమావేశానికి బి ఎల్ ఏ లు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కోరారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణపై ఆగస్టు 1న ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణకు ఆగస్టు 1న ప్రతిపాదనలను పంపడం జరుగుతుందని, ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు . సర్ సందర్భంగా ఓటర్ల నుండి సేకరించిన ఎన్యూమరేషన్ ఫామ్స్ లో తప్పులు, అలాగే చనిపోయిన, శాశ్వతంగా చిరునామా మారిన, వివిధ కారణాలవల్ల ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్ల విషయంలో బిఎల్ఓ స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి జాబితా తయారు చేసేందుకు గాను, ఈనెల ఒకటి రెండు తేదీలలో బి ఎల్ వో స్థాయిలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి బిఎల్ఎలు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ కోరారు. మరోసారి ఎన్యూమరే షన్ ఫారాలను తనిఖీ చేసి ఎక్కడైనా తప్పులు దొర్లినట్లయితే గుర్తించి బిఎల్ఎల దృష్టి తీసుకువచ్చి ముసాయిదా జాబితా ప్రచురించే కన్నా ముందే వాటిని సరిచేసుకునే విధంగా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పై జిల్లా కలెక్టర్ వివరాలు తెలియజేస్తూ, జిల్లాలో మొత్తం 1812 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 30 పోలింగ్ కేంద్రాలు లోకేషన్ మార్పుకు ప్రతిపాదనలు వచ్చాయని, అదే విధంగా 8 పోలింగ్ కేంద్రాల పేరు మార్పు, 42 కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. వీటన్నింటిపై ఆగస్టు 1న ఎన్నికల సంఘానికి ప్రతిపాదించనున్నట్లు ఆయన వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఏవైనా మార్పు చేర్పులు ఉన్నట్లయితే రాజకీయ పార్టీల ప్రతినిధులు వెంటనే తెలియజేయాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితా ఆగస్టు 10 న ప్రచురించిన తర్వాత నెలరోజుల పాటు ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.అంతకుముందు రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 3 వరకు ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి అవుతుందని, ఆగస్టు 10 ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెండు కిలోమీటర్ల లోపు, 1200 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ,ఇందులో భాగంగానే కొత్త పోలింగ్ కేంద్రాలు, పేరు మార్పు, ఒక చోటు నుండి మరో చోటుకు తరలించిన పోలింగ్ కేంద్రాల జాబితాను సిద్ధం చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల ముందు ఉంచినట్లు వెల్లడించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చనిపోయిన, చిరునామా మారిన ఓటర్ల కు మరోసారి నోటీసులు జారీ చేసి బిఎల్ ఓ ల ద్వారా బిఎల్ఏ సమక్షంలో జాబితా అనంతరం చనిపోయిన, గైర్హాజరు ఓటర్ల పేర్లు తొలగించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ డబుల్ ఓటర్ల తొలగింపు, ఆన్లైన్ లో ఎన్యూమరేషన్ ఫామ్స్ సమర్పించి ఏదైనా సాంకేతిక సమస్య వల్ల తప్పులు దొర్లినట్లయితే వాటిని సవరించుకునే అవకాశం కల్పించాలని, ఆబ్సెంట్ ఓటర్లను వెంటనే జాబితా నుండి తొలగించకుండా నోటీసులు జారీచేసి మరోసారి అవకాశం కల్పించి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి ముంతాజ్ అలీ, బిజెపి పార్టీ తరఫున లింగస్వామి, బి ఆర్ ఎస్ నుండి పిచ్చయ్య, సిపిఐఎం నుండి నర్సిరెడ్డి, టిడిపి నుండి తేలు అన్న రవి, ఏ ఏపీ నుండి ఎస్ కే ఆర్ అన్సారీ, ఎన్సీపీ నుండి రఫీక్ ,ఏఐఎంఐఎం నుండి ఖాజా గౌస్ మొయినుద్దీన్ ,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి డీటీలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## త్వరలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీలి

హైదరాబాద్ జులై 31, ( లోకల్ గైడ్ ): రాష్ట్రంలో పౌర సేవలను మరింత వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. తెలంగాణ వ్యాప్తంగా 'ఫ్యామిలీ సర్టిఫికెట్' జారీ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, వివిధ రకాల ప్రభుత్వ సేవలు పొందేందుకు ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ ఫ్యామిలీ సర్టిఫికెట్‌ను సులభంగా పొందేలా ఏర్పాట్లు చేసినట్లు అయన తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయాల సమీపంలోని మీసేవా కేంద్రాల ద్వారా పౌరులు ఈ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

### కుటుంబ వివరాలతో సర్టిఫికెట్..

ఈ సర్టిఫికెట్‌లో కుటుంబంలోని సభ్యుల వివరాలు, వారి సంబంధాలు స్పష్టంగా నమోదు చేయబడతాయన్నారు. అధికారిక కుటుంబ సమాచారంతో కూడిన ఈ ఫ్యామిలీ సర్టిఫికెట్ ప్రభుత్వ పరమైన అన్ని రకాల అవసరాలకు, వివిధ శాఖల్లో చెల్లుబాటు అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు."

## కొందుర్గ్ మండల కేంద్రంలో పరిగి రోడ్ పై వెలసిన గుంతలు

వాహన దారులు కొత్త ప్రయాణికులు తీవ్ర.ఇబ్బందులు .

రాత్రి వేళ లో వర్షాలు పడుతున్న సందర్భంలో తరచూ ప్రమాదాలు..



లోకల్ గైడ్ న్యూస్ 31 కొందుర్గ్..కొందుర్గ్ మండల కేంద్రానికి కొంత దూరం లో గల తుంపల్లి గ్రామానికి వెళ్ళే రోడ్లు పరిగి మెయిన్ రోడ్డు పై నడి రోడ్డులోనే పెద్ద గుంతలు పడటం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో మరియు వర్షం పడినప్పుడు తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.ప్రజల మరియు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఆర్అండ్‌బీ మరియు స్థానిక అధికారులు తక్షణమే స్పందించి ఈ గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మతులు చేయాలని మారిబ్ అలాగేఆది పెద్ద రహదారి అక్కడ నిత్యం అనేక వేల.సంఖ్యలో వాహనాలు మరియు అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తుంటారుకాబట్టి సంబంధిత అధికారులు మరియు బాధ్యత గల ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సురక్ష ప్రయాణ మార్గాలను కల్పించాలని రోడ్ ప్రమాదాలు నివారించేందుకు రోడ్లపై వెలసిన గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు..

## ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సఫురా ఖయ్యూం ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్..ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) ఆర్. పి.రోడ్ నల్లగొండ నుండి ఉద్యోగ విరమణ పొందుతున్న సఫూరఖయ్యూమ్ గురించి ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇఫత్ తాహెరమాట్లాడుతూ మేడమ్ తన 25 సంవత్సరాలు సర్వీసులో ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దారు అని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు ఎం.జ్యోతి గారు మరియు తదితర ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఐ ఎస్ఐలను సన్మానించిన అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు.

12 గంటల్లో బాలసదనం బాలికలను కాపాడిన వైనం.




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై ,31( లోకల్ గైడ్ తెలంగాణ ) ఇటీవల సుల్తానాబాద్ పట్టణంలోని బాలసదనం నుండి ఇద్దరు బాలికలు గోడ దూకి పారిపోయిన సంఘటన అందరికీ తెలిసిందే. ఈ సంఘటనపై వెంటనే స్పందించి 12 గంటల లోపే నాలుగు బృందాలను ఏర్పాటు చేసి ఇద్దరు అదృశ్యమైన బాలికలను కాపాడినందుకుగాను సుల్తానాబాద్ సీఐ పొ న్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఆది జాంబవ అరుంధతి రాష్ట్ర నేత కోటగిరి పాపయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నేత సుద్దాల మాజీ ఎంపీటీసీ సభ్యులు సంకెనపల్లి లక్ష్మయ్య, జిల్లా అంబేద్కర్ సంఘం నేత క్యాదాశి చంద్రమౌళి అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, న్యాతరి శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు ఆరేపల్లి ఇలా రావు, పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ - ఆర్మూర్ రైల్వే లైన్ కు డి పి ఆర్ పూర్తి

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ లు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 31: ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్?కు డీపీఆర్? పూర్తయిందని....త్వరలోనే అప్రూవల్?కు పంపనున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించినట్లు ఎంపీ లు తెలిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసిన తెలంగాణ ఎంపీలతో ఆయన శుక్రవారం భేటీ అయ్యారు. తెలంగాణలో పెండింగ్?లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడం, కొత్త రైల్వే మార్గాల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాల విస్తరణ, రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన రైల్వే ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన నిధులు మంజూరు చేసి చర్యలు చేపట్టాలని ప్రతినిధి బృందం కోరింది. ఈ అంశాలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు.అలాగే నిజామాబాదు నగరంలోని పలు వంతెనల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్?పాల్ సూర్యనారాయణ కోరారు. ఎంపీ అర్వింద్?తో కలిసి ఢిల్లీలో మంత్రిని కలిశారు. ప్రతిపాదనలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని దేవీ రోడ్డు-నాందేవ్?వాడ (ఆర్?వోబీ) అదనపు వంతెన మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ రైల్వే లైన్? దాటడానికి విజయ థియేటర్, అలాగే నాందేవ్?వాడ వద్ద రెండు మార్గాలు మాత్రమే ఉన్నాయన్నారు. రద్దీ ఎక్కువగా కావడంతో ట్రాఫిక్ సమస్యలు తప్పడం లేదని, కావున నూతన ఆర్?వోబీ మంజూరు చేయాలన్నారు. అలాగే ఎల్లమ్మగుట్ట వద్ద సోనీ ఫంక్షన్ హాల్ సమీపంలో మరొక ఆర్?యూబీ అత్యంత ఆవశ్యకమన్నారు. ఇందుకోసం రూ.170 కోట్లు మంజూరుకావాలన్నారు. సమావేశంలో ఎంపీ ధర్మపురి అర్వింద్?, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ, మల్కాజ్?గిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిబద్ధతతో పని చేయాలి... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం తగదు.

మహిళా సంఘాల రుణాల మంజూరు జాప్యం పై అగ్రహం ..

పెద్దమందడి మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 31 :ప్రభుత్వం ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అధికారులు కూడా అదే నిబద్ధత తో పని చేయాలని ఎమ్మెల్యే తూడి మేఘారట?డ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దమందడి మండల రైతు వేదిక లో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యాతిథిగా పాల్గొని ప్రసంగించారు. మరో వారం రోజుల్లో రూ : 40 కోట్ల నిధులతో పెద్దమందడి నుంచి వనపర్తి వరకు రహదారి పనులు ప్రారంభమైతాయని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం సహించమన్నారు. మహిళా సంఘాల రుణాల మంజూరులో నిర్లక్ష్యం వహించిన ఏపీఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు . విద్యుత్ శాఖ ద్వారా రూ:140 కోట్ల అభివృద్ధి పనులు, మరో రూ.40 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు . ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజలకు సకాలంలో అందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులను ఉపేక్షించబో మన్నారు . ప్రతి శాఖ ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖ రైతులకు మరింత చేరువ కావాలన్నారు. వ్యవసాయ శాఖ సమీక్షలో రైతులు యూరియా బుకింగ్ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు సభలో ప్రస్తావించారు. యాప్‌లో బుక్ చేయగానే కొన్ని సెకన్లలోనే "నో స్టాక్" అని చూపించడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని , ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు . రైతులకు అవసరమైన ఎరువులు, సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లబ్ధిదారులకు మట్టి, ఇసుక సరఫరాలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోనే విద్యుత్ రంగంలో వనపర్తి మూడో స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పనిచేయాలని, లైన్‌మెన్‌లు ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామాల్లో నిరంతరాయంగా వీధిలైట్లు వెలుగు తున్నాయనీ వాటి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైతే సంబంధిత గ్రామపంచాయతీల బిల్లులను నిలిపివేసే చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి సంరక్షణకు ఉపయోగపడే ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.భూగర్భ జలాల పెంపు, వ్యవసాయానికి మేలు చేసే ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని సూచించారు. విద్యా రంగంలో సమూల మార్పులు జరుగుతున్నా యన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తిస్థాయిలో ఆధునికీకరించి, విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు.



ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రిలో మూడు నెలలకు సరిపడే మందులను ముందుగానే అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అవుతుం దన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించేది లేదని, ప్రతి సమావేశంలో శాఖల పనితీరును సమీక్షించి బాధ్యత నిర్ధారిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పెద్దమందడి--ఖిల్లా ఘనపురం మండల మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు నవనీత, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఱ జిల్లా హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి యాదయ్య, ఎంఈఓ మంజుల, ఎంపీడీవో పరిణత, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-- విజయవంతం

## సిద్దిపేట కమిషనరేట్‌లో 83 మంది చిన్నారుల రక్షణ --

# 17 మంది యజమానులపై కేసులు



సిద్దిపేట, జూలై 31(లోకల్ గైడ్): తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో జూలై నెల పొడవునా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--ఙ××--2026లో సిద్దిపేట పోలీసు కమిషనరేట్ విశేష ఫలితాలు సాధించింది. సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ డివిజన్లలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 83 మంది చిన్నారులను గుర్తించి రక్షించారు. వారిలో 76 మంది బాలురు, 7 మంది బాలికలు ఉన్నారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న 17 మంది యజమానులపై బాల కార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం కింద కేసులు నమోదు చేశారు. రక్షించబడిన చిన్నారులకు వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్ నిర్వహించి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరచి విద్య, సంరక్షణ, పునరావాస చర్యలు చేపట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 112/100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలపై నిర్లక్ష్యం వీడాలి

కారేపల్లి జూనియర్ కళాశాలలో సమస్యలపై సీపీఎం, ప్రజా సంఘాల సర్వే

ప్రహరీ గోడ, అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనం, ఖాళీ పోస్టుల భర్తీకి డిమాండ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి) : లోకల్ గైడ్, జూలై 31:కారేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు శుక్రవారం సీపీఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె. నరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే ముందుగా కళాశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం కళాశాలలో సుమారు 380 మంది విద్యార్థులు, 7 గ్రూపులు, 14 సెక్షన్లు ఉన్నప్పటికీ అందుకు తగినన్ని తరగతి గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్ వంటి కీలక విభాగాలు కూడా ఇరుకు గదుల్లోనే కొనసాగుతున్నాయని, కనీసం ఆరు అదనపు తరగతి గదులు నిర్మించి విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పించాలని కోరారు.కళాశాలకు ఇప్పటికీ ప్రహరీ గోడ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. ప్రహరీ లేకపోవడంతో కళాశాల ఆవరణలోకి పశువులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని, విద్యార్థుల ఆటస్థలం గొర్రెలు, బర్రెల మేత భూమిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా వెంటనే ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కిరాయి భవనంలో కొనసాగుతున్న హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కూడా లేవని, ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ శాశ్వత హాస్టల్ భవనం నిర్మాణంపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. వెంటనే హాస్టల్ భవనం నిర్మాణం చేపట్టి విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని కోరారు.కళాశాలలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు చాలా కాలంగా ఖాళీగా ఉండడంతో విద్యా, పరిపాలనా వ్యవస్థపై ప్రభావం పడుతోందన్నారు. నిర్వహణ కోసం బిల్లులు సమర్పించినప్పటికీ ప్రభుత్వం మెయింటెనెన్స్ నిధులను విడుదల చేయకపోవడంతో కళాశాల నిర్వహణ కష్టంగా మారిందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడిచినా విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాంలు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.సర్వే సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, అధ్యాపకులు, విద్యార్థులతో నాయకులు సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న సర్వేలో గుర్తించిన సమస్యలను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అధికారులు స్పందించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలను ఐక్యం చేసి ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాసంఘాల నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, ముక్క సీతారాములు, ధారావత్ వినోద్, షేక్ సైదులు, వెంకటేశ్వర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి భక్తుల దాహార్తిని తీర్చిన లయన్స్ క్లబ్.

నారాయణపేట జూలై 31:దామరగిద్ద మండలం కాను కుర్తి గ్రామంలోని వీరాంజనే య స్వామి దేవాలయం వద్ద భక్తులకు తాగునీటి ఇబ్బందులు ఉండటంతో, గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట ఆధ్వర్యంలో సుమా రు రూ.1 లక్ష వ్యయంతో బోరు తవ్వించి,మోటారు ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా శుక్రవారం బోరు మోటారును లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినారాయణ్ భట్టాడ్, లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ లు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ,భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు . సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను లయన్స్ క్లబ్ కొనసాగిస్తుందని తెలిపారు.అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులకు ఆలయ కమిటీ తరపున వారికి శాలువా తో ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థు లు,దేవాలయ కమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులు బసిరెడ్డి తదితరులుపాల్గొన్నారు

# పేట కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




నారాయణపేట జూలై 31:నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నారాయణపేట పట్టణానికి చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మొత్తం 127 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రజాప్రతినిధులు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. అలాగే నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ్ రెడ్డి, నారాయణపేట మున్సిపల్ చైర్మన్ శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్మన్ మంజుల జి.ఆర్. రెడ్డి,ఆర్ టి ఎ మెంబర్ పోషల్ రాజేష్, కౌన్సిలర్లు బండి రాజేశ్వరి, అరుణ మనోహర్ గౌడ్, కందెనపల్లి సత్యమ్మ, శ్వేత వెంకటేష్ గౌడ్, మహేష్, గొల్ల రవితేజ, రాజేష్ ఘాట్,మైనారిటీ నాయకులు సలీం మహమూద్, రహేమాన్ చంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కోటకొండలో వంద శాతం ఎస్ ఐ ఆర్ బిఎల్ఓ లకు ఘన సన్మానం



నారాయణపేట జూలై 31:నారాయణపేట మండలం కోటకొండ గ్రామపంచా యతీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ వంద శాతం పూర్తి చేశారు గ్రామ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, గ్రామ కార్యదర్శి చాణిక్య రెడ్డి. ఈ సందర్భంగా గ్రామపంచా యతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో గ్రామంలో ప్రతి డోర్ టు డోర్ తిరిగి సర్వే పూర్తి చేసిన బి ఎల్ ఓ లు బుగ్గమ్మ, వెంకటలక్ష్మి, కల్పన నర్సమ్మ, బాబు,లకు సర్పంచ్ వెంకట్రాములు,మాజీ ఎంపీటీసీ కే.శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు లక్ష్మారెడ్డి ప్రభంజనరావు శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి తిరిగి కష్టపడి సర్వే పూర్తి చేసిన బిఎల్ఓ లకు సహకరించిన ప్రజలకు యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చెన్నప్ప యాదవ్,కోటకొండ గ్రామపంచాయతీ మాజీ కో ఆప్షన్ మెంబర్, యాదగిరి, వార్డు మెంబర్ రఫీ రామకృష్ణ,, గోవిందు, మాజీ వార్డ్ నెంబర్ చెవుల మల్లేష్, మాస్ లైన్ పార్టీ నాయకులు, హాజీ సిపిఎం పార్టీ .నాయకులు దస్తప్ప, మల్లేష్, బిజెపి నాయకులు కొంగరి రాములు.బి ఆర్ ఎస్ నాయకులు రాజు, రాము గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# యోగ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి డిఎంహెచ్ఓ డా. జయచంద్రమోహన్



నారాయణపేట జూలై 31: యోగా ప్రతి ఒక్కరి జీవనంలో భాగం కావాలని జిల్లా వైద్యాధికారి జయ చంద్రమోహన్ అన్నారు.నారాయణపేట జిల్లాలోని వ్యాయమ ఉపాధ్యాయుల కు నారాయణపేట మండ లం జాజపూర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర విద్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు.శుక్రవారం మూడవ రోజు నారాయణ పేట జిల్లా వైద్యాధికారి డా. జయ చంద్రమోహన్ హాజరై యోగ వల్ల లాభాల గురించి తెలపడం జరిగింది. నేటి తరంలో విద్యార్థులు తీసు కుంటున్న జంక్ ఫుడ్ ల వల్ల పిల్లాడు ఆటల్లో చురుకుదనం తగ్గింది అని విద్యార్థులు పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన అన్ని రంగాల్లో చలాకీగా ఉంటా డు అని అన్నారు. పుట్టినప్పుడు ప్రతి ఒక్కరికి ఉండే కణాలు రానురాను తగ్గుతూ వస్తాయని వాటిని పెంచుకు నే విధానం, ఉపవాసం వలన కలిగే లాభాల,పూర్వ కాలం జీవన విధానం ప్రస్తుత ఆధునిక జీవనం విధానం,యోగాసనాలు వలన కలిగే లాభాల గురించి వివరంగా తెలియజేసారు. పాఠశాల నిర్వహణలో వ్యాయమ ఉపాధ్యాయుల పాత్ర గొప్పది జిల్లా విద్యాధికారి గోవింద రాజులు జాజపూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడు రోజుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాధికారి గోవింద రాజులు హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యాయమ ఉపాధ్యాయులు తమ విధులు సక్రమంగా నిర్వర్తిస్తున్నారని ఇంకా విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనే స్థాయికి ఎదిగేలా కృషి చేసి జిల్లాకు మంచిపేరు తీసుకొని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ జిల్లా వైద్యశాఖ ప్రోగ్రాం కో ఆర్డినెటర్,వ్యాయమ ఉపాధ్యాయుల తరగతులు నిర్వహణ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ బాలరాజు, నర్సింహారెడ్డి, వెంకటేష్,రూప,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కార్యదర్శి నర్సిములు, సాయినాథ్, జిల్లాలోని పిడి లు పిఈటి లు పాల్గొన్నారు.

# నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బుడగ జంగం వెంకటేష్



లోకల్ గైడ్ వికారాబాద్ :తాండూర్ నియోజకవర్గం లోని నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి అంబేద్కర్ ప్రజా సంఘం జిల్లా కన్వీనర్ బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. అన్నం పెట్టే రైతన్నను మోసం చేసి నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రస్తున్న వ్యాపారులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో నకిలీ ఎరువులు అమ్ముతూ పట్టుబడిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు మునుముందు జరగకుండా అధికారులు దృష్టి పెట్టాలని అన్నారు. తాండూరు ప్రాంతంలో విత్తనాలు, ఎరువుల దుకాణాలు వాడవాడలో వెలిశాయన్నారు. అన్నం పెట్టే రైతన్నకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తే పంట సాగుతో దిగుబడులు అందరికి అన్నం పెట్టే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. కొందరు వ్యాపారులు తమ లాభాల కోసం నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అమ్ముతున్న వారి పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కట్టిన చర్యలు తీసుకోవాలని బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. అదే విదంగా కొందరు వ్యాపారులు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. వాటిపై కూడా వ్యవసాయ ఉన్నతధికారులతో తనిఖీలు చేయించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆషాఢమాసంలో ప్రత్యేకం 'ఊర పండుగ' రూట్ మ్యాప్ ను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 31: ఆషాఢ మాసంలో గ్రామదేవతలను ప్రత్యేకంగా పూజించడం ఇందూర్ నగరంలో ఆనవాయితీగా వస్తోందని నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనుపాల్ సూర్య నారాయణ తెలిపారు. దీంట్లో భాగంగానే ప్రతి యేటా మాదిరిగానే ఈ సారి కూడా ఊరపండుగ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో ఊర పండుగ రూట్?మ్యాప్?ను శుక్రవారం పరిశీలించారు.ఖిల్లా అమ్మవార్ల గద్దె వద్ద ఏర్పాట్ల పరిశీలన చేశారు.ఖిల్లా వద్ద అమ్మవార్ల గద్దె నుంచి గాజులపేట్, పెద్ద బజార్ మీదుగా వెళ్లే అమ్మవార్ల రూట్ మ్యాప్?ను పరిశీలించారు. అలాగే మామిడి చెట్టు కర్రలతో నిష్ఠగా చేసే దేవతా మూర్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆగష్టు 2న ఇందూరులో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండుగ ఘనంగా నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తి చేస్తున్నారన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని గద్దెను లక్ష్మీ బాయి, విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్? ఆధ్వర్యంలో అదనపు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా గద్దె ఎత్తును కూడా పెంచినట్లు తెలిపారు. అలాగే గాజుల పేటలో 'సరి' వద్ద ఎటువంటి తోపులాట జరగకుండా పోలీసు శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆషాఢ మాసంలో తెలంగాణలో బోనాల పండుగ సాంప్రదాయంగా వస్తుందని వివరించారు. ఇందూరులో అన్ని కుల సంఘాలు ఐక్యంగా నిర్వహించుకునే అతిపెద్ద పండుగ ఊర పండుగ అన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలను కొలిచే సంప్రదాయం ఇందూరులో మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ ప్రతినిధులు బంటు రాజేశ్వర్, బీజేపీ కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, మల్కాయి మహేందర్, జగదీష్ కులకర్ణి, బంటు రాము, పసునూరి రాము, బెల్లాల్ శశాంక్, వైష్ణవి సుధా, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, ప్రసూన శ్రీనివాస్, ప్రీతి ప్రవీణ్, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, ప్రసన్న శ్యామల సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# విద్యుత్ షాక్ మరణాలకు ఎక్స్‌గ్రేషియా భారీ పెంపు.. ఇక రూ.8 లక్షలు

ఏప్రిల్ 1, 2026 నుంచి అమలు.. బాధిత కుటుంబాలకు టీజీఎస్‌పీడీసీఎల్ ఊరటనిచ్చిన నిర్ణయం

హైదరాబాద్, జూలై 31(లోకల్ గైడ్): విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ దక్షిణ విద్యుత్ సరఫరా సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) కీలక శుభవార్త తెలిపింది. విద్యుదాఘాతంతో మరణించిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.ఈ పెంపు 2026 ఏప్రిల్ 1 నుంచి సంభవించిన విద్యుత్ ప్రమాద మరణాలకు వర్తిస్తుందని సంస్థ వెల్లడించింది. చట్టబద్ధమైన వారసుడికి మొత్తం రూ.8 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయనుండగా, అందులో రూ.7.20 లక్షలను ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) రూపంలో, రూ.80 వేలును నగదు రూపంలో చెల్లించనున్నారు.జంతువుల మరణాలకు ప్రస్తుతం అమల్లో ఉన్న పరిహారం యథాతథంగా కొనసాగుతుందని టీజీఎస్‌పీడీసీఎల్ స్పష్టం చేసింది. విద్యుత్ ప్రమాదంలో పశువు మరణిస్తే రూ.40 వేల, మేక లేదా గొర్రె మరణిస్తే రూ.7 వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేయనుంది.విద్యుత్ ప్రమాదాల వల్ల నష్టపోయిన సాధారణ ప్రజలు, రైతు కుటుంబాలకు ఈ నిర్ణయం ఆర్థికంగా పెద్ద ఊరటనివ్వనుంది. ప్రమాదం జరిగిన తర్వాత నిర్ణీత గడువులోనే ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబాలకు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను టీజీఎస్‌పీడీసీఎల్ ఆదేశించింది.

# హైవేపై మహిళలు, కుటుంబాలు నమ్మకంగా ఆగే సురక్షిత కేంద్రాల ఏర్పాటు.. నెల రోజుల్లో తొలి 'షి సేఫ్ జోన్'లు సిద్ధం




సిద్దిపేట, జూలై 31(లోకల్ గైడ్): హైవేలపై ప్రయాణించే మహిళలు, కుటుంబాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోనే తొలిసారిగా షి సేఫ్ జోన్ అనే వినూత్న మహిళా భద్రతా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాజీవ్ రహదారిపై మహిళలు ఎలాంటి భయాందోళనలు లేకుండా సురక్షితంగా ఆగేందుకు అవసరమైన ప్రమాణాలతో కూడిన ప్రాంతాలను గుర్తించి 'షి సేఫ్ జోన్'లుగా అభివృద్ధి చేయనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సురక్షిత పార్కింగ్, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లు, తప్పనిసరి సీసీటీవీ నిఘా, మెరుగైన లైటింగ్, విశ్వసనీయ సిబ్బంది వంటి సదుపాయాలు కలిగిన హోటళ్లు, ఫ్యూయల్ స్టేషన్లను అధికారికంగా షి సేఫ్ జోన్ గుర్తించనున్నారు.



శుక్రవారం సీపీ రష్మి పెరుమాళ్ రాజీవ్ రహదారిపై పలు ప్రాంతాలను స్వయంగా సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు సంబంధిత యాజమాన్యాలకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, షీ సేఫ్ జోన్ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, హైవేపై ఎంపిక చేసిన కీలక ప్రాంతాల్లో రాబోయే నెల రోజుల్లో అన్ని భద్రతా ప్రమాణాలు అమలు చేసి పూర్తిస్థాయి షి సేఫ్ జోన్‌లుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం మహిళలతో పాటు హైవే ప్రయాణికులందరికీ మరింత భద్రత, విశ్వాసాన్ని కల్పించేలా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

# ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరదలపైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



ములుగు జిల్లా( లోకల్ గైడ్) మెడిగడ్డ ఇంద్రవతి బ్యారేజ్ ల నుండి నీటిని విడుదల చేయడం తో తగు జాగ్రత్తలు వహించాలి.. అన్ని శాఖల అధికారుల సమన్వయము తో ఏటువంటి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలి... రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిధనసరి అనసూయ సీతక్క ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణం గా ఎగువ నుండి వరద ఉధృతం గా వస్తుండటం ద్వారా గోదావరి నదిలో వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతున్న నేపథ్యంలో తుపాకులగూడెం సమ్మక్క--సారక్క బ్యారేజ్ గేట్లు ఎత్తివేయడంతో గోదావరి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి పరివాహక ప్రాంతలు కన్నాయిగూడెము, ఏటూరునాగారం, మంగపేట మండలాల లోని ప్రజలు, రైతులు, పశువుల కాపర్లు, జాలర్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ,లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల హెచ్చరికలు, సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు అధికారుల సమన్వయము తోఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తరలించాలి అని జిల్లా యంత్రాంగం కు ఆదేశాలు జారీ చేస్తూ, ప్రతిక్షణం పోలీస్ శాఖ అప్రమత్తం గా వుంటూ ఎప్పటికప్పుడు పరివాహక ప్రాంత ప్రజలకు తగు సూచనలు చేయాల్సింది గా అదేశిస్తూ,గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఏదైనా క్లిష్ట సమయం ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు....

# గోదావరి ఉధృతి పెరుగుతుంది. అప్రమత్తంగా ఉండాలి...

- మంగపేట తహసిల్దార్.. తోట రవీందర్...



- ములుగు జిల్లా. మంగపేట (లోకల్ గైడ్,)- గోదావరి నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగపేట తహసిల్దార్. తోట రవీందర్ సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా మంగపేట మండలంలోని పొదుమూరు . కమలాపురం. అగ్నేపల్లి మల్లారం. తదితర గ్రామాల్లో గోదావరి తీరా ప్రాంతాలు. లోతట్టు ప్రాంతాలను స్థానిక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నీటిమట్టం పెరుగుతున్న పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని. అధికారులు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గోదావరి వరద మరింత ఉధృతం మైతే అవసరమైన సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపడతామని తహసిల్దార్. తోట రవీందర్ తెలిపారు. అవసరమైతే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని . ప్రజలు అధికారులు సహకరించాలని కోరారు. ఈ పర్యటనలో రెవిన్యూ ఇన్స్పెక్టర్.జి. శ్రీనివాస్ తో పాటు ఆయా గ్రామాల జిపిఓలు పాల్గొన్నారు...

# సర్పంచుల కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

జిల్లేడు చౌదరిగూడెం మండల రైతు వేదికలో కొనసాగిన మండల స్థాయి సమీక్ష సమావేశ కార్యక్రమం.

కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్, ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు,అన్ని గ్రామాల సర్పంచ్ లు.



లోకల్ గైడ్,జిల్లేడు చౌదరిగూడెం,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టే అభివృద్ధి పనులకు రాష్ట్ర బడ్జెట్ లో అధిక శాతం నిధులను మంజూరు చేస్తున్నదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సర్పంచ్ లతో అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశానుసారం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడారు.రైతులను ఎప్పటికప్పుడు ఆరుతడి పంటలను సాగు చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అప్రమత్తం చేయాలని ఏఓ రాజేందర్ రెడ్డికి సూచించారు. వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు గ్రామాల్లో క్లస్టర్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలను వివరించి వారు వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. మొలకలు జీడిమెట్లలో ఉన్నందున ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జాకారం సర్పంచ్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందిస్తూ ఐదు నుంచి పది ఎకరాల ప్రభుత్వ స్థలం గుర్తించి ఇక్కడే మొక్కలు పెంచుకునే విధంగా కృషి చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ఏ సామాగ్రి అవసరం ఉన్న వెంటనే నాకు చెప్పండి సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కృషి చేస్తానని సమావేశంలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంబందిత విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామాలో ఈ మధ్య విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటునాయని అలాంటి ఘటనలు జరగకుండా చుకుసుకునే భాద్యత అధికారులుగా మీపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో నీటి సరఫరా సక్రమంగా రావడం లేదని మూడు రోజులు వస్తే మూడు రోజులు ఆపేస్తున్నారని, జిల్లేడులో నీరు పూర్తిగా కలుషితం గా వస్తుందని సర్పంచ్ మౌనిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కాస్లాబాద్ పంచాయితీ ఎన్నారై తండాలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తండావాసులు అంత నేను ఎమ్మెల్యే కాకముందు సమస్యను నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే గిరిజనుల అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో బోరు వేయించి వారికి తాగునీటి సమస్య పరిష్కరించాలని వివరించారు. గుత్తెదారుల జేబులు నింపడానికి గత ప్రభుత్వం పని చేసిందని దీనికి అధికారులు సైతం తప్పుడు నివేదికలిచారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లేడు చౌదరిగుడా మండలంలో సొంత కార్యాలయాలు నిర్మించడానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లాల్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డు ను,చౌదరి గూడెం వరకు రెండు లైన్ల రోడ్డును మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఎంపీడీవో భవనం నిర్మిస్తున్నారని త్వరలో హాస్పిటల్ భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం సైతం మంజూరు చేయించడానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లేడు చౌదరిగుడ మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం పై వస్తున్న ఆరోపణల విషయం నాకు ఇటీవల తెలిసిందని ప్రజలు అన్ని పార్టీల నాయకుల అభిప్రాయం మేరకు ప్రజా అవసరాలను పరిగణలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ నిర్మిద్దాం అని అన్నారు. మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మించాలా వద్దా అంటూ సర్పంచ్ లనును అడిగి తెలుసుకున్నారు. సర్పంచులు చప్పట్లతో హాస్పిటల్ మండల కేంద్రంలోని నిర్మించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచులు ఓడిన అభ్యర్థులు గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామాభివృద్ధి కోసం ఏం చేస్తే బాగుంటుంది అన్న విషయాలను పరిగణలోకి తీసుకోవాలని ఏ పరిస్థితుల్లో గెలిచిన ఎలా గెలిచిన ప్రజలు అవకాశం ఇచ్చిన సర్పంచులు శాశ్వతం కానీ ఈ పదవులలో కక్ష సాధింపులకు కాకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలో ముందుకు సాగాలని అవసరమైతే అన్ని శాఖల అధికారులను మండలానికి పంపిస్తానని సర్పంచులందరూ మీ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని అవి పరిష్కారం కాని నేపథ్యంలో నన్ను సైతం ప్రశ్నించే హక్కు మీకు ఉందని స్పష్టం చేశారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కను ఎమ్మెల్యే నాటారు.ఈ మండల సమీక్షసమావేశ కార్యక్రమంలో సర్పంచులు జాకారం చంద్రశేఖర్, పీర్జాపూర్ నర్సింలు, రావిరాల నీలయ్య, తూంపల్లి రామచంద్రయ్య, గుర్రంపల్లి జంగయ్య, ముష్టిపల్లి జంగయ్య, ధర్మ తండా చందు నాయక్, ఎల...

# 3లక్షలు డిమాండ్ చేసిన రిపోర్టర్ల పై కేసు నమోదు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అంజనీపుత్ర సంస్థపై అసత్య కథనాలు ప్రచురిస్తామని బెదిరిస్తు డబ్బులు వసూలు చేసిన ముగ్గురు విలేకరులపై మంచిర్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.బాధితుడు గుర్రాల శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజులుగా అంజనీపుత్ర సంస్థపై ఎలాంటి ఆధారాలు లేకుండా ముగ్గురు రిపోర్టర్ లు అనీష్,గొర్లపల్లి సురేష్ తో కలిసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని,ఈ క్రమంలో జూన్ 29న అనీష్ తమ ఆఫీసుకు వచ్చి,సంస్థపై తప్పుడు వార్త రాయకుండా ఉండాలంటే నాకు సురేష్ కు 3లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు.వారి ఇబ్బందులు తాళలేక జూన్ 29న రాత్రి100 ఫిట్ రోడ్డులోని తమ ఆఫీసులో అనీష్‌కు 50వేల నగదు ఇచ్చామని,మిగిలిన డబ్బులు తర్వాత ఇస్తామని చెప్పానని తెలిపారు.ఆ తర్వాత మిగిలిన డబ్బుల కోసం సురేష్ రోజు వాట్సాప్‌లో మెసేజ్‌లు చేస్తు తీవ్రంగా వేదిస్తున్నాడని,డబ్బులు ఇవ్వకపోవడంతో సోషల్ మీడియాలో సంస్థపై పోస్టులు పెడుతు బ్లాక్ మెయిల్ చేస్తున్నారన్నారు.ఇదిలా ఉండగా మరో దినపత్రికకు చెందిన ఎడిటర్ రవికుమార్ యాదవ్ కూడా సంస్థపై తప్పుడు కథనాలు ప్రచురిస్తు బెదిరిస్తున్నాడు అన్నారు.నిందితులు పంపిన వాట్సాప్ మెసేజ్‌లు,బెదిరింపు కాల్స్ సంభాషణలు,రికార్డు చేసిన వీడియోలు,సోషల్ మీడియా పోస్టుల స్క్రీన్ షాట్ ఆధారాలను సిఐ ప్రమోద్ రావుకు అందజేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేరాల నియంత్రనకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం..



బెల్లంపల్లి (లోకల్ గైడ్)ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవాపూర్ ఎస్ఐ గంగారం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని రేగులగూడ గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ తనిఖీలలో 30బైక్‌లు,5ఆటోలను ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినందుకు జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు సైబర్ మోసాలు,సోషల్ మీడియాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని,ఓటీపీలు,బ్యాంకు వివరాలను ఎవరితోను పంచుకోకూడదని సూచించారు.ఫేక్ కాల్స్,ఫిషింగ్ సందేశాలు,సోషల్ మీడియా మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,హెల్మెట్ ధరించడం,సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి అని,మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100సేవలను వినియోగించాలని తెలిపారు.గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రజలందరు భాగస్వాములు కావాలని,గంజాయి,డ్రగ్స్ వినియోగం ఆరోగ్యానికి,సమాజానికి హానికరమని వివరించారు.యువత మత్తు అలవాట్లకు దూరంగా ఉండాలని,అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకు వెంటనే తెలియజేయాలని కోరారు.ప్రస్తుతం స్వీయరక్షణ,నేరాల నియంత్రణకు సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు ఎంతో అవసరమని తెలిపారు.గ్రామాల ప్రవేశ,నిష్క్రమణ ప్రాంతాల్లో అలాగే ఇళ్ల వద్ద సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను తగ్గించవచ్చని భద్రతను పెంచవచ్చని వివరించారు.పోలీసులు ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడం నేరాలను నివారించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# గిరిజన గ్రామాల్లో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ




ములుగు జిల్లా, వెంకటాపురం (లోకల్ గైడ్ )గిరిజన గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. టేకులబోరు, మంగవాయి, ముక్కునూరుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలుబాక, బర్రెబొంద మరియు ఏదిర గ్రామాలలోని జి.ఎస్.ఎస్ చైల్డ్ కేర్ కేంద్రాలలో సుమారు 600 మంది నిరుపేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ మరియు పలకలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌చార్జీలు, స్టాఫ్, సంస్థ సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రేస్ సర్వీస్ సొసైటీ నిర్వహిస్తున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్న గ్రేస్ సర్వీస్ సొసైటీని వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమము ఆలు బాకా సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి మరియు ఇంచార్జ్ రాయుడు సాధన మొరం దేవిడ్ మురవానిగూడెం రాయుడు జయరాజు టీచర్స్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల అభివృద్ధికి హరీష్ రావు కృషి చిరస్మరణీయం: బీఆర్ఎస్ నాయకులు

పుల్లూరు దుర్గామాత బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు.. ఆలయాల అభివృద్ధిలో మాజీ మంత్రి సేవలను కొనియాడిన నాయకులు



సిద్దిపేట, జూలై 31(లోకల్ గైడ్): సిద్దిపేట నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి మాజీ మంత్రి టి. హరీష్ రావు విశేష కృషి చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలోని శ్రీ దుర్గామాత దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ చందర్‌రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో హరీష్ రావు ప్రభుత్వ నిధులతో పాటు స్వంత నిధులను కూడా వెచ్చించి అనేక దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటునందించారని తెలిపారు. పుల్లూరు దుర్గామాత దేవాలయ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేయడంతో పాటు ఆలయానికి అవసరమైన గ్రానైట్‌ను కూడా స్వంత ఖర్చులతో అందించారని గుర్తు చేశారు.అదేవిధంగా, పుల్లూరు బండపై వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయాన్ని సుమారు రూ.2 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసి పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దడంలో హరీష్ రావు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.బోనాల పర్వదినం సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచం లత, పెద్దలింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నక్క రాజేందర్, మున్నూరు కాపు సంఘం నాయకులు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి యూనిఫామ్ అందించాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

వర్గల్‌లో యూనిఫామ్ క్లాత్ కటింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్.. నాణ్యత, వేగంపై అధికారులకు ఆదేశాలు



సిద్దిపేట, జూలై 31( లోకల్ గైడ్): ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆగస్టు 15 నాటికి ఒక జత యూనిఫామ్ తప్పనిసరిగా అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వర్గల్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్ కోసం చేపట్టిన క్లాత్ కటింగ్ ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్గల్ మండలంలోని 3,830 మంది విద్యార్థులకు యూనిఫామ్‌లు



కుట్టేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన క్లాత్‌ను కొలతలకు అనుగుణంగా కట్ చేయాలని సూచించారు. క్లాత్ వృథా కాకుండా నిర్దిష్ట పరిమాణంలో కటింగ్ చేయాలని అధికారులకు ఆదేశించారు.కటింగ్ పూర్తైన వెంటనే ఆ వస్త్రాన్ని మండలంలోని గ్రామాల స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) మహిళలకు అందించి యూనిఫామ్‌ల కుట్టు పనులను వేగవంతం చేయాలని ఏపీఎంను ఆదేశించారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా, పరిశుభ్రంగా, నాణ్యతతో యూనిఫామ్‌లు కుట్టాలని మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ కుమార్, సీసీలు, మహిళా సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## రేపటి విద్యాచక్రం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న దేవినేని ధర్మతేజ



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 31 అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం తిమ్మాపురం, ములకనూరు, పాళ్లూరు గ్రామాల్లో రేపటి రోజున జరగనున్న విద్యాచక్రం విద్యార్థులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేయనున్న సైకిళ్ల పంపిణీ ఏర్పాట్లను మండల,స్థానిక నాయకులతో కలసి పర్యవేక్షించి రేపు నాయకులు అనుసరించాల్సిన విషయాలను తెలియజేసిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ,టీడీపీ నాయకులు..

## ప్రజల సమస్యల పరిష్కారానికి (పీజీఆర్ఎస్) స్పందన -- ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన వ్యవస్థ

కౌతాళం ప్రతినిధి జూలై 31 ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ సమస్యలు పరిష్కారం కాక




ఇబ్బందులు పడుతున్న ప్రజలకు పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ (పి జి ఆర్ ఎస్) -- “స్పందన” ఒక ముఖ్యమైన వేదిక. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానికి నేరుగా తెలియజేసి, నిర్ణీత సమయంలో పరిష్కారం పొందేందుకు ఈ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.గ్రామంలో తాగునీరు లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం, వీధి దీపాలు పనిచేయకపోవడం, పెన్షన్ సమస్యలు, రేషన్ కార్డు, భూ సమస్యలు, ఉపాధి హామీ వేతనాలు, పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్లక్ష్యం వంటి అనేక అంశాలపై (పి జి ఆర్ ఎస్,) ద్వారా ఫిర్యాదు నమోదు చేయవచ్చు.ఫిర్యాదు నమోదు చేసిన వెంటనే ఒక గ్రీవెన్స్ నంబర్ ఇవ్వబడుతుంది. ఆ ఫిర్యాదు సంబంధిత శాఖకు పంపబడుతుంది. అధికారులు నిర్ణీత గడువులోగా విచారణ చేసి చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఫిర్యాదుదారు కూడా తన ఫిర్యాదు ఏ దశలో ఉందో గ్రీవెన్స్ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు.అయితే కొన్నిసార్లు సమస్య పూర్తిగా పరిష్కారం కాకపోయినా “పరిష్కరించాం” అంటూ ఫిర్యాదును మూసివేసే ఘటనలు కూడా కనిపిస్తున్నాయి. అలాంటి సందర్భాల్లో ప్రజలు మళ్లీ అదే గ్రీవెన్స్‌పై అభ్యంతరం తెలియజేయడం, రీఓపెన్ చేయించడం లేదా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా న్యాయం కోరే అవకాశం ఉంది.

### ప్రజలు గుర్తుంచుకోవాల్సిన విషయాలు:

– సమస్యకు సంబంధించిన ఫోటోలు, ఆధారాలు జతచేయాలి.– సరైన వివరాలతో ఫిర్యాదు నమోదు చేయాలి.– గ్రీవెన్స్ నంబర్‌ను భద్రంగా ఉంచుకోవాలి.– సమస్య పరిష్కారం కాకపోతే మళ్లీ ఫిర్యాదు చేయాలి లేదా ఉన్నతాధికారులను ఆశ్రయించాలి.ప్రభుత్వం కల్పించిన ఈ ప్రజా ఫిర్యాదుల వేదికను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వ సేవలు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అందే అవకాశం ఉందని అధికారులు సూచిస్తున్నారు.

## గురుకులంలో సీట్ల భక్తికి దరఖాస్తుల ఆహ్వానం



కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 31కంబదూరు మండలంలో ఆంధ్రప్రదేశ్ నూతిమడుగు ఏపీ గురుకుల బాలుర పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు6వ తరగతిలో రెండు 8వ తరగతిలో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు అర్హత కలిగిన విద్యార్థులు ఆగస్టు 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పాఠశాలలు దరఖాస్తులు సమర్పించాలని సూచించారుఆగస్టు 7న నిర్వహించే రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు దరఖాస్తుల తో పాటు విద్యార్థి తల్లిదండ్రుల ఆధార్ కార్డులు స్టడీ సర్టిఫికేట్ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా జత చేయాలని పేర్కొన్నారుమరిన్ని వివరాలను నూతిమడుగు లోని ఏపీ గురుకుల బాలుర పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు”

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి - మాజీ ఎంపీ తలారి రంగయ్య

– మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

కళ్యణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 31అనంతపురం జిల్లా జాయింట్



కలెక్టర్ కు వైసీపీ నేతల వినతిపత్రంకూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన డీఎస్సీ పరీక్షల్లో భారీ అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే సీబీఐ (సిబిఐ ) విచారణ జరిపించాలని మాజీ పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలన్నారు.ల్లా కలెక్టరేట్ లో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు వై. విశ్వేశ్వర్ రెడ్డి, కే.



పెద్దారెడ్డి, గుంతకల్లు నాయకురాలు నైరుతి రెడ్డి, జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, ఇతర నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్ కు విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ.లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3,000 భృతిని తక్షణమే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు వైసీపీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సీపీఆర్ అవేర్‌నెస్ కార్యక్రమం - ప్రాణం కాపాడటమే పరమావధి




విజయవాడ జులై 31విజయవాడ (ఆంధ్రప్రదేశ్):అత్యవసర పరిస్థితుల్లో ఒకరి ప్రాణాన్ని కాపాడేందుకు ఉపయోగపడే ‘సీపీఆర్’ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) విధానంపై ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన పెంచడం ఎంతో అభినందనీయమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. గ్రో రైట్స్ , శ్వాస ఫ్యూచర్ రూట్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక హర్ష వాస్కులర్ సెంటర్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా సీపీఆర్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహకులు కలెక్టర్ లక్ష్మీశను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుండెపోటు లేదా ఊపిరి ఆగిపోయిన అత్యవసర సమయాల్లో ప్రాథమిక చికిత్సగా అందించే సీపీఆర్ ఒకరి అమూల్యమైన ప్రాణాన్ని కాపాడగలదని స్పష్టం చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యులు వచ్చేలోపు చేసే ఈ చిన్న ప్రక్రియ ఎంతోమందిని బ్రతికిస్తుందని చెప్పారు.ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థులకు, సాధారణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరూ సీపీఆర్ చేయడం నేర్చుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజానికి ఎంతో ఉపయోగపడే ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన గ్రూ రైట్స్, శ్వాస, ఫ్యూచర్ రూట్స్ సంస్థల ప్రతినిధులను, హర్ష వాస్కులర్ సెంటర్ యాజమాన్యాన్ని ఆయన అభినందిస్తూ.. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటూ ‘ఆల్ ది బెస్ట్’ తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, నిర్వాహక సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు



విజయవాడ జులై 31 విజయవాడ నగరపాలక సంస్థ రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు ఆధ్వర్యంలో ఎం.జి.రోడ్డులోని ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్‌లో శుక్రవారం ఉదయం ఆకస్మిక అగ్నిమాపక భద్రతా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా భవనంలో ఏర్పాటు చేసిన పలు అగ్నిమాపక పరికరాలు సక్రమంగా పనిచేయడం లేదని అధికారులు గుర్తించారు.ఈ సందర్భంగా రీజినల్ ఫైర్ ఆఫీసర్ రత్నబాబు మాట్లాడుతూ, ప్రజలు అధిక సంఖ్యలో రాకపోకలు సాగించే వాణిజ్య సముదాయాలు, షోరూములు, షాపింగ్ మాల్స్‌లో



అగ్నిమాపక భద్రతా పరికరాలు ఎల్లప్పుడూ పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలో అగ్నిమాపక పరికరాల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు.తనిఖీలలో గుర్తించిన లోపాలను ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి, పని చేయని అగ్నిమాపక పరికరాలను వెంటనే మరమ్మతులు చేయించి పూర్తి స్థాయిలో పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని అగ్నిమాపక వ్యవస్థలను నిర్వహించాలని సూచిస్తూ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వీఎంసీ ఫైర్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి... లేదంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు: టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్






వికారాబాద్, జూలై 31, ( లోకల్ గైడ్ ): జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్ 143) ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ ఆసీఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జిల్లా సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వికారాబాద్, కోడంగల్, పరిగి, తాండూర్ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపును ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం విచారకరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం జరిగిన సమావేశంలో టీయూడబ్ల్యూజే సంస్థ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, జిల్లా వ్యాప్తంగా మండల మరియు డివిజన్ స్థాయి కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి యేగానంద్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు తిరుపతి నాయక్, జిల్లా నాయకులు రవీందర్, ఆసీఫ్ హుస్సేన్, ప్రహ్లాదాచారి, శ్రీనివాస్, నర్సిములు, ఆనంద్, జావీద్, రాజు, బస్వరాజ్, సంతోష్, మల్కయ్య గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.వికారాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే నూతన అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నికఈ సమావేశంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్143) వికారాబాద్ జిల్లా నూతన అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా కన్వీనర్‌గా:ఎం. రవీందర్‌కో-కన్వీనర్లుగా:ప్రహ్లాదాచారి, శ్రీనివాస్, నర్సిములు, ఆనంద్, జావీద్, రాజు, బస్వరాజ్, సంతోష్, మల్కయ్య గౌడ్, కృష్ణ, రాజేందర్ గౌడ్లను జిల్లా జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా టీయూడబ్ల్యూజేను మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సభ్యత్వ విస్తరణ, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని సమావేశం నిర్ణయించింది.

## సర్ లో జిల్లేడు చౌదరిగూడెం వంద శాతం పూర్తి.

సహకరించిన మండల సర్పంచులు, నాయకులకు కృతజ్ఞత తెలిపిన తహసీల్దార్ జగదీశ్వర్.

జిల్లాలో రెండవ స్థానం.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో జిల్లేడు చౌదరిగూడెం మండలం 100 శాతం పూర్తయినట్లు తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా తహసిల్దార్ జగదీశ్వర్ ఎమ్మెల్యేకు వివరిస్తూ జిల్లేడు చౌదరిగుడెం మండలం సర్ ప్రక్రియను 100శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలో 24 గ్రామపంచాయతీలు 32 పోలింగ్ స్టేషన్ లలో 25664 మంది ఓటర్లకు ఏనుమరేషన్ ఫారాలు ఇచ్చి వారి ద్వారా వివరాలు సేకరించినట్లు తెలిపారు ఆ పూర్తి వివరాలను డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జగదీశ్వర్ అన్ని గ్రామాల సర్పంచులు, బి ఎల్ వో లు ప్రభుత్వ అనుబంధ ంగా పనిచేసే సిబ్బందితోపాటు అన్ని పార్టీల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు మీ అందరి సహకారంతో 100% సర్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లేడు చౌదరిగుడా మండలం 100% పూర్తి అయినప్పటి రికార్డుల ప్రకారం జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది.

## : తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడులకు కేంద్ర బిందువు గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం - సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి - సీఐఐ ప్రతినిధుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పిలుపు.



హైదరాబాద్ జులై 31, (లోకల్ గైడ్ ): తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ, వేగవంతమైన అనుమతులు, అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో నిర్వహించిన సీఐఐ ప్రతినిధుల సమావేశంలో సీఎం ముఖ్య అథితులుగా పాల్గొని ప్రశాంగించారు. తెలంగాణ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా నిలిచిందని పేర్కొన్న సీఎం, గత ప్రభుత్వాల మంచి విధానాలను కొనసాగిస్తూ కొత్త పారిశ్రామిక విధానాలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో మంచి విధానాలు ఎవరైనా తీసుకొస్తే వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకాడదన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను ప్రస్తుతం ఉన్న 5 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వెల్లడించారు. అలాగే 2037 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని సంకల్పించినట్లు తెలిపారు.హైదరాబాద్ అభివృద్ధికి. కోర్, ప్యూర్, రేర్ అనే మూడు అభివృద్ధి మండలాల ప్రణాళికను అమలు చేస్తున్నామని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల సేవారంగాన్ని, ఔటర్ రింగ్ రోడ్ వెలుపల తయారీ రంగాన్ని, రీజినల్ రింగ్ రోడ్ వెలుపల వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. మచిలీపట్నం పోర్టుకు అనుసంధానంగా 12 లేన్ల రహదారి నిర్మాణం, పరిశ్రమల క్లస్టర్లు, రేడియల్ రోడ్లు వంటి భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపడుతున్నామన్నారు. చైనా ప్లస్ వన్ వ్యూహంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని, శంషాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు బుల్లెట్ రైలు ప్రాజెక్టులు రానున్నాయని తెలిపారు.యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందిస్తామని చెప్పారు. స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తుండగా, ప్రముఖ కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యమయ్యాయని వెల్లడించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చి, టాటా సంస్థ సహకారంతో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో భారీ పెట్టుబడులు వస్తున్నాయని, అమెజాన్ డేటా సెంటర్ల కోసం లక్ష కోట్ల రూపాయలు, అదానీ గ్రూప్ రూ.35 వేల కోట్ల పెట్టుబడులు ప్రకటించాయని సీఎం చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్నామని,



ప్రపంచంలోని టాప్-500 కంపెనీలను అక్కడికి తీసుకురావడమే లక్ష్యమని వివరించారు.తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని పేర్కొంటూ, “మీరు ఎంత పెట్టుబడి పెడతారు, ఎంతమందికి ఉద్యోగాలు కల్పిస్తారు చెప్పండి... మిగతాదంతా మేం చూసుకుంటాం. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించండి అంటూ దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ప్రతి వ్యక్తి హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి..... కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై31(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ,ఇప్పుడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి వ్యక్తి హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీవా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రశాంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ ఇప్పుడున్న రోజుల్లో విద్య వైద్యం అత్యంత ఖరీదైనవని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది అన్నారు. అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు ఆర్థికంగా చితికి పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. నూతనంగా జీవ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుచేసిన నిర్వాహకులు సురేష్, మల్లేష్, మల్లికార్జున్, ప్రదీప్, రూపేష్ లకు లాభాపేక్షే ప్రధాన ఉద్దేశం కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని సూచించారు.

## నిలువ నీడలేని చెన్నం రాజుకు వెంటనే ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి..
### -బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణ రెడ్డి

వాజేడు లోకల్ గైడ్ :- ములుగు జిల్లా, వాజేడు మండల కేంద్రం లో రాత్రి జరిగిన షర్ట్ సర్క్యూట్ ఇల్లు పూర్తి దగ్ధం. వీడియో గ్రాఫర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న చెన్నం రాజు తనకు ఆధారమైన వీడియో గ్రాఫ్ సామాగ్రి వీడియో కెమెరాలు,కంప్యూటర్ లు ల్యాప్టాప్ వివిధ సామాగ్రి అంత కాలీ బూడిద అవ్వడం తో కుటుంబం కన్నీరు మున్నీరవు తున్నారు. దాతలు కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత కుటుంబం చేతులు జోడించి వేడుకుంటున్నారు. ఈ క్రమం లో వాజేడు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తన వంతుగా నాలుగు రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, 10వేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూకుంటున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి..... గత రాత్రి షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై రోడ్డు పాలైన చెన్నం రాజ్ కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించిన చెన్నం రాజు కుటుంబానికి వారానికి సరిపడా నిత్యావసర సరుకులు మరియు నిత్యావసర సరుకులు గిన్నెలు బియ్యంతో రూపాయల ఆర్థిక సహాయం ని అందజేశారు చెన్నం రాజుకు మనోధైర్యాన్ని నింపుతూ ప్రభుత్వం తక్షణమే చెన్నం రాజుకు డబల్ బెడ్ రూమ్ మంజూరు చేసి వారి జీవనోపాధి అయిన ఫోటోగ్రాఫర్ కు సంబంధించిన కెమెరాలు ల్యాప్టాప్ కంప్యూటర్ సామాగ్రి పూర్తిగా మంటల్లో కాలిపోయినందున అతని జీవనోపాధికి ప్రభుత్వం తక్షణ సహా యాన్ని అందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మడిగె తిరుపతి యాదవ్, మాజీ ఎంపీటీసీ గొంది రమణ రావు ,ఎస్సీ సెల్ నాయకులు చెన్నం.సాంబశివరావు, చెన్నం సమ్మయ్య సీనియర్ నాయకులు తల్లడి వెంకటేశ్వర్లు జాపాకుల తాతారావు యూత్ నాయకులు గౌరబోయిన శ్రీకాంత్, శగం ప్రశాంత్ ,కుదుముల చంటి బోదెబోయిన సత్యం , మాజీ ఉప సర్పంచ్ కల్లూరి సతీష్ పాల్గొన్నారు

## జోగులాంబ గద్వాల్ పోలీస్ నేరాల నిర్మూలనకై, శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం: డి.ఎస్పి శ్రీ వై. మోగిలయ్య .



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గేట్) జూలై 31జిల్లా ఎస్పీ శ్రీ టి .శ్రీనివాస రావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు అలంపూర్ టౌన్ లో సాయంత్రం 5 గంటల నుండి 07 గంటల వరకు డి .ఎస్పి శ్రీ వై.మోగిలయ్య పర్యవేక్షణలో ఆలంపూర్ సి. ఐ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్సై లు, 30 మంది వరకు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. నాలుగు పార్టీలుగా విడిపోయి తనిఖీలు నిర్వహించి కొంతమంది వ్యక్తిగత వివరాలు సేకరించి, వారిని పేస్ రికగ్నిషన్ సిస్టం యాప్ ద్వారా, వారి వేలిముద్రలు తీసుకొని వారిపై గతంలో ఏదైనా నేరాలు ఉన్నాయా అనే విషయాన్ని చెక్ చేసి సుమారు 150 ఇళ్లను సోదాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలను, 10 ఆటో లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డి .ఎస్పి గారు మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కొరకే



కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి , ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని మరియు చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. పక్కన జాతీయ రహదారి ఉన్నందున ట్రాఫిక్ నియమాలు తప్పకుండా పాటించాలని గ్రామస్థులకు సూచించారు వాహనాల సంబందించిన అని ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ కలిగి ఉండాలి అన్నారు. మహిళల భద్రతే పోలీస్ లక్ష్యం అన్నారు. మహిళ పట్ల, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వారిని మానసిక, శారీరకంగా హింసించిన వారిపట్ల చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని తెలిపారు.ప్రజలు, మహిళలు ఆపద సమయంలో, ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన, యువకులు గుంపులు గా ఏర్పడి బహిరంగ మద్యపానం సేవించిన, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు పోలీసులు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. వ్యాపార సముదాయాల దగ్గర, కాలనీ లలో, గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఉండటం వల్ల ఎవరైనా దొంగతనాలు చేయడానికి అయినా, అమ్మాయిలను, మహిళలను వేధించాలన్న, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడానికి భయపడతారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మీ గ్రామంలో లో ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. ఈ రోజు స్వాదీనం చేసుకున్న వాహనాలకు సంబంధించి సరైన ధృవ పత్రాలు చూయించి తమ వాహనాలు తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై లు రామకృష్ణ (అలంపూర్ రవి ( ఇటిక్యాల సురేష్ (ఉండవెల్లి తరుణ్ ( కోదండాపూర్ , మరియు 30 మంది వరకు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో కళల కాంతుల వెల్లువ.. కళారాధన ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన"గురు పూజోత్సవం--2026

**నృత్య కళాకారుల అద్భుత ప్రదర్శనలు.. వివిధ డాన్స్ అకాడమీలకు పురస్కారాలు, పాల్గొన్న ప్రతి కళాకారుడికి ప్రశంసాపత్రాలు**

**పట్లూరి జయంతి ఎం.ఏ (కూచిపూడి) ఫౌండర్ ఆఫ్ కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**



కుత్బుల్లాపూర్ జులై 31 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ గురు-శిష్య సంప్రదాయానికి ప్రతీకగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మెయిన్ హాల్ వేదికగా నిర్వహించిన గురు పూజోత్సవం--2026 అత్యంత వైభవంగా, కళాత్మకంగా ముగిసింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన అనేక నృత్య అకాడమీలు, వందలాది మంది నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతోప్రేక్షకులనుమంత్రముగ్ధులను చేశారు.ఉదయం ప్రారంభమైన ఈ సాంస్కృతిక మహోత్సవం రాత్రి వరకు కళాభిమానులను అలరించింది. భరతనాట్యం, కూచిపూడి తదితర శాస్త్రీయ నృత్య రూపాలతో పాటు గురు-శిష్య పరంపర గొప్పతనాన్ని చాటిచెప్పే ప్రత్యేక నృత్య ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లు, ప్రశంసలు లభించాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా. అనుగు నరసింహారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీకాంత్ కొడాలి అభినయ సత్యభామ ఆచార్య శ్రీ కలాకృష్ణతో పాటు పలువురు సాంస్కృతిక ప్రముఖులు, నృత్య గురువులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డాన్స్ అకాడమీలకు ప్రత్యేక అవార్డులు ప్రదానం చేయగా, ప్రతి కళాకారుడికి పాల్గొన్నందుకు గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు.నృత్య గురువులను ఘనంగా సత్కరించి వారి కళాసేవను కొనియాడారు.ఈ సందర్భంగా కళారాధన కూచిపూడి డాన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు పట్లూరి జయంతి మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయాలనే సంకల్పంతో గురు పూజోత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన అన్ని నృత్య అకాడమీలు, గురువులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథులు అందించిన సహకారం వల్లే ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు.గురు-శిష్య బంధానికి అద్దం పట్టిన ఈ మహోత్సవం కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సాంస్కృతిక వేడుకగా నిలిచిందని పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. రానున్న సంవత్సరాల్లో మరింత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి భారతీయ శాస్త్రీయ నృత్య కళలకు విశిష్ట వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీయూడబ్ల్యూజే హెచ్-143, తెంజు నూతన కమిటీల ఎన్నిక



ఇబ్రహీంపట్నం జూలై 31 ( లోకల్ గైడ్)ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టియుడబ్ల్యూజే హెచ్- 143, తెంజు నూతన కమిటీల ఎన్నిక తెలంగాణ టీయూడబ్ల్యూజే హెచ్ 143 రథసారథి అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్, జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గదం రమేష్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం తెంచు నియోజవర్గ అధ్యక్షులు వరికుప్పల అశోక్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే ( హెచ్-143), తెంజు ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా నియోజకవర్గ నూతన కమిటీల ఎన్నిక బృందావన కాలనీలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు సురమొని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల హక్కుల సాధనకై టి యు డబ్ల్యు జే వన్ ఫోర్ త్రీ పోరాడిందని, నియోజకవర్గ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎల్లవేళలా పాటుపడుతుందని అన్నారు. ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల కోసం రాబోయే రోజుల్లో టి యు డబ్ల్యూ జే హెచ్- 143 ఆధ్వర్యంలో పోరాటం చేస్తుందని తెలిపారు. మునుముందు జర్నలిస్టుల సంక్షేమం, ఇళ్ల స్థలాలు,అక్రిడిటేషన్ కార్డుల సాధన, ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు, గృహ నిర్మాణం, తదితర హక్కుల పరిరక్షణ కోసం ఈ కమిటీలు ఉద్యమిస్తాయని అన్నారు. నూతన కమిటీల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా నాయకులు హరికృష్ణ రెడ్డి, చెరుకూరి మహేందర్,చెరుకూరి రాజు తోపాటు నూతనంగా జిల్లా కమిటీ సభ్యులుగా టిఎం చండీశ్వర్, చీమల రామకృష్ణ యాదవ్, పోలమోని సురేష్ యాదవ్ తదితరులు ఎన్నికయ్యారు టి యు డబ్ల్యూ జే తెంజు నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికలి తెంజు నియోజకవర్గ అధ్యక్షులుగా :వరికుప్పల అశోక్, ప్రధాన కార్యదర్శి ఆముదల సందీప్ కుమార్, కోశాధికారి జె.మహేందర్, సంయుక్త కార్యదర్శి యాదగిరి గౌడ్,ఉపాధ్యక్షులుగా ముచ్చర్ల నాగేష్, రాఘవేందర్,ప్రచార కార్యదర్శి భూచక్రంగౌడ్, సలహాదారుడు రాపర్తి సంతోష్,జిల్లా కమిటీ సభ్యులుగా పోలమోని సురేష్ యాదవ్,చీమల ఆర్కే కృష్ణ, యాదవ్, కార్యనిర్వాహక సభ్యులు మహేష్ చారి,సొప్పరియాదయ్య. యాంపల్ల శ్రీకాంత్ రెడ్డి తదితరులు టీయూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ టీయూడబ్ల్యూజే హెచ్- 143: నియోజకవర్గ అధ్యక్షులుగా సురమోని సత్యనారాయణ,ప్రధానకార్యదర్శిమొలుగు శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులుగా మక్కపల్లి శ్రీనివాస్,కోశాధికారి నరేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఆంజనేయులు, హనుమంతు సుదర్శన్,సలహాదారు పసునూరు వెంకటేష్,సంయుక్త కార్యదర్శి చెరుకూరి మల్లేష్,ప్రచార కార్యదర్శి నల్లోల్లకిషన్,జిల్లా నాయకులుగా చండీశ్వర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సురమోని బాబు, విజయ్,గోవర్ధన్, రాజు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఆలంపల్లి సురేష్, పంది బుగ్గ రాములు, రామచందర్, బస్వాపురం దశరథ, చెనమోని గోపాల్, సాల్వా చారి, మచ్చ మహేందర్, మేకల సురేష్,ఆలంపల్లి దుర్గేష్ ప్రింట్,ఎలక్ట్రానిక్ పాత్రికేయులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మవద్దు ప్రాజెక్టు సిడిపిఓ కవిత



గండిపేట్, జూలై 30 లోకల్ గైడ్: అపరిచిత వ్యక్తుల మాటలను నమ్మవద్దని, ఎవరైనా మోసపూరితంగా లేదా బలవంతంగా తమను తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే వెంటనే గట్టిగా అరుస్తూ చుట్టుపక్కల వారి సహాయం కోరాలని శేర్లింగంపల్లి సిడిపిఓ ప్రాజెక్ట్ అధికారి కవిత అన్నారు. గురువారం నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలోని పుప్పాలగూడ కమ్యూనిటీ హాల్ లో సఖి 2 మానవ అక్రమ రవాణా నిరోధక చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి అది ఇలాంటి రూపంలో ఉద్యోగాలు విద్య వివాహం లేదా ఆర్థిక సహాయం పేరుతో మహిళలను



చిన్నారు లను బలహీన వర్గాల వారిని మోసపూరితమైన అక్రమ రవాణాకు గురిచేసి విధానాలు జరుగుతుందని వారు వివరించారు. మానవ అక్రమ రవాణాకు సంబంధించిన హెచ్చరికలు సంకేతాలు గుర్తించడం అనుమానాస్పద పరిస్థితులను గుర్తించే విధంగా ముఖ్యంగా సోషల్ మీడియా ఆన్లైన్ వేదికలను ఉపయోగించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై విద్యార్థులకు తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రయాణ ఏర్పాట్లు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ప్రతిపాదనలను పూర్తిగా ధ్రువీకరించిన తర్వాతే మాత్రమే విశ్వసించాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫికింగ్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్, సఖి సెంటర్ సిడిపిఓ ఉషా, సెక్టర్ సూపర్వైజర్ రేణుక ,సురేఖ అంగన్వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటీ ఎక్సలెన్స్ తెలంగాణ 2026 -- 6వ ఎడిషన్ అవార్డులు ప్రదానం




కుత్బుల్లాపూర్ జులై 31 (లోకల్ గైడ్ ప్రతినిధి)వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలను సత్కరిస్తూ బృహస్పతి మరియు ఫ్రైడ్ మోటర్స్ సహకారంతో నిర్వహించిన లిఈటీ ఎక్సలెన్స్ తెలంగాణ 2026 అవార్డుల ప్రదానం కార్యక్రమం హైదరాబాద్‌లోని నోవాటెల్ లో వైభవంగా జరిగింది. పరిశ్రమలు, ఐటీ, ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, తయారీ, సేవారంగం, సామాజిక సేవ తదితర విభాగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మరియు సినీనటుడు సోను సూద్ చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ప్రతినిధులు, వైద్యులు, విద్యావేత్తలు మరియు వివిధ రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్న వ్యక్తులు, సంస్థల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే ఈ అవార్డుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఆవిష్కరణలు, నాయకత్వం, వ్యాపార నైపుణ్యం, సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న సంస్థలను ఈ వేదిక ద్వారా గౌరవించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.అవార్డులు అందుకున్న ప్రతినిధులు ఈ గుర్తింపు తమ సంస్థలకు మరింత బాధ్యతను పెంచుతుందని, భవిష్యత్తులోనూ నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని విజేతలను అభినందించారు.

## విలువైన సేవలకు ఘన సత్కారం.. పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సీపీ సుమతి సన్మానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 31:-మల్కాజ్‌గిరి పోలీసు కమిషనరేట్‌లో పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ శ్రీమతి బి. సుమతి, ఐపీఎస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపికలు అందజేసి, పోలీసు శాఖకు వారు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, "పదవీ విరమణ ఉద్యోగానికే తప్ప.. పోలీసు విలువలకు, సేవాభావానికి కాదు. విధి నిర్వహణలో మీరు సంపాదించిన అనుభవం, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథం సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.పోలీసు శాఖ అభివృద్ధికి, ప్రజల భద్రత కోసం పదవీకాలంలో అధికారులు చేసిన సేవలు చిరస్మరణీయమని ఆమె అన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో గడుపుతూ, సమాజ సేవలోనూ చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పోలీసు కమిషనరేట్‌కు చెందిన పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చేనేత కళాకారులు ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి.

### జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. జిల్లాలోని చేనేత కళాకారులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని విస్తరించడంతో పాటు, ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా చేనేత కళాకారులకు ముద్ర రుణాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చేనేత రంగం జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే రంగమని, చేనేత కళాకారుల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడు ముద్ర రుణాలను వినియోగించుకుని తమ వృత్తిని విస్తరించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ముద్ర పథకం కింద రూ.50 వేల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు అందుబాటులో ఉన్నాయని, వ్యక్తిగతంగా, సంఘాలుగా లేదా క్లస్టర్‌ల రూపంలో కూడా ఈ రుణాలను పొందే అవకాశం ఉందన్నారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణ సదుపాయాలు లభిస్తాయని, అధికారులు చేనేత కళాకారులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. చేనేత కళాకారులు చేనేత భరోసా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇటీవల చేనేత సహకార సంఘాలకు పాలకవర్గాలు ఏర్పడిన నేపథ్యంలో, ఇకపై తరచూ చేనేత కళాకారులతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జిల్లాలోని చేనేత కళాకారుల సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చండూరు మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం చేనేత రంగ సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. సమస్యల ను పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు. చేనేత రంగం బలోపేతానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కళాకారుడు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,చేనేత శాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ,లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్ , చండూరు మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం,చేనేత కళాకారులు, అధికారులు పాల్గొన్నారు.

## "ఓల్డ్ సిటీలో బీజేపీకి పునర్వైభవాన్ని తీసుకురావాలి."

**మిషన్ ఓల్డ్ సిటీ -- పార్టీ బలోపేతానికి ముఖ్య నాయకుల సమావేశం**



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.నల్గొండ పట్టణంలోని ఓల్డ్ సిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "మిషన్ ఓల్డ్ సిటీ" కార్యక్రమంలో భాగంగా పార్టీ బలోపేతంపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నల్గొండ గడ్డపై కాషాయ జెండా ఎగరాలంటే ఆ ప్రయాణం ఓల్డ్ సిటీ నుంచే ప్రారంభం కావాలి. పాతబస్తీలో బీజేపీని మరింత బలోపేతం చేసి, ప్రతి ఇంటికి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలి. నల్గొండలో కాషాయ జెండా రెపరెపలాడేలా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలి" అని పిలుపునిచ్చారు.అలాగే, పార్టీ బలోపేతం కోసం కష్టపడే ప్రతి నాయకుడు, కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా వారి వెన్నంటి నిలబడి పార్టీ అభివృద్ధికి కలిసి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమయానికి స్పందించిన ఎన్డీఆర్ఎఫ్ - గర్భిణికి నూతన జీవితం

**పెద్దగొల్లగూడెం నుండి వాజేడుకి పడవలో తరలింపు - 108లో ఆసుపత్రికి**



వాజేడు, లొకల్ గైడ్ :- గోదావరి నది వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయిన సమయంలో ప్రసవ వేదనతో బాధపడుతున్న ఓ గర్భిణిని ఎన్డీఆర్ఎఫ్ బృందం సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా రక్షించింది.వరద నీరు రోడ్డు మార్గాన్ని పూర్తిగా తెగదీయడంతో ములుగు జిల్లా వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన గర్భిణి అత్యవసర పరిస్థితిలో చిక్కుకుంది. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రత్యేక పడవ ద్వారా గర్భిణిని వరద నీటి మధ్య నుండి సురక్షిత ప్రాంతానికి తరలించింది.అక్కడి నుండి 108 అంబులెన్స్ ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ప్రాధాన్యత ఇస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వరద నీటిలోకి వెళ్లవద్దని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్డీఆర్ఎఫ్ బృందం చూపిన చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. సమయానికి వచ్చి ప్రాణాలు కాపాడారు అని కొనియాడారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\